# మిత్రుల మిషనరీ సమాచారం

fmpb

Volume 16

Issue 1

జనవరి 2026

నిన్ను విమోచించియున్నాను. భయపడకుము,
పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు. యెషయా 43:1

# పిలువబడ్డాము

## పేరు పెట్టి నీవు పిలువబడ్డావు



# ప్రథమ పంక్తి



# పిలువబడిన వారు

"దేవుడు నిన్ను తన సేవకునిగా ఉండటానికి పిలిస్తే, నీవు రాజువై నీ స్థాయిని తగ్గించుకోవద్దు" అని చార్లెస్ స్పర్జన్ గారు ఒక సందర్భంలో అన్నారు. దేవుడు ఒక వ్యక్తిని తన సేవకు పిలిస్తే, అది ఈ లోక సంబంధిత ఏ హోదా, స్థాయి, గౌరవాలతో సరితూల్చలేనిది. నిజమైన గొప్పతనమనేది అధికారం, సంపద లేక గుర్తింపు వలన లభించదు, అది దేవుని దైవిక ఉద్దేశ్యాలకు విధేయత చూపడం వల్లనే లభిస్తుంది.

ఈ సత్యం మనకు మన పరిచర్యలో వివిధ స్థాయిలలో ఎంతో విశ్వసనీయతతో తమ పరిచర్యలో దేవుని సేవిస్తున్న అనేకమంది జీవితాలలో ప్రస్ఫుటమవుతూ ఉంటుంది. దేవుడు పిలిచినప్పుడు వీరిలో కొంతమంది-ఉపాధ్యాయులుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా, అత్యున్నత స్థాయి హోదాలలోను ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారిగా లేక జీవితంలో స్థిరపడినవారిగానూ ఉన్నారు. అయితే, ఫిలిప్పీ 3:8 లో పౌలు రాసినట్లు, దేవుని పిలుపుకు విధేయత చూపటం కోసం వీరు సమస్తాన్నీ నష్టంగా పరిగణించుకున్నారు. విధేయత చూపుతూ వీరు చేస్తున్న ఈ సేవ ఈ లోకంలో ఇవ్వబడే బిరుదులు, బహుమానాల కంటే ఎంతో ఉన్నతమైంది.

లేఖనాలలో, దేవుడు తన ప్రజలను పేరు పెట్టి పిలుచుకోవడాన్ని మనం చూడగలం. ఆయన సమూ-యేలు, మోషే, మరియు వంటి అనేకులను వ్యక్తిగతంగా పేరు పెట్టి పిలిచారు. వారి జీవితాల ద్వారా అనేక జాతులపై తనదైన ప్రభావాన్ని చూపారు. యెషయా 43:1 లో దేవుడు, "పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు" అని ప్రకటిస్తున్నారు. తన ప్రజల్ని విమోచించిన ఆ దేవుడు, వారిని పిలవడం మాత్రమేకాక తన పిలుపు యొక్క ఉద్దేశాలను యెషయా 43:1-14 లో వారికి వివరిస్తున్నారు.

**వ్యక్తిగతమైన పిలుపు** (1-2 వ):- ఈ వచనాలు ఇశ్రాయేలు జాతిని ఉద్దేశించి పలికినవిగా కనపడుతున్నప్పటికీ, ఇవి ఎంతో లోతైన వ్యక్తిగత పిలుపులు. దేవుడు వారిని పేరు పెట్టి పిలిచి, వారికి ఆశీర్వాదాలనే హామీలిచ్చారు. తద్వారా ఆయన తన విశ్వసనీయతను, మార్పు చెందనితనాన్ని వారికి తెలియజేశారు.

**సరికొత్త గుర్తింపు** (4 వచనం):- ఇశ్రాయేలు విఫలమై, తన అస్తిత్వాన్ని లేక గుర్తింపును కోల్పోయినప్పటికీ, దేవుడు తన కృపలో ఇశ్రాయేలును సమకూర్చారు. వారు అమూల్యమైన, గౌరవనీయమైన, ప్రేమకు పాత్రమైన వారని ప్రకటించి, వారు తమకై తాము సంపాదించని, సంపాదించుకోలేని సరికొత్త గుర్తింపునిచ్చారు.

**సరికొత్త పేరు** (7వ వచనం):- దేవుడు వారికి తన పిల్లలు అనే తన పేరునిస్తూ వారికంటూ ఒక స్థాయిని అనుగ్రహించారు. తద్వారా వారు బాధ్యతలు, ఆశీర్వాదాలు, గుర్తింపుకూ పాత్రులయ్యారు (2 దిన 7:14).

**పరిశుద్ధ కార్యం** (8వ వచనం): ఒకనాటి బానిసలైన వీరందరినీ, దేవుడు తన విమోచనా కార్యం ద్వారా పిలుచుకున్నారు. ఈ విమోచన కార్యానికి మానవ శక్తి యుక్తులు పై ఆధారపడవలసిన అవసరం లేదు, ఎందుకంటే దేవుడే తన సేవకులకు ముందుగా వెళతారు (5-14 వచనాలు). తద్వారా విధేయత తో అప్పగించుకున్న వారి జీవితాలను ప్రభావంతమైన పనిముట్లుగా మార్చుకుంటారు. దేవునికి సాక్షులుగా (10,12 వచనాలు):- తమను పిలిచిన దేవుడ్ని నిజంగా తెలుసుకుని, ఆయనయందు విశ్వాసముంచినవారే, విశ్వసనీయతతో సాక్ష్య జీవితాలు జీవించగలుగుతారు.

ఈ సంవత్సరం దేవుడు మన సంస్థను అటువంటి వ్యక్తిగతమైన పిలుపుతో పిలిచారు, అనగా పేరు పెట్టి పిలిచారు. అటువంటి పిలుపును పొందిన వారందరూ దేవుని పిలుపు కేవలం ఒక ఆహ్వానం కాదని, అది సంపూర్ణ హృదయంతో ప్రతిస్పందించటానికి యోగ్యమైన దైవిక ఆజ్ఞ అని గుర్తించి ఆ పిలుపుకు స్పందిద్దాం.

**- Mercy Selwyn** *(Communication Department)*

నేను గర్భమున పుట్టగానే
యెహోవా నన్ను పిలిచెను.
తల్లి నన్ను ఒడిలో పెట్టుకొనినది
మొదలుకొని ఆయన నా నామము
జ్ఞాపకము చేసికొనెను.
యెషయా 49:1

దేవుడు మనల్ని పిలిచినప్పుడు,
ఆయనే మనల్ని సన్నద్ధం చేస్తారు,
పోషిస్తారు, నిలబెడతారు మరియు
మనం ఊహించలేని, చేయలేని
కార్యాల కంటే గొప్ప కార్యాలు చేసే
శక్తిని మనకు అనుగ్రహిస్తారు.
- రిక్ రెన్నర్

పేరుపెట్టి నిన్ను పిలిచిన ఇశ్రాయేలు
దేవుడనైన యెహోవాను నేనే
యని నీవు తెలిసికొనునట్లు
అంధకారస్థలములలో
ఉంచబడిన నిధులను రహస్యస్థల
ములలోని మరుగైన ధనమును
నీకిచ్చెదను. యెషయా 45:3

నక్షత్రాల సంఖ్యను లె
క్కించి, వాటిని పేర్లు పెట్టి పిల
ువగల దేవుడు, తన పిల్లలను
మరిచిపోయేటంత ప్రమాదంలో
ఏమీ లేడు. - చార్లెస్ స్పర్జన్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations
and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS
*A monthly blossom of FMPB*
General Secretary
**Vijay Prasanna Isaac**
Publisher & Editor
**S. John Berlin**

**SUBSCRIPTION**
**Annual - Rs.100**
**Life - Rs.1500**

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

*Layout and Preparation:*
Communication Dept., fmpb

# 2026 ప్రధాన కార్యదర్శి కలం నుండి

దైవ పరిచర్యలో నా ప్రియ ప్రార్థనా భాగస్వాములు, నా తోటి పరిచారకులారా,

గత సంవత్సర పరిచర్య అంతటిలో విఫలమవ్వని విశ్వాస్యతతో ముందుండి నడిపించిన దేవునికి ఉప్పొంగే హృదయంతో కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. సంతోషం-సవాళ్లు, సమృద్ధి-అనిశ్చితిలతో నిండిన పలు తరుణాలలో దేవుడు తన కృపా సమృద్ధితో మనల్ని ఎత్తి పట్టుకున్నారు, మరికొన్ని సందర్భాల్లో మనకు ముందుగా వెళ్లి మన శక్తియుక్తులకు మించిన తన ఉద్దేశాలను నెరవేర్చుకున్నారు. ఆయన మహా కృప వలన మాత్రమే మనం మరొక నూతన సంవత్సర ముంగిటిలో ఆయన మంచితనానికి సజీవ సాక్షులుగా నిలబడి ఉన్నాం.

ఆయన సార్వభౌమాధికార హస్తాలలో ఈ నూతన సంవత్సర శుభ తరుణంలోకి అడుగు పెడుతూ, లోతైన కృతజ్ఞత, సరికొత్త ఆధారపూర్వక ప్రార్థనతో ఈ సందేశాన్ని వ్రాస్తున్నాను. పరిచర్యలో మనం వేస్తున్న ప్రతీ ముందడుగు మానవ విజ్ఞానం లేక వనరుల మూలంగా సాధ్యపడటం లేదు గానీ, దేవుని ప్రజలు ఆయన వద్ద విశ్వాసంతో వేడుకోవడం వలన మాత్రమే సాధ్యపడుతూ ఉంది. మీ ప్రార్థనలు, కంటికి కనపడనివి చెవులకు వినబడనివి అయినప్పటికీ, అవి దేవుడు తన శక్తి సామర్థ్యాలతో మన ద్వారా చేయించిన కార్యాల యొక్క పట్టుత్వమైయున్నవి.

కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న ఈ తరుణంలో, దేవుని స్వరం మనకు మరింత లోతైన వాగ్దానాలనూ సరి కొత్త గుర్తింపునూ అనుగ్రహిస్తూ ఉంది. తీవ్రమైన అనిశ్చితితో నిరంతరం మారిపోతున్న ఈ ప్రపంచంలో, దేవుడు తన ప్రజలతో కాలాతీత సత్య వాగ్దానాలతో మాట్లాడుతున్నారు:- “పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను, నీవు నా సొత్తు.”. ఇదేదో ఆదరణ కలిగించే మాట కాదు, ఇది ఆయన తనదిగా చేసుకున్న తనవారికై, ఆయన ఉద్దేశ్య మిషన్ కై ఆయన చేస్తున్న వాగ్దానం.

## ఈ దేవుడు వ్యక్తిగతంగా పిలిచి, విశ్వాసంతో పంపించేవారు

మనల్ని పేరు పెట్టి పిలిచిన ఈ దేవుడే, మనల్ని తన పంట పొలాల కోతకూ పంపిస్తున్నారు. మనకివ్వబడిన ఈ పిలుపు వ్యక్తిగతమైంది మరియు మిషన్ సంబంధితమైంది. గత నెల రోజులు పాటు, మిషన్ ఫీల్డ్‌లలో, మొబిలైజేషన్ ప్రాంతాలలో జరిగిన క్రిస్మస్ కేరల్స్‌లలో ఈ సత్యానికి మేము ప్రత్యక్ష సాక్షీభూతంగా నిలిచాం.

ఇమ్మానుయేలు- దేవుడు మనకు తోడు, అనటానికి భారతదేశ వివిధ గ్రామాలలో, పట్టణాల్లో, సంస్థలలో, మహానగరాలలో జరిగిన క్రిస్మస్ కేరల్స్, కేరల్స్ ప్రార్థనా సమావేశాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇవేవో కేవలం సందర్భోచిత కార్యక్రమాలు కావు. పాటలు పాడుతూ, సువార్త అందిస్తూ మిషన్‌లలో చేస్తున్న పరిచర్యకు ప్రతీకలు. మనదేశంలో నెలకొని ఉన్న అనేక సవాళ్ళ మధ్య సైతం తమ త్యాగభరిత జీవితాల ద్వారా మిక్కిలి సంతోష విశ్వాసాలతో పరిచర్య చేస్తున్న మన మిషనరీలు, నాయకులు, స్వచ్ఛంద కార్యకర్తలు, మొబిలైజేషన్ నాయకులందరిని బట్టి నేను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను. మీరందరూ పేరు పెట్టి పిలవబడ్డారు, ఆయన ఉద్దేశాల కోసం పంపబడ్డారు అన్నదే మహా గొప్ప సత్యం.

## విమోచించబడిన ప్రజలు, విశ్వాసంతో ముందంజ వేస్తున్నారు.

“నేను నిన్ను విమోచించియున్నాను, భయపడకుము” అని దేవుడు ప్రకటిస్తున్నారు. సరికొత్త ఆశలు, ఆశయాలు, బాధ్యతలతో క్రొత్త సంవత్సరంలో ముందుకు కొనసాగడానికై ఈ ఆత్మీయ లంగరు మనల్ని నిలిపి ఉంచుతుంది. కాబట్టి

మన గతం మనల్ని పట్టి నిలిపి ఉంచలేదు, ఆయన విమోచన కార్యం మనల్ని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది. ఎందుకంటే, మనం ఆయనవారం. మనం ఉత్సాహభరితంగా భవిష్యత్తులోకి అడుగుపెట్టాలి, ఆయన నడిపింపునందు భరోసా ఉంచాలి.

సరికొత్త సంవత్సరానికి ప్రారంభించబోతున్న మనకు, మనముందు అనేక ప్రాముఖ్యమైన కూడికలు, సమావేశాలు దర్శనమిస్తూ ఉంటాయి. ప్రతీ కార్యక్రమమూ దేవుని పిల్లల్ని బలపరచడానికి, తర్వాత తరం వారిని లేవనెత్తుటానికి, అందరినీ దైవ దర్శనా సరళరేఖ పైకి మరొకసారి తీసుకురావడానికి ఉపయోగపడతాయి.

దేవుడు మనల్ని పరిచర్యా సంబంధిత, ప్రాముఖ్యమైన సూక్ష్మ పరిశీలన దినాలలోకి తీసుకు వెళ్లబోతూ ఉండగా, దేవుడు మనల్ని అత్యద్భుతంగా నడిపించడానికి అవసరమైన మీ నిరంతర ప్రార్థనలను హృదయపూర్వకంగా ఆశిస్తున్నాం.

మన పరిచర్యలో ముందుండి నడిపించే పరిచారకుల మధ్య లోతైన ఐక్యత, సరికొత్త నూతనోత్తేజం, సంతోషానందాలను దేవుడు అనుగ్రహించి, సెంట్రల్ జోన్ మిషనరీల కుటుంబ ఆత్మీయ సమ్మేళనం చక్కగా జరుగునట్లు ప్రార్థించగలరు. అలాగే సంక్రాంతి సెలవుల్లో షోలగన్నూర్, తిరువళ్లూర్ లలో నిర్వహించబోతున్న యవ్వనస్థుల కూడికలలో హాజరవ్వనున్న యవ్వనస్థులందరినీ దేవుడు సంధించుటకు,ఆ తరువాత వారందరూ దేవుని పిలుపుకు విధేయత చూపే ధైర్యాన్ని కనబరుచుటకూ ప్రార్థించండి. మరియు జనవరి 18న తిరుచ్చిలో నిర్వహించబోతున్న తమిళనాడు మొబిలైజేషన్ సెంట్రల్ జోన్ నాయకుల సమావేశాలలో దేవుడు తన జ్ఞానాన్ని, ఐక్యతను, స్పష్టమైన దిశా నిర్దేశాన్ని అనుగ్రహించుట కొరకు కూడా ప్రార్థించగలరు.

జనవరి 24 నుండి 26వ తారీకుల మధ్యలో గుజరాత్ రాష్ట్ర పరిచర్యా స్వర్ణోత్సవ వేడుకలలో కృతజ్ఞతా స్తుతి పొంగి పొర్లుటకు, ఆహూతులలో దేవుని పరిచర్య పట్ల సరికొత్త నిబద్ధత పుట్టుటకు ప్రార్థించగలరు. ఇక చివరిగా, ఈ సంవత్సరమంతటికీ అవసరమైన ప్రణాళికలు, నిర్ణయాలు తీసుకునే 2026 జాతీయ ప్రణాళికా సదస్సులో, దేవుడు తన పరిశుద్ధాత్మ నడిపింపును అనుగ్రహించుటకు, దైవ హృదయ ప్రేరిత నిర్ణయాలు తీసుకోగలగునట్లు ప్రార్థించగలరు.

ఈ ప్రార్థనా సమావేశాలన్ని,దేవుడు కేవలం వ్యక్తుల్ని పిలవడం మాత్రమే కాక, తనకు విధేయత చూపుతూ తనతో నడిచే వారి ద్వారా తనకై నిలిచే సమాజాలను రూపాంతరం చెందిస్తారనీ చెప్పడానికి నిదర్శనంగా నిలుస్తూ ఉన్నాయి.

మీరు ప్రార్థిస్తూ ఉన్నప్పుడు, "నేను నిన్ను పిలుచుకున్నాను, నీవు నా సొత్తు" అనే నిశ్చయపూర్వక దేవుని వాగ్దానాన్ని గట్టిగా పట్టుకోగలరు. దేవుని చేత పిలవబడిన, రక్షించబడిన బిడ్డలుగా మనమందరం ఆయన ముఖదర్శనాన్నీ ఆయన విశ్వాస్యతనూ కోరుకుంటూ, ఫలభరిత, దైవ మహిమ సహిత నూతన సంవత్సరానికై ఆయన్ని వేడుకుందాం.


మనమందరం ఈ నూతన సంవత్సర యాత్రను ప్రారంభించబోతూ ఉండగా, మనలోని ప్రతి ఒక్కరమూ సరికొత్త గుర్తింపు, నిశ్చయతలతో కలిసికట్టుగా ముందుకు సాగుదాం. పేరు పెట్టి నిన్ను పిలిచిన ఆ దేవుడు నీ విశ్వాసాన్ని బలపరిచి, నీ అడుగులను స్థిరపరిచి, తన హస్తాల ద్వారా నిన్ను వృద్ధిచేయును గాక! మీ గృహాలు ఆయన శాంతితోనూ, మీ పరిచర్యలు సంతోషభరితంగానూ, మీ సాక్ష్యం- పరిశుద్ధాత్మని బలంతోనూ నిండి ఉండును గాక!

"నీవు నా సొత్తు" అని ప్రభువు ప్రేమపూర్వకంగా చెప్తున్న మాటలను బట్టి రక్షించబడిన మరియు పిలువబడిన మనమందరమూ ఐక్యతతో ధైర్యంతో, విశ్వాసంతో ఫలాలను ఫలించేందుకు ముందుకు కొనసాగుదాం.

*ఈ నూతన సంవత్సరంలో, క్రీస్తు కేంద్రిత ఆశీర్వాదాలు మీ అందరిపై కుమ్మరించబడాలనే ప్రార్థనాపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.*

కృతజ్ఞతా నిరీక్షణలతో,

మీ తోటి క్రీస్తు పరిచారకుడు



**రెవ విజయ్ ప్రసన్న ఐజక్**

ప్రధాన కార్యదర్శి

# అధ్యక్షుల వారి లేఖ



ప్రియ స్నేహితులారా, 2026 నూతన సంవత్సరంలో ప్రవేశించబోతున్న మనం, మన స్వరాలెత్తి కృతజ్ఞతాపూర్వకంగా "నీదు విశ్వాస్యత ఎంతో గొప్పది" అని పాడవలసి ఉంది. ఈ శుభపరిణామం, సంతోష, శుభాశీస్సులతో కూడిన నూతన సంవత్సరానికైన శుభాకాంక్షలు మీకు తెలియజేస్తున్నాను.

అదే సమయంలో, ఈ సమయంలో మీ జీవితాన్ని మీరు ఎలా గణిస్తారు? అనే సహేతుక ప్రశ్నను ఎదుర్కోవాల్సిన తగిన సమయం కూడా ఇదే అని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఈ ప్రపంచంలో, నన్ను మించిన అతిపెద్ద విషయాన్ని దేన్నైనా నేను వదిలివెళ్ళగలనా? తద్వారా, ప్రజలకు మెరుగైన జీవన దోహదకారిగా ఆ అంశం ఉపయోగపడగలదా? దాని ద్వారా ప్రజలందూ దేవుని గురించి తెలుసుకోగలా? ఈ లోకం మరియు పరలోకం దానికి విలువ ఇస్తుందా? సమాజం నుండి వెనుతిరిగి ఏమి ఆశించని విధంగా నేను దాన్ని వారికి ఇవ్వగలనా? నేను ఆ లక్ష్యాన్ని చేరుకోగలుగుతున్నానా? లేదా? అని నేను ఏవిధంగా అంచనా వేయగలను?

35 సంవత్సరాల యవ్వన వయస్సులో నోబెల్ శాంతి బహుమతి అందుకున్న డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, "ఇతరుల కొరకు నీవేమి చేయగలుగుతున్నావు?" అనే అత్యావశ్యకమైన ప్రశ్నను సంధించారు.

బలహీనులకు బాసటగా నిలిచే దేశమే బలమైన దేశం. దరిద్రులను పట్టించుకునే దేశమే ధనమైన దేశం. దుర్బలులకు చేయూతనిచ్చే దేశమే బలమైన దేశం. నైతిక, ఆత్మీయ విలువలను తన దేశ ప్రజల మనస్సుల్లోకి చొప్పించే దేశమే ఉత్తమ దేశం. ఎఫ్ఎంపిబి, మన దేశంలో చేస్తున్న పని ఇదే. మన దేశం పరలోక విలువలతో కూడిన దేశంగా మారేందుకు ఈ నిరంతర కృషిని చేస్తూనే ఉందాం.

### *నీ జీవితాన్ని నీవు ఎలా గణించుకుంటావు?*

**1.** నీవు దేని కోసం నిలబడుతున్నావో నిర్ణయించుకుని, దాని కోసం నీ జీవితకాలమంతటినీ వెచ్చించు. దేశాభివృద్ధి, నిజాయితీల కోసం నిలబడు. దయ-ప్రావీణ్యతల కోసం నిలబడు. పరలోక విలువలకై, దేవుని యెదుట ప్రజల యెదుట నిందారహితంగా జీవించి నిలబడు. యదార్థత కొరకు నిలబడు. సత్యాన్నే మాట్లాడి నిలబడు. పరులను దూషించవచ్చు, చుట్టుపక్కలన వారి పట్ల దుష్టకార్యాలు చేయవద్దు, దైవజనులను గౌరవించు, ఎంతటి మూల్యాన్ని చెల్లించైనా నీ వాగ్దానాలనకై నిలబడు. లంచం ఇవ్వవద్దు మరియు తీసుకోవద్దు.

**2.** నీ పలుకుబడిని, స్నేహాన్ని, ప్రేమను, దయను, జ్ఞానాన్ని అందరితో పంచుకో. అలా చేసినప్పుడు నీవు నష్టపోవు సరికదా, మరింతగా సంపాదించుకుంటావు. ఇటువంటి క్రియలే నైతికమైనవి లేక ఆత్మీయ దృక్కోణం కలిగినవి. వీటికి అరుదైన లక్షణాలు ఉంటాయి. ఎప్పుడైతే వీటిని పంచుకుంటామో అవి రెట్టింపవుతాయి. ఇవి నైతికత, సహృద్భావ కోణానికి సంబంధించిన అంశాలే కానీ పోటీ తత్వానికి కాదు. నేను ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ మొదలగుపోటీ పరీక్షలకు సిద్ధపడే యవ్వనస్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి నా జీవితాన్ని వెచ్చిస్తున్నప్పుడు నాకు తెలుసు, అది ఎంతో అమూల్యమైనదని.

**3.** సమాజం నుండి తిరిగి ఆశించకుండా సమాజానికి ఏదో ఒకటి చేయండి. చేసే దాన్ని నిశ్శబ్దంగా రహస్యంగా చేయండి. అప్పుడే పరలోకంలో మీకు బహుమానం ఇవ్వబడుతుంది. పాఠశాలకు లేక కళాశాలకు వెళ్లలేని చిన్నారులకు సహాయం చేయండి. తద్వారా సమాజంలో గొప్ప మార్పు తీసుకురావచ్చు. దేవుని ప్రేమతో పరిచర్య చేస్తున్న సువార్తికులకు సహకరించండి. ఎఫ్ఎంపిబి సైతం మిషనరీలను పంపించడానికి, పాఠశాల - కళాశాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో నిమగ్నమై ఉంది. మీరూ ఈ చిన్నారులకు మిషనరీలకు సహకరించండి. దానితో మన సమాజం రూపాంతరం చెందుతుంది.

**4.** మీ జీవితంలోని అతిముఖ్యమైన అంశాల నుండి దారి తప్పిపోకండి. మీ తల్లిదండ్రులతో సమయాన్ని గడపండి. మీ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపండి. మీ స్నేహితులతో మీ సమయాన్ని గడపండి. మరియు మీ బంధుమిత్రులనూ కలవండి మీ సమయాన్ని, వనరులను తగిన విధంగా సద్వినియోగం చేసుకోండి. సంబంధబాంధవ్యాల కంటే మిన్నయైనవి ఈ జీవితంలో ఏమీ లేవు.

**5.** ఆత్మీయ క్రమశిక్షణతో కూడిన రహస్య ప్రార్థనా సమయాన్ని, రహస్య ఉపవాస సమయాన్ని, రహస్య దాతృతను కలిగి యుండండి. అలా చేయడం వలన మీరు ఈ ఈలోకంలోనూ పరలోకంలోనూ విస్తారమైన బహుమానాలు పొందుతారు.

కడు దీనత్వం, విధేయతలతో ఏమీ కార్మైకేల్ అనే మహిళ, కేవలం ఒక్క చిన్నారితో ప్రారంభించిన మోడల్ గ్రామమైన దోహ్నవూరు అతిసామాన్య సదుపాయాలు కలిగి ఉంటూ, ఆసుపత్రి సదుపాయాలతో కలిగి అనేకులకు సేవ చేస్తూ ఉంది. తమిళనాడు రాష్ట్ర దక్షిణ భూభాగంలోని 400 ఎకరాల్లో ప్రారంభించిన దోహ్నవూర్ సహవాసం - నేను, ఒక పెద్ద ఆసుపత్రి, పెద్ద పాఠశాల, పెద్ద పాల ఉత్పత్తి కేంద్రం, చిన్నారుల వసతిగృహం వంటి అనేక సదుపాయాలను కలిగి ఉంది. “అమ్మ” అని ప్రేమతో పిలువబడిన అమీ కార్మైకెల్ 1901వ సంవత్సరంలో కాపాడబడిన చిన్నారుల కోసం ఈ మోడల్ గ్రామాన్ని ప్రారంభించింది. సహవాసం-సహకారాలతో అనేకులు చేసిన క్రియల ఫలితమే నేటి ఈ విస్తృత సదుపాయాల క్షేత్రం. ఏమీ, తన జీవితాన్ని తాను స్పృశించిన వ్యక్తుల సంఖ్యతో, సహాయ సహకారాలు అందించిన వ్యక్తుల సంఖ్యతో, తాను సంరక్షించి అక్కున చేర్చుకున్న వ్యక్తుల సంఖ్యతో గణించుకుంది.

*నీవు నీ జీవితాన్ని ఏవిధంగా గణించుకుంటున్నావు?*

– **జాన్ సామ్యుల్**, అధ్యక్షుడు, ఎఫ్ఎంపిబి

# ఎఫ్ఎంపిబి వైజాగ్ కార్నివాల్ ‘25



## సంతోష సహవాసాల శుభదినం

దేవుని మహాకృపతో 2025 నవంబర్ 8న, దేవుని నామానికి మహిమ ఘనతను తెస్తూ సుబ్బలక్ష్మి కల్యాణ మండప విశాల ఆవరణలో ఎఫ్ఎంపిబి వైజాగ్ కార్నివాల్-25 నిర్వహించబడింది. వర్లీ చిన్నారుల విద్యాబి వృద్ధికై ధననిధి సేకరణ కోసం ఇది నిర్వహించబడింది. మరిముఖ్యంగా ఈ కార్యక్రమం, గుజరాత్ రాష్ట్ర సరస్మల్ హాస్టల్ లో విద్యాభ్యాసం చేస్తున్న 293 చిన్నారుల కొరకు మొదటి అంతస్తు నిర్మించాలనే దృక్పథంతోనూ, వారికి మరింత మెరుగైన భవిష్యత్తు ఇవ్వాలనే ఆకాంక్షతోనూ నిర్వహించబడింది. దేవుని మహా కృపను బట్టి ఈ కార్నివాల్‌కు 3000 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో  స్థానిక 85 సంఘాలు వారు పుస్తకాలు, దుస్తులు, మొక్కలు, క్రీడాసామాగ్రి, నోరూరించే ఆహారోత్పత్తులు, పానీయాలు, వేడివేడి తినుబండారాలు,వైద్య, ఫిజియోథెరపి, వేదాంత తదితర పుస్తకాలకు సంబంధించిన105 స్టాళ్లను ఏర్పాటుచేసారు. ఇక వేదికయైతే- సంగీత, నృత్య, వాయిద్య, నాటక, వేలంపాటలతో హోరెత్తి పోయింది. ఎఫ్ఎంపిబి మిషనరీలు, వర్లి బాలరు చేసిన ప్రదర్శనలు అనేకులకు ప్రేరణాత్మకమయ్యాయి.

ఈ కార్యక్రమం నిర్వహించడానికి అవసరమైన వాతావరణాన్ని, భద్రతను, అనేక సంఘాలు కలిసి రావడానికి, “మిక్కిలి అల్పులైన” వర్లి చిన్నారుల కోసం వేలాది మంది హాజరవ్వటానికి, ఇలా ప్రతి అంశాన్ని సమకూర్చిన  దేవుణ్ణి అందరూ ఘనపరిచారు.

మేము సైతం ఘనత మహిమ ప్రభావాలకు ఏకపాత్రుడైన మన దేవుణ్ణి హృదయాంతరాలలో నుండి  ఘనపరిచి మ-హిమపరుస్తున్నాం.

– **వన్య ఫ్రాన్సిస్,**
ఎఫ్ఎంపిబి, విశాఖపట్నం

# పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను



''అయితే యాకోబూ, నిన్ను సృజించినవాడగు యెహోవా ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు- నేను నిన్ను విమోచించియున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు." (యెషయా 43:1)

మరొక నూతన సంవత్సర పరిచర్యకు సాక్షులుగా నిలవబోతున్న ఈ తరుణంలో, మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు వారి దివ్య నామములో మీ అందరికీ శుభాలు తెలియజేస్తున్నాను. కొత్త సంవత్సరం అంటే కేవలం కేలండర్ మార్చడం మాత్రమే కాదు, మనం ఎవరికి చెందినవారం, ఎవరి ద్వారా పంపబడ్డాం అని గుర్తించు కోవలసిన పరిశుద్ధ ఆహ్వాన పిలుపు. ఈ సంవత్సరం "నీవు పిలువబడ్డావు" అంటూ యెషయా 43:1 ద్వారా దేవుడు మనకు భరోసా ఆజ్ఞల కలయిక వాగ్దానం ఇవ్వబడింది.

అలసిపోయి, నిర్వాసితులుగా, భవిష్యత్తు గూర్చి అనిశ్చితితో ఉన్న ప్రజలకై ఈ మాటలు చెప్పబడ్డాయి. దేవుడు తన మాటలను వ్యూహాలు లేక సూచనలతో మొదలుపెట్టలేదు. ఆయన "పేరుపెట్టి పిలవబడ్డారు, నీవు నా సొత్తు" అనే గుర్తింపుదాయక పదాలతో తన వాగ్దానాన్ని మొదలుపెట్టారు . మిషన్ మన ప్రణాళికలతో కాక కృపగల దేవుని చొరవతోనే నిజంగా ప్రారంభమవుతుంది.

ఎఫ్ఎంపిబి మిషన్ ఉద్యమమైన మనం, భారతదేశంలోనూ విశ్వవ్యాప్తంగానూ దేవుని విమోచనా క్రియలో భాగస్వామ్యమవ్వాలనే నిబద్ధత కలిగి ఉన్నాం కదా. అయితే మనం, మన క్రియల కంటే ముందే ఆయన పిలుపు ఉందనీ, మనల్ని పంపడానికంటే ముందే ఆయనకు మనతో సంబంధబాంధవ్యముందునే గ్రహింపుతో ఈ నూతన సంవత్సరంలో ప్రవేశిద్దాం.

### సృష్టికర్త, రక్షకుని ద్వారా పిలవబడ్డాం

యెషయా 43:1, పిలుపు యొక్క లోతైన దైవిక పునాదిని మనకు తెలియజేస్తుంది. దేవుడు తనను తాను, తనవారిని సృష్టించుకున్నవాడిగాను, నిర్మించుకున్నవాడిగాను రక్షించుకున్నవాడిగాను బయలుపరచుకుంటున్నారు. ఇవేవీ కవితాత్మక భావుకతతో తిరిగి తిరిగి చెప్పున్న పదాలు కావు, దేవునితో మనకున్న సంబంధబాంధవ్యాన్ని సంపూర్ణంగా విశదీకరించే దేవుని మాటలు.

దేవునిచేత సృష్టించబడటం మన హోదాను రూఢీపరుస్తుంది. దేవుని చేత రూపించబడటం మన పట్ల ఆయనకున్న ఉద్దేశాన్ని రూఢీపరుస్తుంది. దేవుని చేత విమోచించబడటం మన విలువను ధృఢ పరుస్తుంది. దేవుని సత్యాల నుండి విడిపోయిన మిషన్ భారభరితమవుతుంది మరియు పెళుసు బారిపోతుంది. దేవునితో తనకున్న సంబంధ బాంధవ్యాలు గుర్తింపులతో వేళ్లూనుకున్న మిషన్ సంతోషభరితంగాను విధేయతాసహితంగానూ ఉంటుంది. మిషన్ సహవాసమైన మనకు ఇదంతా ఎంతో ప్రాముఖ్యం. కార్యక్రమాలను నిర్వహించడానికి ఇది సంస్థ కాదు, మనమందరం దేవుని వలన విమోచించబడిన, రూపించబడిన ఆయన మహిమను ఈ లోకంలోనూ సమస్త జాతుల్లోనూ ప్రతిబింబించబడడానికి పిలవబడ్డ సమాజం. మనవాళ్లు- గ్రామాలు, పట్టణాలు, ప్రాంగణాలు, ఆసుపత్రులు, సంస్థలలోనూ పనిచేయరు, వారు పిలవబడ్డ సేవకులు కాబట్టి సేవ చేస్తారు.

### "పేరు పెట్టి నిన్ను పిలుచుకున్నాను", ఈ వ్యక్తిగత పిలుపు యొక్క స్వభావం.

బైబిల్ దేవుడు అనామకుడు లేక దూరంగా ఉండేవాడు కాదు, ఆయన పేరు పెట్టి పిలుస్తారు. మండుతున్న పొదలో నుండి మోషేను పేరు పెట్టి పిలిచారు, నిశ్శబ్ద రాత్రిలో

సమూయేలును పేరు పెట్టి పిలిచారు, జక్కయ్యను చెట్టు కింద నుండి పిలిచారు, ధమస్కు మార్గంలో సౌలును వ్యక్తిగతంగా పిలిచారు.

భారతదేశ నేపథ్యంలో పేరుకు అర్థం వంశావళి, హోదా ఉంటుంది. పేరు పెట్టి పిలవడం అంటే ఒక గుర్తింపు, ఒక విలువ, ఒక బాధ్యతను ఇవ్వడమే. మన మిషనరీలలో అనేకమంది- దేవుడు తమను లేఖనాల ద్వారా, ఉపమానాల ద్వారా, పరిస్థితుల ద్వారా తన పరిచర్యకు వ్యక్తిగతంగా పిలిచారని సాక్ష్యమిస్తారు.

ఒక మారుమూల గ్రామ యువ విశ్వాసిని ఈ సమయంలో నేను మీకు గుర్తు చేస్తాను. అతను ఎఫ్ఎంపిబి ద్వారా జరుగుతున్న ఒక సువార్తీకరణ కార్యక్రమంలో క్రీస్తుని రక్షకునిగా అంగీకరించాడు. మొదటితర క్రైస్తవుడైన అతని విశ్వాసాన్ని అతని కుటుంబం వ్యతిరేకించింది. అయితే ప్రార్థన, సహవాలతో తన ప్రజల మధ్య సేవ చేయడానికి దేవుడు తనని పిలుస్తున్నాడని తెలుసుకున్నాడు. యేసు అనే పేరు సైతం తెలియని ఆ ప్రాంతంలో అతను ఇప్పుడు పరిచర్య చేస్తున్నాడు. ఏమాత్రం అనుకూలించని పరిస్థితులు, ప్రదేశాల్లో కూడా దేవుడు ఇప్పటికీ అతన్ని, అతనిలా ఎందరినో పేరు పెట్టి పిలుస్తూనే ఉన్నాడు.

## భయపడవద్దు: అనిశ్చయకర పరిస్థితుల్లో పిలవబడ్డాం.

భయపడవద్దు అని ఆజ్ఞతో యెషయా 43వ అధ్యాయం ప్రారంభమవుతుంది, ఇది ఎంతో ప్రాముఖ్యం. పిలవడమంటే సవాళ్లను తీసివేయడం కాదు ఆ సవాళ్లను ఎదుర్కోవడానికి అవసరమైన ధైర్యాన్ని కల్పించడం. దేవుడు ఈ మాటలు పలికినప్పుడు ఇశ్రాయేలీయులు ఇంకా చెరలోనే ఉన్నారని మనం జ్ఞాపకం చేసుకోవాలి.

మన మిషన్ నేపథ్యంలో, నేటి దినాలు కూడా అనిశ్చితికి దూరంగా ఏమీ లేవు. సామాజిక మార్పులు, ఆర్థిక ఒత్తిడులు, వ్యతిరేకతలూ సువార్తకు ఎదురవుతున్నాయి. పరిచారకులైతే- ప్రకృతి విపత్తులు, అలసటలతో బాధపడుతున్నారు. మన మిషనరీల్లో చాలామంది క్లిష్టమైన ప్రాంతాలలో, అనారోగ్యకర వాతావరణంలో, విపత్తులతో కూడిన పరిస్థితుల మధ్య ఆత్మీయ వ్యతిరేకతలు, పరిమిత వనరులు, అతి కొద్ది గుర్తింపులతో దైవ పరిచర్య చేస్తున్నారు. వాళ్ళు అనేక బెదిరింపులకు, దూషణ నిందలకు, సుదీర్ఘ బాధలకు ఎదురు నిలుస్తూ విశ్వాసంతో క్రీస్తులో నిలిచి ఉంటున్నారు.

ఈ పరిస్థితులన్నిటి మధ్యలో కూడా- "నీవు జలములలోబడి దాటునప్పుడు నేను నీకు తోడైయుందును" (యెషయా 43: అనే అన్న వాగ్దానం ఏమాత్రం చెక్కు చెదరక మనతో నిలిచే ఉంది. దేవుడైతే మనకు ఎంతో తేలికైన త్రోవను వాగ్దానం చేయలేదు. అయితే ఆయన తన ఉనికితో మనల్ని ఆవరించి ఉన్నారు. ఆయన తన పరిచారకులతో పాటు వరదలలోను బడబాగ్నులలో నడుస్తూ, వారిని తన ఆత్మతో బలపరుస్తూ, వారిని సజీవ సాక్షులుగా నిలిపి ఉంచుతున్నారు.

ఈ విషయాలన్నిటికీ మనం, మన ఎఫ్ఎంపిబి మిషనరీలు సేవ చేస్తున్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ఎంతో మూల్యాన్ని చెల్లిస్తూ, అనుభవిస్తూ, సాక్షులుగా నిలవస్తున్నాం. కొన్ని నిర్దిష్ట ప్రదేశాలలో సువార్తకు వ్యతిరేకత పెచ్చుమీరుతోంది, హెచ్చరికలు జారీ చేయబడుతున్నాయి. మరికొన్ని పరిస్థితుల్లో మన పరిచర్యా సమూహానికి సరిచేయలేనంత నష్టాలు సంభవించాయి, ఆ సమయంలో అమూల్యమైన ప్రాణాలు కూడా పోయాయి. ఇటువంటి బాధాకర, భయభీతి, అనిశ్చిత్తులతో నిండిన సమయంలో కూడా మన మిషనరీలు భయానికంటే విశ్వాసం చూపడానికే మొగ్గు చూపారు. ప్రార్థనలు, త్యాగభరిత విధేయత, చెక్కుచెదరని విశ్వాసాలతో, సువార్త వేళ్ళూనుకుంటూనే ఉంది. బాధాకర పరిస్థితులు ఉప్పొంగి ప్రవహిస్తున్నా, బాధలు యదార్థాలై నిలుస్తున్నా, దేవుని పిలుపు పట్ల వీరందరికీ ఉన్న నిబద్ధతయే కదల్చబడని సాక్ష్యమై నిలుస్తోంది.

## సాక్షులుగా ఉండటానికి పిలవబడ్డాం

ఇక ఇప్పుడు యెషయా 43, హామీ నుండి సమర్పణ వైపుకు నడుస్తుంది: "మీరు నా సాక్షులు" (వ. 10). ఎంపిక, బాధ్యతాయుత పనికి నడిపిస్తుంది. దేవుడు తన బిడ్డల్ని ఈ ప్రపంచంలో సాక్షులై నిలవడానికి పిలిచారు కానీ,ఈ ప్రపంచం నుండి పారిపోవడానికి కాదు.

ఎఫ్ఎంపిబి యొక్క పిలుపు- శిష్యరికం, పరిచర్య, నాయకత్వాభివృద్ధి, స్థానిక సంఘ భాగస్వామ్యాల్ని కలిగి ఉంటూ దేశాన్నీ, సమాజాన్ని వృద్ధి చేయాలనే లేఖన ఆజ్ఞా సరళరేఖపై ఉంది.

### ఈ సంవత్సరం మనం:

దేశీయం మిషన్ కార్యక్రమాలను బలపరచాలనుకుంటున్నాను

వాక్యం- క్రియల మేలు కలయికలతో కూడిన మిషన్ సమగ్రాభివృద్ధికి పాటుపడదాం.

### దైవమిషన్ కొరకు నవతరాన్ని సమీకరిద్దాం.

నమ్మకం ప్రార్థన జవాబుదారితనాలతో నిండిన లోతైన భాగస్వామ్యాన్ని నిర్మిద్దాం.

దైవ పరిచర్యకైన మన పిలుపును గ్రహిద్దాం

మన పిలుపును, ప్రార్థన, లేఖన భాగాలు, సంఘాలలో గ్రహిస్తూ ఉండవచ్చు. విధేయత ద్వారానే దేవుని పిలుపు మనకు స్పష్టమవుతుంది. మిషన్ ఉద్యమమైన మనం, అన్ని ప్రదేశాల్లో ఉన్న యువ్వనస్తులకు, స్త్రీ-పురుషులకు మరి ముఖ్యంగా ఎదుగుతున్న నాయకులకు ఈ పిలుపు వినబడేలా తగిన ఉద్దేశ్యపూర్వక తావులను తప్పక ఏర్పాటు చేయగలగాలి.

మన మిషన్‌లోని చాలామంది మహిళా మిషనరీలు పిల్లలకు బోధించడం, గృహ దర్శనాలు, వ్యాధిగ్రస్తులకు సేవ చేయటం వంటి అతి సామాన్య, విశ్వసనీయ పనుల ద్వారానే తమ పిలుపును తాము స్పష్టంగా గ్రహించగలిగామని తెలియజేస్తూ ఉంటారు. దేవుని మిషన్ దర్శనీయ, అత్యద్భుత క్రియల ద్వారా ముందుకు కొనసాగదు కానీ, నిశ్శబ్దంగా నిరంతర విధేయతతో పురోగమిస్తూ ఉంటుంది.

అయితే, పిలుపు సంపూర్ణకాల మిషనరీలకు మాత్రమే పరిమితం కాదని జ్ఞాపకముంచుకోవాలి. పాస్టర్లు, వృత్తి నిపుణులు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, అధికారులు, సహకారులు సైతం ప్రార్థన, సూచన సలహాలు, ఇతోధిక సహాయ సహకారాలు, ఆయా పరిస్థితులకు అనుగుణమైన సాక్ష్య జీవితాలు జీవిస్తూ కూడా దేవుని పరిచర్యలో భాగస్వాములు అయ్యే పిలుపును పొందవచ్చు. దేవుని మహిమ కొరకు, అనేక జాతుల నిరీక్షణ కొరకు పిలవబడ్డాం

పిలుపు యొక్క అంతిమ ఉద్దేశం దేవుడిని మహిమ పరచడమే. "నా మహిమ నిమిత్తము నేను సృజించిన వారిని నా నామము పెట్టబడిన వారినందరిని " (యెషయా 43:7). ఎప్పుడైతే సంఘం తన పిలుపుకు తగిన విశ్వాసనీయ జీవితాన్ని జీవిస్తుందో, అప్పుడు దేవుడు మహిమపరచబడతాడు, దేశం ఆశీర్వదించబడుతుంది.

ఈ సంవత్సరంలో మనం ఎఫ్ఎంపిబిగా సంఖ్యాపరంగా మాత్రమేకాక, లోతైన విశ్వసనీయతలో కూడా ఎదగాలి. మన పిలుపు, మన ప్రాధాన్యతలను, మన నిర్ణయాలనూ మన సంబంధాలనూ మార్చగలుగుతుంది. మనం ఆందోళన, భయాలకు ఎదురేగి దేవుని మిషన్ పట్ల సరికొత్త నిబద్ధతను కలిగి ఉందాం.

మరొక కొత్త సంవత్సరాన్ని ప్రారంభించబోతున్న మనం, దేవుని స్వరాన్ని మరొకసారి తాజాగా విందాం :- "పేరు పెట్టి నిన్ను పిలుచుకున్నాను, నీవు నా సొత్తు". నిర్బంధతతో కాక నిశ్చయతతో పరిచర్యా సేవ చేద్దాం. భయాందోళనలో కాక, భక్తి విశ్వాసాలతో ముందుకు కొనసాగుదాం.

దైవ పిలుపుకైన ఈ ప్రాముఖ్యమైన సందర్భంలో, మిషన్ భాగస్వాములు, దాతలు మరియు ఎఫ్ఎంపిబి సభ్యులందరూ ఎఫ్ఎంపిబికి బాసటగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. మన మిషనరీల పరిశ్రమను ఎవ్వరూచూడని, గుర్తించని పరిస్థితుల్లో సైతం వారికి తోడుగా నిలబడుతున్నది మన ప్రార్థనలే. ఉదారంగా మీరు చేస్తున్న సహాయ సహకారాలు, భారతదేశంలో సువార్త అందని ప్రాంతాలకు, అణిచివేయబడిన సమాజాలకు సేవ చేయడానికి దోహదపడుతున్నాయి. దైవ పరిచర్యకై మీరు అందిస్తున్న ప్రోత్సాహం, నిరంతర సహనాలతో విశ్వసనీయ పరిచర్య చేయడానికి మమ్మల్ని ప్రోత్సహిస్తూ ఉంది.

మిషన్ ఫీల్డ్‌లలో ఉన్న వారి ద్వారా మాత్రమే మిషన్ ముందుకు కొనసాగడం లేదు, క్రీస్తు అవయవాలన్నిటి విధేయత వల్లనే మిషన్ నిర్వహణ జరుగుతోంది. మిషన్ సహవాసంగా పిలవబడిన మీరు, ప్రార్థిస్తూ సహకరిస్తూ సూచిస్తూ ఉన్నప్పుడే మిషన్‌లో చురుకైన భాగస్వాములు అవ్వగలరు. అందుకే మన మనమందరం పిలవబడ్డాం.

కాబట్టి నూతన సంవత్సరమైన 2026 లో మనందరం ఉమ్మడి నిబద్ధత, నూతనీకరించబడిన ఉమ్మడి నేపథ్యాలతో మరింతగా ప్రార్థిస్తూ, మరింత త్యాగభరితంగా ఇస్తూ, దేవునిపై మరింత లోతైన నమ్మకాన్ని ఉంచుదాం. తద్వారా ఆయన మహిమపరచబడతారు, రక్షించే ఆయన ప్రేమ భారతదేశం అంతా విస్తరిస్తుంది.

**రెవ. విజయ్ ప్రసన్న ఐజక్**

ప్రధాన కార్యదర్శి

# మొట్టమొదటిసారిగా హైదరాబాద్ ట్రైసిటీస్‌లో ఎఫ్‌ఎంపిబి వారి చారిత్రాత్మక కార్నివాల్

## విశ్వాసం, సహవాసం దాతృత్వాల వేడుక




ఎఫ్‌ఎంపిబి ప్రొఫెషనల్ ఫోరం వారి ఆధ్వర్యంలో, వసావ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు సహాయార్థం నవంబర్ 8 శనివారం నాడు, సిఎస్ఐ డయోసిస్ ఆఫీస్ గ్రౌండ్ నందు నిర్వహించబడిన కార్నివాల్ కు హైదరాబాద్ మహా నగరం సాక్ష్యంగా నిలిచింది. వసావ చిన్నారుల విద్య, యువ్వనస్థుల స్వసక్తీకరణల కొరకు నిర్వహించబడిన ఈ కార్నివాల్, ఐక్యత, దాతృత్వం, విశ్వాసాలకు ద్విగుణీకృత సాక్ష్యంగా నిలిచింది.

సహో. జాయ్ చెరియన్- యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ గారి ప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, అనేక సంఘాలు, ప్రార్థనా బృందాలు, కుటుంబాలు మరియు వ్యక్తులను ఒక మంచి ఉద్దేశం నిమిత్తం ఒకే ప్రాంగణంలోకి చేర్చింది. ఆహ్లాదరకర వాతావరణంలో ఏర్పాటు చేయబడిన తినుబండారాల స్టాళ్ల వద్ద, ఉత్సాహ వేలంపాటలలో ఆహుతులందరూ తమ ఉదార దాతృత్వాన్ని ప్రదర్శించారు.

వసావ సమూహం మధ్య జరుగుతున్న ఎఫ్‌ఎంబిబి పరిచర్య గురించి, అక్కడి పిల్లలకు ఉన్న అత్యవసర అంశాలూ, సాత్పురా ప్రాంత మిషనరీ రెవ. సునీల్ కుమార్ వసావ గారు తెలియజేసిన అనేక అంశాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి. ఆయన, వసావ సమాజం యొక్క మార్పుకై విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి వక్కాణిస్తూ, సరికొత్త నిబద్ధతతో ఈ కార్నివాల్‌లో పాల్గొనాలని ఆహూతులందరినీ ప్రేరేపించారు.

వసావ పిల్లల విద్యావకాశాలు, సహాయ సహకారాల కోసం మరియు దేవుని మహిమయే నిబద్ధతగా కలిగిన ప్రతి ఒక్కరి ఉమ్మడి ప్రతిబింబితా లక్ష్యాలతో ఈ కార్నివాల్‌లోని ప్రతీక్షణం గడిచిపోయింది. ఈ కార్నివాల్, రూపాంతరతా స్ఫూర్తితో నిండిన ధన సేకరణా కార్యక్రమంలా కాక, విశ్వాసాన్ని క్రియలలో చూపించే వేడుకలా సాగిపోయింది.

తెర వెనుక అవిశ్రాంతికరంగా పనిచేసిన నిబద్ధత గల నాయకులు, వాలంటీర్ల కృషి వలన మాత్రమే ఈ కార్నివాల్ విజయవంతమైందని చెప్పవచ్చు. రవాణా, తదితర కార్యక్రమాల ప్రణాళికను, ప్రణాళీకరించిన ప్రతి చిన్న పనినీ, సూక్ష్మంగా సునాయాసంగా ఏర్పాటుచేసిన ప్రతీ వ్యక్తి యొక్క సేవలు అమూల్యమైనవని తెలియజేస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మాదిరికర సేవక- నాయకత్వాన్ని నిబద్ధతాపూర్వకంగా చూపిన వీరు, అనేకులకు ప్రేరణగా నిలిచారు. కృతజ్ఞతాపూర్వక ఆత్మీయ స్ఫూర్తియే ఈ కార్నివాల్ యొక్క హృదయ కేంద్రకమై నిలిచింది. ఆహుతులందరూ దేవుని నడిపింపును బట్టి, ఆయన సమృద్ధిని బట్టి మరియు ఈ కార్యక్రమం విజయవంతమైన విధానాన్నిబట్టీ దేవుని ఎంతగానో ఘనపరిచారు. దేవుని ప్రజలు, విశ్వాసంతో ఐక్యతతో నిలిచినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయనడానికి ఈ కార్నివాల్ శక్తివంతమైన ఉదాహరణగా నిలిచింది.

హైదరాబాద్ మహా నగరంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఈ కార్నివాల్ కేవలం ఒక కార్యక్రమంలా కాక ఐక్యత, విశ్వాసం, దాతృత్వాలకు స్ఫూర్తిదాయక చరణగీతిక అయ్యింది. వసావ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ కు సహాయ సహకారాలు అందించడం ద్వారా విద్యావృక్షమనే బహుమానంలో పెట్టుబడి పెట్టడం, అతి విలువైన పని అని ఈ విశ్వాస సమాజమంతా భావించింది. ఈ కార్యక్రమ విజయం, భవిష్యత్తులో నిర్వహించబోతున్న అనేక కార్యక్రమాలకు బలమైన పునాదియై నిలిచింది. తద్వారా, యవ్వన జీవితాలు ఫలించడానికి అవసరమైన దర్శనాన్ని జీవింప జేసేందుకు కృషి చేసింది.

**ఎఫ్‌ఎంపిబి కుటుంబం**, సికింద్రాబాద్

# బందే దుర్గ్ కొండల్

## ఛత్తీస్‌ఘర్
గురించి క్లుప్తంగా





ఛత్తీస్‌ఘర్ రాష్ట్రం, భారతదేశ అతిపెద్ద 9వ రాష్ట్రం మరియుఈ రాష్ట్ర జనాభా 3 కోట్లు. ఈ రాష్ట్రం ఏడు రాష్ట్రాలను సరిహద్దులుగా కలిగి ఉంది. 2000 నవంబర్ 1వ తారీఖున ఇది ఒక ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది. దీని రాజధాని రాయపూర్. ఈ రాష్ట్ర ఉత్తర దక్షిణ ప్రాంతాలు కొండ ప్రాంతాలతో నిండియుండగా మధ్య భూభాగమంతా సారవంతంగా ఉంటుంది. గవర్గాటా ప్రాంతమే ఇక్కడి అతి ఎత్తైన ప్రదేశం. ఇది భారతదేశంలోని అతి పెద్ద అటవీ ప్రాంతాలు కలిగిన 3వ అతిపెద్ద ప్రాంతం. ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటాయి. ఇక్కడ- బస్తర్, కంకెర్, సుర్గుజా అనే తెగలకు చెందిన వారు ఎక్కువగా నివసిస్తూ ఉంటారు. భారతదేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఛత్తీస్‌ఘర్ ముందంజలో ఉంది. ఈ రాష్ట్రం ఘన ఖనిజ వనరులకు ప్రసిద్ధిగాంచింది మరియు ఇక్కడ విద్యుత్తు, బొగ్గు, ఉక్కు ఉత్పత్తి అత్యధికంగా జరుగుతూ ఉంటుంది. వ్యవసాయమే ముఖ్య జీవనోపాధిగా కలిగిన ఈ రాష్ట్రంలో వరి, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు మరియు నూనె గింజల్ని పండిస్తారు.

ఈశాన్య భారతదేశాన్ని మినహాయిస్తే ఛత్తీస్‌ఘర్ రాష్ట్రంలో అత్యధిక శాతం షెడ్యూలు తెగలు జనాభా విస్తరించి ఉంది. అంటే భారత దేశంలో 10 శాతం మంది షెడ్యూల్డ్ తెగల వారు ఈ రాష్ట్రంలోనే నివసిస్తున్నారు. ఛత్తీస్‌ఘర్ రాష్ట్ర జనాభాలో, ఈ గిరిజన తెగల జనాభా అధిక పాళ్లలోనే ఉంటుంది మరియు వీరందరూ దక్షిణ ఛత్తీస్‌ఘర్ జిల్లాలోనూ మరియు బస్తర్ జిల్లాలోనూ విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతాల్లో జీవిస్తూ ఉంటారు. ఛత్తీస్‌ఘర్ రాష్ట్రం, కంప్రూ నృత్యానికి ప్రసిద్ధిగాంచింది. వసంత కాలాన్ని ఆహ్వానిస్తూ గోండ్‌లు, బైగాలు, ఒరవాన్‌లు ఈ నృత్యాన్ని చేస్తారు. ఈ రాష్ట్రంలో హైందవ మతమే ప్రముఖమైన మతం. గురు ఘసీదాస్ ను అనుసరించే సత్నాం ప్రజాసమూహానికి చెందినవారే ఇక్కడ ఎక్కువ మంది ఉంటారు. ఇస్లాం మతం కొన్ని పట్టణ ప్రాంతాల్లో కనిపిస్తుంది, క్రైస్తవ్యమైతే సుర్గుజా తెగలో సర్వసాధారణంగా కనిపిస్తుంది. స్థానికంగా తోహ్నీగా పిలువబడే మాంత్రికవాదం ఈ ప్రాంతాల్లో ఎక్కువగా కనపడుతుంది. కాబట్టి, 2005 వ సంవత్సరంలో తోహ్నీ అత్యాచార్ నివారణ్ చట్టాన్ని తీసుకువచ్చి, ఈ మాంత్రికవాద నిర్మూలన చేయబడింది. ఇంకా చెప్పాలంటే, ఛత్తీస్ఘడ్ రాష్ట్రం - గిరిజన సాంప్రదాయాలు, సహజ వనరులు, వ్యవసాయం, పరిశ్రమలతో వేగవంతంగా ఎదుగుతున్న విలక్షణ రాష్ట్రం. ఇక్కడి అడవులు, సంస్కృతీ సాంప్రదాయాలు భారతదేశ ఆత్మకు నిర్వచనంగా ఉంటాయి.

## బందే, దుర్గ్ కొండల్ లలో మన పరిచర్య

**బందే:** బందే, కంకేర్ జిల్లా యొక్క తాలూకా కేంద్రం. ఉత్తర బస్తర్ లో ఉండే దుర్గ్ కొండల్ గ్రామం గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో అలరారుతూ ఉండే అందమైన గ్రామం. ఈ తాలూకాలో 150 గ్రామాలు ఉంటాయి. ఈ గ్రామాల్లో ముఖ్యంగా ఒరవాన్, కన్వర్, బింర్ఝ్వర్ ప్రజాసమూహాల వారు నివసిస్తూ ఉంటారు. వీరు ఛత్తీస్గఢీ, హిందీ, హల్బి భాషలు మాట్లాడుతుంటారు. 2018లో బందే ఫీల్డు పరిచర్యకై తెరవబడింది. రెవ. విజయన్- శ్రీమతి జెబ రోజ్ గార్లు ఈ ప్రాంతంలో పథనిర్దేశక మిషనరీలుగా పరిచర్య చేశారు. రెవ. టి విజయన్, బాబూజీ ముర్ము, కుల్దీప్ సింగ్ గార్లు స్థానిక సువార్తికుల బృందంతో కలిసి ఇక్కడ మొట్టమొదటి ఫీల్డు సర్వేను నిర్వహించారు.

**దుర్గ్ కొండల్:** దుర్గ్ కొండల్, కంకేర్ జిల్లాలోని ఒక తాలూకా. 2002 డిసెంబర్ 28-29 తారీఖుల్లో ఆళ్లపల్లి, ఏట్టపల్లి, బందే మిషనరీలైన- సహో. కుల్దీప్ సింగ్, సహో. బాబూజీ ముర్ము, మరియు సహో. హోసెన్ జరాయ్ గార్లు ఈ ప్రాంత సర్వేను నిర్వహించారు.

ఈ మిషన్ ఫీల్డ్లన్నీ దక్కను ప్రాంతానికి చెందిన కేంద్ర జోను క్రిందకు వస్తాయి. ఇక్కడ మదియా, రాజ్ గోండ్ ప్రజా సమూహాలు ఎక్కువగా కనబడతాయి. వీరిలో మదియా భాష మాట్లాడే మదియా సమూహానికి చెందినవారు సువార్త కు ఎక్కువగా స్పందిస్తూ ఉంటారు. ఈ ప్రాంతం, మహారాష్ట్రలోని ఏట్టపల్లి మిషన్ ఫీల్డ్కు దగ్గరలో ఉంటుంది. ఈ మిషన్ ఫీల్డ్లో 301 గ్రామాలు, 1 పట్టణం, 34,152 గృహాలు ఉన్నాయి. ఈ ప్రాంత అక్షరాస్యతా శాతం 57% గా ఉంది. ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం మంది ప్రజలు ఆత్మలయందు నమ్మిక కలిగి, ఆత్మల ఆరాధకులుగా ఉంటారు. ఈ ప్రాంతంలోని ఎక్కువ శాతం గ్రామాలలో ఎటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గానీ, వైద్య సేవలు గానీ అందుబాటులో లేవు.

ఈ మిషన్ ఫీల్డ్లలోని స్త్రీ- పురుషులందరూ వ్యవసాయదారులు లేక వ్యవసాయ కూలీగా పని చేస్తూ ఉంటారు. ఈ కుటుంబాల్లోని అతికొద్ది శాతం మంది పిల్లలు మాత్రమే పాఠశాలకు హాజరౌతారు. మిగతా వారందరూ పశుపోషణలో ఉంటారు. ఈ ప్రాంతాలలోని ఎక్కువశాతం మంది నక్సలిజం, మావోయిజం వలన ప్రభావితం చెంది ఉంటారు. ఇక్కడ వారిలో ఎక్కువ శాతం మంది యేసును స్వస్థతనిచ్చే దేవుడుగానూ, దురాత్మల నుండి దూరపరిచే దేవుడుగా మాత్రమే చూస్తారు. గతంలో రోమన్ క్యాథలిక్ మరియు పెంతెకోస్తు బృందాల వారు కొంతకాలం ఇక్కడ పరిచర్య చేశారు. ఇక్కడి జనాభా సువార్తకు చక్కగా స్పందిస్తారు మరియు సువార్తకు ఏవిధంగానూ అడ్డుపడరు.

**ప్రభావవంతమైన పరిచర్యలో భాగంగా:-** సినిమాల ప్రదర్శన, వ్యక్తిగత సువార్తీకరణ, స్వస్థతా పరిచర్యలు నిర్వహించబడుతున్నాయి.

**సువార్త ప్రభావం:-** ఏట్టపల్లి మిషన్ ఫీల్డ్ విశ్వాసియైన చిన్ని గోటా గారి ద్వారా ఈ ప్రాంతంలో సువార్త మంచి పురోగతి సాధించింది. ఒకానొక సందర్భంలో ఆమె, హెట్టాడ్కాసాలో నివసించే తన సహోదరుని నవజాత మనవుడి అంత్యక్రియలకు హాజరవ్వడం జరిగింది. ఆ సమయంలో ఆ శిశువు తండ్రి అంతులేని దు:ఖంతో స్పృహ కోల్పోయాడు. అందుకు ఎంతగానో చలించిన చిన్ని గోటా గారు, "మీరందరూ క్రీస్తు లేకుండా ఎందుకు చనిపోతున్నారు? ఒకసారి మమ్మల్ని చూడండి - మేము కూడా యేసు లేకుండా చనిపోయేవారం, ఇప్పుడైతే మేమందరం రక్షించబడ్డాం" అని అంటూ సువార్తను ప్రకటించారు. ఆమె మాటలు అక్కడున్న వారందరి హృదయాలనూ తాకాయి. ఆమె సహోదరుని కుటుంబమంతా, అనగా వారి కుమారులు ఇతర బంధుమిత్రులందరూ కలిసి గోటాగారి గ్రామమైన రేఖనార్ కు వచ్చి, అక్కడి ప్రార్థనా కూడికలో పాల్గొన్నారు. ఆ తర్వాత వారందరూ క్రీస్తు నందు విశ్వాసం

**నేను మిమ్మును చెరగొనిపోయిన పట్టణముయొక్క క్షేమముకోరి దానికొరకు యెహోవాను ప్రార్థన చేయుడి, దాని క్షేమము మీ క్షేమమునకు కారణమగును.**

**యిర్మీయా 29:7**



ఉంచడంతో, హెట్టాడ్కాసాలో కూడా ఒక సంఘం ప్రారంభించబడింది. సువార్త ఆ గ్రామం నుండి చుట్టుపక్కల గ్రామాలన్నిటికీ విస్తరించింది. ఇప్పుడు ఆ ప్రదేశమంతటినీ బందే మిషన్ ఫీల్డ్ అని పిలుస్తున్నాం.

### ప్రార్థనాంశాలు

1. మూఢనమ్మకాలు, అనైతిక సంస్కృతీ సాంప్రదాయాలు అంతమవుటకు.
2. ఈ ప్రాంత చిన్నారులందరూ పాఠశాలకు వెళ్లుటకు మరియు ఉన్నత విద్యలు అభ్యసించుటకు.
3. ఈ ప్రజా సమూహానికి అత్యవసరమైన ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తెరవబడుటకు.
4. నక్సలిజం, మావోయిజం ప్రభావాలు కనుమరుగవుటకు.
5. ఈ ప్రాంతంలో జరుగుతున్న సువార్త పరిచర్యలో పురోగతి సాధించుటకు.
6. ఇక్కడి విశ్వాసులందరూ మంచి సాక్ష్య జీవితాలు జీవిస్తూ, అవకాశం ఉన్న ప్రతిచోటా తమ బంధుమిత్రులకు సువార్తను ప్రకటించగలుగుటకు
7. దేవుడు ఈ సమాజంలో ఉన్న ప్రభావవంతమైన వ్యక్తులను దర్శించుటకు, తద్వారా వారి కింద ఉన్న వారందరూ క్రీస్తుని అంగీకరించుటకు
8. యేసు స్వస్థపరిచే దేవుడు, దురాత్మల బారి నుండి విడిపించే దేవుడు అని నమ్ముతున్న వారందరూ యేసే రక్షకుడు అని కూడా నమ్ముటకు
9. మదియా గోండ్ ప్రజా సమూహమంతా సామూహికంగా క్రీస్తుని అంగీకరించుటకు.
10. దేవుడు, తన పరిచర్య చేస్తున్న శ్రీ హోసెన్ జరాయ్ – రేఖా చంపియాను మరియు వారి కుమారుడు జాషువా మార్షల్ ను తన సువార్త పరిచర్యలో విరివిగా వాడుకుంటూ, ఇక్కడి వారందరి జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువచ్చుటకు


# మిషనరీ ప్రతిష్ఠ




దేవుని మహా కృప వలన 2025 నవంబర్ 16 వ తారీఖున సికింద్రాబాదులోని ఆల్ఫా అండ్ ఒమేగా చర్చినందు మిషనరీ ప్రతిష్టాపనా కూడికను కలిగి ఉన్నాం. 5 గురు మిషనరీలను దైవ పరిచర్యకై ప్రతిష్టించడానికై జరిగిన ఈ కూడిక పరిశుద్ధాత్మ దేవుని నడిపింపుతో ఎంతో ఆశీర్వాదకరంగా జరిగింది. మిషనరీలు తమ పరిచర్యా యాత్రను, అందులోని సవాళ్లను, దేవుడు తమకు అందిస్తున్న భద్రత నమ్మకత్వాలను తెలియజేస్తూ ఉంటే అందరి హృదయాలూ చలించిపోయాయి. ఈ కార్యక్రమంలో మిషనరీలు తమ సాక్ష్యాలను పంచుకోవడమే అందరి హృదయాలను హత్తుకున్న క్షణాలయ్యాయి. మిషనరీల సాక్ష్యాలు, వారు చూపుతున్న విశ్వాసం, ఓపిక-త్యాగాలు మా హృదయాలనూ జ్వలింపచేశాయి. మిషనరీలు, వారి కుటుంబాల కొరకూ నిరంతర వేడుకోలు ప్రార్థనలు చేయడానికి అనేకమంది సమర్పించుకున్నారు. ఈ ఆశీర్వాద కూడికలో మమ్మల్ని భాగస్వాములుగా చేసుకున్న దేవునికే మహిమ, ఘనత ప్రభావాలు ఆపాదిస్తాం.

ఎఫ్ఎంపిబి కుటుంబం, సికింద్రాబాద్

# ప్రతిష్ఠించబడిన నూతన బిషప్ లకు




## ఎఫ్ఎంపిబి వారి శుభాభినందనలు



**ఘన రెవ డాక్టర్ ఎస్ శామ్యూల్ రాజాదురై** సిఎస్ఐ తిరుచ్చి-తంజావూరు డయోసెస్ బిషప్ గారు, దైవ సమర్పణా జీవితం కలిగి పరిచర్యలో లోతైన విశ్వాసం, దైవ వాక్య పాండిత్యం, ప్రవచనాసహిత నాయకత్వాలను ప్రతిబింబిస్తూ ఉంటారు. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా పరిచర్యా సాంప్రదాయాలలో వేళ్లూనుకున్న వీరు, ప్రెస్‌బైటర్‌గా లేఖనపండితునిగా, బోధకునుగా సామాజిక స్పృహ కలిగిన నాయకునిగా అత్యుత్తమంగా పరిచర్య చేశారు. డాక్టరేట్ ఆఫ్ థియాలజీలో పట్టా కలిగిన వీరు, లేఖనాల పై పట్టు కలిగి వాటిని సామాజిక వాస్తవికతలతో జోడించి చురుకుగా పరిచర్య చేసేవారు. వీరు దళితులు, ఆదివాసీలు, రైతులు, స్త్రీలు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికై ఎంతో శ్రద్ధ కలిగి పరిచర్య చేశారు.

అంతమాత్రమే కాదు, మంచి రచయిత పరిశోధకులూ్యైన వీరు- భూమి, ఆహార భద్రత, నీతి-న్యాయాల పై రచించిన రచనలు సంఘం మరియు బోధన విభాగాలలో విరివిగా వాడబడుతూ ఉంటాయి. వీరు జేమ్స్ మాసే సబాల్టన్ స్టడీస్ అవార్డు గ్రహీత కూడా. బోధకునిగా, వేదాంత పండితునిగా వీరు ధైర్యం, దయ, స్పష్టతలతో కూడిన బోధనలతో అనేక తరాల పాస్టర్లను రూపొందించారు. బిషప్ గా వీరు, కాపరి హృదయాన్ని కలిగి ప్రవక్త గొంతుకుతో సంఘాన్ని నడిపిస్తూ, విశ్వాస్యతా సాక్ష్యా లు కలిగి, సంఘ అనుబంధిత సేవా కార్యక్రమాలన్నిటిలోనూ రూపాంతరీకరణకై కృషి చేశారు.

వారి మాదిరికర నాయకత్వ జీవితాన్ని బట్టి ఎఫ్ఎంబి గారు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ, రానున్న రోజుల్లో వారు నిర్వర్తించబోతున్న పరిపాలన సంబంధిత విధి నిర్వహణాలన్నిటిలో దేవుడు వారికి తన జ్ఞానాన్ని శక్తిని కృపను అనుగ్రహించి సంఘానికి సమాజానికి ఆశీర్వాదకరంగా ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నాం.



ఘన రెవ డాక్టర్ సెల్వమొణి క్రిస్టఫర్ విజయన్ గారు, సిఎస్ఐ కన్యాకుమారి డయోసిస్ 7వ బిషప్పుగా డిసెంబర్ 7వ తారీఖున ప్రతిష్ఠించబడ్డారు. 1989వ సంవత్సరంలో కరోడేలో పరిచర్యా జీవితాన్ని ప్రారంభించిన వీరు 2025 వరకూ నెయ్యూరులో జిల్లా పరిచారకులుగా విశ్వసనీయమైన పరిచర్య చేస్తూ ఉన్నారు. ఈ పరిచర్యా సేవా ప్రయాణమంతటిలో ఆయన, డయోసెస్‌కు సంబంధించిన ఎన్నో ముఖ్యమైన బాధ్యతలను నిర్వహించారు. వాటిలో- సమాచార విభాగ డైరెక్టర్‌గా, దేశోపకారి ఎడిటర్‌గా, కన్యాకుమారి రిక్రూట్ సెంటర్ ఇన్‌చార్జిగా, ఇరెనేపురం టీచర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌కు కరస్పాండెంట్ గాను పరిచర్య చేశారు

సిఎస్ఐ సైనాయిడ్ వారి, మిషన్ అండ్ ఇవాంజెలిజం విభాగ డైరెక్టర్‌గా, నేషనల్ మిషనరీ సొసైటీ ఆఫ్ ఇండియాకు జనరల్ సెక్రెటరీగానూ విధులు నిర్వహించిన వీరికి ఆయా విభాగాలపై మంచిపట్టు, అనుభవం కూడా ఉంది. మిషను, సువార్తీకరణ, సంఘాభివృద్ధి పట్ల ఆయనకున్న దృఢ చిత్తం, సంఘ అనుబంధ సేవా సంస్థలలో ఆయనకున్న అనుభవీయ నాయకత్వ లక్షణాలు, ఆయన తీసుకున్న ఈ సరికొత్త బాధ్యతలలో డయోసెస్‌ను నేషనల్ మిషన్ ఆఫ్ చర్చిలను మరింతగా బలోపేతం చేయగలదని ఆశిస్తున్నాం.

సంఘ, మిషన్, డయోసెస్ మరియు అనుబంధ సేవ పరిచర్య కార్యక్రమాలన్నిటిలో వారికున్న అపార అనుభవం మరింత ఫలభరతమైన ఆశీర్వాదాలు తీసుకురాగలదని కాంక్షిస్తూ, ఎఫ్ఎంబిపి కుటుంబం ఆయనకు శుభాభినందనలు తెలియజేస్తోంది.

# అంచున ఉన్న భారతదేశ యువతరం

## ప్రార్థన & ఆచరణలకై పిలుపు

**రెవ.గాడ్విన్ కిరుబాకరన్**
**మిషనరీ, జార్ఖండ్**
**శ్రీ. అసిర్ డానియల్,**
**యువజన నాయకులు, రెడ్ హిల్స్**


స్వామి వివేకానందుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ యువజన దినోత్సవం ఈ సంవత్సరం 2026 జనవరి 12 తారీఖున ఉండబోతుంది. ఆరోజు మొదలుకొని ఆ తదుపరి వారమంతా జాతీయ యువజన వారోత్సవంగా పేరు పొందింది.

యువజన ఉద్యమంగా ప్రారంభమైన ఎఫ్ఎంపిబి సైతం, భారతదేశ యువతరం కోసం దేవుని వేడు కోవాలనే బాధ్యతను, భవిష్యత్ తరాభివృద్ధి, తద్వారా ద్వితీయ నాయకత్వాన్ని వృద్ధి చేయాలని, మిషనరీలను, ప్రార్థన నాయకులను, స్కాన్ నాయకులను తయారు చేయాలనే లక్ష్యాన్ని బాధ్యతగా కలిగి ఉంది. ఈ మధ్యనే నిర్వహించిన ఇవాంజలికల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా వారి సర్వేక్షణ ప్రకారం, క్రీస్తును అనుసరించడంలో యువతపై సామాజిక కార్యక్రమాలు, బోధనలు, స్నేహితులు, సాంఘిక మాధ్యమాల కంటే వారి క్రైస్తవ తల్లిదండ్రుల ప్రభావమే ఎంతో ఘనంగా ఉందని తేటతెల్లమైంది.

ప్రపంచ గణాంకాల ప్రకారం ప్రపంచం వ్యాప్తంగా 35 సంవత్సరాల కంటే క్రింద ఉన్న జనాభాలో 65% కంటే ఎక్కువ శాతం మంది మన భారతదేశంలో ఉన్నారు. అయినప్పటికీ నిరుద్యోగం, ప్రతిభతో సంబంధంలేని తక్కువ స్థాయి ఉద్యోగాలు, ధరల పెరుగుదల, మద్యపాన, మాదకద్రవ్య, డిజిటల్ తెరల బానిసత్వాలు, మానసిక అనారోగ్యం, ఆత్మహత్యా దృక్పథాలు, ఊబకాయం వంటి అనేక సమస్యల్ని మన దేశ యవ్వనస్తులు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. వేగంగా మారిపోతున్న సామాజిక ఆర్థిక వ్యత్యాసాలు, అందుకోలేని శాస్త్ర సాంకేతికతా మార్పులు, సరికొత్త జీవనశైలిలులతో పట్టణ ప్రాంత యువత అసమానతులకు గురవుతున్నారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని యువత, పరిమిత లేక అందుబాటులో లేని వివిధ వనరులు, ఆరోగ్య రక్షణాలేమి, విద్య ఉపాధి లేమి వంటి అనేక సమస్యలతో తల్లడిల్లుతున్నారు.

ఇది ఇలా ఉంటే, భారతదేశంలో 15-29 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న గ్రామీణ యువత ఏ ఉపాధీ లేక, మెరుగైన జీవితాల కోసం పట్టణాలకు తరలిపోతుండగా, గ్రామస్థాయి వ్యవసాయ పనులకు అవసరమైన వారి సంఖ్య గ్రామాలలో తగ్గిపోతూ ఉంది. మరొకవైపు, పట్టణాలలో ఉపాధికై వస్తున్న వారి సంఖ్య పెరుగుతూ ఉండగా, జీవనోపాధి అవకాశాలు, జీతాలు తగ్గిపోతున్నాయి. భారతదేశంలో ఉన్న 15-34 సంవత్సరాల వయసున్న వారిలో 36% మందికి జీవనోపాధి కలిగి ఉండటమే అతి గొప్ప సమస్యగా మారిపోయింది. 2025 ఏప్రిల్ ప్రసార మాధ్యమాల గణాంకాల ప్రకారం 2024వ సంవత్సరంలో ఐఐటి బాంబే పట్టభద్రులలో 36% మంది నిరుద్యోగులుగానే మిగిలిపోయారు. తద్వారా భారతదేశంలో 80 % మంది యువతీ యువకులు నైపుణ్యానికి తగని ఉద్యోగాలు చేస్తూ అసమానతలకు గురవుతున్నారు.

10-17 సంవత్సరాల వయసున్న వారిలో మద్యపానం, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినిమయం 1.58 లక్షలకు చేరింది. యూట్యూబ్, వాట్సాప్ వంటి తెరా మాధ్యమాలకు అత్యధిక సమయం కేటాయించడం వలన, అవి మానసిక భావోద్వేగ జబ్బులను పెంచుతూ సంబంధబాంధవ్యాలను తెగనరుకుతున్నాయి మరియు బద్ధకాన్ని కోపద్రిక్తతలను పెంచుతున్నాయి.



మానసికారోగ్య పతనం: ఇది 18- 24 సంవత్సరాల మధ్య ఉన్న వారిలో 50% గా ఉంది. 30 సంవత్సరాల కింద వయస్సున్న వారిలో 40 % మందిలో ఆత్మహత్య సదృశ్య ఛాయలు కనబడుతున్నాయి. పట్టణ ప్రాంతాలలో నెలకొని ఉన్న అనారోగ్యకర ఆహార అలవాట్లు, ఏమాత్రం కదలనవసరం లేని ఉద్యోగ వ్యాపక జీవన శైలిలు ఊబకాయానికి దారి తీస్తున్నాయి.

## యవ్వన భారతదేశస్థులకైన ప్రార్థనాంశాలు

### నిరుద్యోగం మరియు అసమాన ఉద్యోగ అవకాశాలు

1. దేవుడు భారతదేశ యువతకు అర్థవంతమైన ఉద్యోగాలను ఇస్తూ, వారికి తగిన గౌరవప్రదమైన జీవనోపాధి మార్గాల వృద్ధిని అనుగ్రహించునట్లు (ప్రసంగి 3: 13). 2) దేవుడు, స్థానిక- గ్రామీణ వృత్తి నిపుణులు, పారిశ్రామికులకూ సరికొత్త రూపకల్పనా జ్ఞానాన్ని అనుగ్రహించునట్లు, తద్వారా భారత దేశ ఆర్థిక వ్యవస్థ ఆశీర్వదించబడునట్లు.

3) భారతదేశ స్త్రీ సమాజంలో ఉన్న తీవ్ర అసమానతల కారణంగా సరైన-తగిన ఉద్యోగాలు పొందలేకపోతున్న స్త్రీ సమాజం. వారికి ఎదురౌతున్న అడ్డంకులు, లింగ భేదాలు తొలగిపోవుటకై వేడుకొనండి.

### మాదకద్రవ్య - మత్తుపదార్థాల వ్యసనం

4) మద్యపాన, మాదకద్రవ్య, విషపదార్థాల వలలో చిక్కుకున్న వారందరి విమోచన కొరకు (యోహాను 8:36).

5) ఇటువంటి వారందరికీ కుటుంబాలు, సంఘాలు, సమాజాలు ఆశ్రయపురాలుగా స్వస్థతా నిలయాలుగా ఉండునట్లు .

6) చిన్న వయస్సులోనే మద్యపాన, మాదకద్రవ్య వ్యసనాలకు ఆకర్షితులవుతున్న చిన్నారులు, కిషోర ప్రాయుల కాపుదల కొరకు

### సామాజిక మాధ్యమాలు - తాకే తెరల వ్యసనం

యవ్వనస్థులు, అందుబాటులో ఉన్న శాస్త్ర సాంకేతికతా వనరులకు బానిసలుకాక వాటిని యుక్తితో వినియోగించుకొనుటకు. 8) ఒంటరితనం, విరిగిపోయిన మనస్సులతో నిండిన విపరీత భావజాలాలను అధిగమిస్తూ- ప్రజలందరూ కుటుంబ, స్నేహితుల బంధాలను పునరుద్ధరించుకొనుటకు.

### మానసిక - భావావేశ ఆరోగ్యం

12) నిరాశ, నిస్పృహలను కలిగిస్తున్న ఆత్మల ప్రబోధాల నుండి యువత విమోచింపబడుటకు (కీర్తనలు 34:18)

13) యవ్వనస్థుల ఆత్మహత్యల కారణంగా కుటుంబాలలో, సమాజాలలో నెలకొన్న అశాంతి తొలగిపోవుటకు.

14) కోటా వంటి మహా నగరాలలో విద్యా అవకాశాల పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న యువతలో ఉన్న ఒత్తిడి తొలగిపోవుటకు మరియు వారు ఒత్తిడిని ఎదుర్కోవడానికి అవసరమైన సూచన ,సలహా సంప్రదింపుల కార్యక్రమాలు నిర్వహించబడుటకు

### ఊబకాయం మరియు జీవనశైలి సవాళ్లు

15) యవ్వనస్థులందరూ ఆహార, జీవన శైలి సంబంధిత క్రమశిక్షణను కలిగి ఉండుటకు (1 కొరింథీ 34:18).
16) యవ్వనస్థులందరూ అనారోగ్యకర ఆహార, ద్రవ అలవాట్లను విడిచి, తమ శరీరాలు పరిశుద్ధాత్మ దేవునికి ఆలయాలు అని గ్రహించే వివేచనను దేవుడు అనుగ్రహించునట్లు.


We are HIRING

**MEDIA PERSONNEL**

**Requirements**:
Proficient in handling cameras
Working knowledge of Final Cut Pro (FCP), Adobe Premiere Pro, and After Effects

**GRAPHIC DESIGNER**

**Requirements:**
Well versed in Adobe Photoshop, InDesign, and CorelDRAW

**Location:** Ambattur, Chennai
**Type:** Full-time
**Experience:** Minimum 5 years
**Eligibility:** Born-again Christian

**How to Apply:** Kindly send your resume to:
communication@fmpb.org, media@fmpb.org
Contact: **98419 73020**

ప్రభువైన యేసూ, మా భారతదేశ యువతని మీ పాదాల వద్ద ఎత్తిపట్టుకుంటున్నాం. ఇప్పుడు మేము చెప్పుకున్నవన్నీ గణాంకాలు కావు. అవి – మీ ఉద్దేశ్యాలను, మీ లక్ష్యాలను, మీ దైవిక శక్తి సామర్థ్యాలను నెరవేర్చుకోవడానికి సృష్టించబడిన మీ ప్రియ బిడ్డలు. వీరందరినీ కట్టి ఉంచిన- వ్యసనాలు, బానిసత్వాలు, నిరుద్యోగం, నిరాశా నిస్పృహలు, అనారోగ్యకర జీవితాలనే సంకెళ్లు వెంటనే తెంచివేయండి. వీరిని మీ నిరీక్షణ విజ్ఞాన శక్తులతో నింపండి. విద్య, వృత్తి, చక్కటి కుటుంబాలతో మిమ్మల్ని మహిమపరిచే తరంగా వీరిని లేవనెత్తండి. మా భారతదేశ యువత, ప్రపంచ దేశాలకు వెలుగుగాను తమ జీవితంలోని ప్రతి విభాగంలోనూ క్రీస్తు ప్రేమాసత్యాలను కలిగి, వెదజల్లే ప్రజగానూ మార్చండి. ఆమెన్!


## Acknowledgement / Source

◆ Survey of youth issues among Christian young people, by clfa youth movement, endorsed by EFI ◆ https://share.google/Azlx18voryF9OAKhV


# సైన్స్ ఎగ్జిబిషన్

## సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఝూవ్డ





దేవుని మహాకృపను బట్టి విద్యార్థులలో శాస్త్ర సాంకేతికతా నైపుణ్యాలను, తృష్ణను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో 25.11.2025 న మన పాఠశాల యందు సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌కు ఝూవ్డా సిఎన్ఐ చర్చి పాస్టర్ రెవ. గౌతం మాలా గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొనగా, పూర్వ విద్యార్థులు విశ్రాంత సైన్స్ టీచర్ శ్రీమతి ఎం. మాలరూబెన్ గార్లు విచ్చేసి అందరినీ ప్రోత్సహించారు. శ్రీ డేవిడ్ సార్ గారు న్యాయనిర్ణీతగా వ్యవహరించారు. విచ్చేసిన ముఖ్య అతిథులు, న్యాయ నిర్ణేతలు ఆయా విభాగాలలో పాల్గొన్న విద్యార్థులతో పరస్పర సంభాషణలు గావిస్తూ, అనేక శాస్త్ర సాంకేతికత అంశాల గురించి ప్రశ్నలు సంధిస్తూ,తమ విలువైన సూచనలు, సలహాలను అందజేశారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు, బృందాలుగా పరిశోధిస్తూ తమ తమ ప్రాజెక్టులను అందరి యెదుట వేడుకగా ప్రదర్శించారు. ఆయా విద్యార్థులకు ఉన్న సృజనాత్మకత, కఠోర దీక్ష, శాస్త్ర సాంకేతికతల పట్ల వారికి ఉన్నపట్టు, వారు సమర్పించిన మోడళ్ల ద్వారా అందరికీ తెలియవచ్చింది. ఈ విద్యార్థులు ప్రదర్శించిన మోడళ్ల కూర్పు- సమకూర్పులలో ఉపాధ్యాయుల ప్రయాస- సహాయ సహకారాలూ దాగి ఉన్నాయి. ఈ ఎగ్జిబిషన్‌కు విచ్చేసిన చుట్టుపక్కల ప్రాంతాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మన చిన్నారుల ప్రతిభాపాటవాలను చూసి అబ్బురపడ్డారు. మన విద్యార్థుల తెగువ, ఉత్తర ప్రత్యుత్తర మెలకువలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి. ఈ ఎగ్జిబిషన్ చూడడానికి విచ్చేసిన వారందరూ, మన విద్యార్థుల ఆచరణీయ ప్రతిభా పాటవాలు పట్ల సానుకూల వైఖరిని స్పష్టపరిచారు. మొత్తంగా, సృజనాత్మక, ప్రేరణాత్మక వేదికగా నిలిచిన ఈ సైన్స్ ఎగ్జిబిషన్ మన విద్యార్థులలోని విలక్షణ ప్రతిభ పాటవాలకు, శాస్త్ర సాంకేతిక అవగాహనలకు గీటురాయిగా నిలిచి విజయవంతమైంది.

– **ప్రిన్సిపాల్ శ్రీ.హరిబాబు**, సెయింట్ థామస్ ఇంగ్లీష్ ఉన్నత పాఠశాల జావుడ




*పుట్టిన రోజు*

కొంక గిరిబాబు, గిన్‌స్పాం, మీనుగ అదెప్ప మాథ్యూ
శ్రీమతి సరిత పాల్ చౌదరి రాజేష్, హెబెల్ హెబ్రోమ్

# జమ్మూ

## ఆర్.ఎస్. పురా, సాంబా & జమ్మూ

### సుర్కర్ రమేష్‌బాయి & గవిత్ సునీతాబెన్, బిద్యుత్ కుమార్ సింగ్ & సుచిత్ర లిమ్మా

రాజి మరియు ఆమె కుటుంబం చర్చి ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరవుతున్నందుకు మరియు యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచిన వ్యక్తులను బట్టి. మొదటిసారిగా సువార్తను విన్నవారిని బట్టి. మూత్రపిండాల వ్యాధి నుండి గూడురాని స్వస్థతను అనుభవించింది మరియు నేహా దేవి దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందింది.

రెడియా, పొంగ్వాల్, విజయ్‌పూర్, కులియాన్, సుంగ్వాలి మరియు అక్నూర్‌లలో వ్యతిరేక పరిస్థితులు సమసిపోయి ఆరాధన సేవలు పూర్తిగా పునరుద్ధరించబడాలని. కమలేష్ దేవి, సోనియా దేవి మరియు అంకిత్ కుమార్‌లు దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాలని. అనేక సంవత్సరాలుగా పిల్లల కొరకు నిరీక్షిస్తున్న నిషా మరియు సునీతా దేవి పిల్లలతో ఆశీర్వదించబడాలని. పరిచర్యకు ఉన్న వ్యతిరేకతలు తొలగిపోవునట్లు మరియు ఆర్‌ఎస్ పురా మరియు జమ్మూలో సువార్త పరిచర్య కొరకు. అనేకులు ప్రభువును విశ్వసించునట్లు ద్వారాలు తెరువబడునట్లు.

## రాంనగర్

### జాన్ ఎజంగ్ లిబెని జామీ

కన్న, కొరారి, లత్నా మరియు కనాల గ్రామాలలో సువార్త మొదటిసారిగా సుఆర్త పంచుకోబడింది. మూడు గ్రామాలలో జరిగిన ఫాలోఅప్ పరిచర్యను బట్టి. సమీర్ మరియు మహాషా ప్రజా సమూహాలలో కొత్త పరిచయాలను బట్టి.

నిరాశతో పోరాడుతున్న రాజేంద్ర ప్రభువు నుండి పూర్తి స్వస్థత మరియు శాంతిని అనుభవించాలని. అనిత కుటుంబం తమ చుట్టూ ఉన్న సామాజిక ఒత్తిళ్లను అధిగమించి, క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ప్రకటించాలని. తప్పల్ గ్రామంలో క్రైస్తవులపై వ్యతిరేకత ఆగిపోవాలని మరియు రాంనగర్‌లో ఆరాధన సేవను ప్రారంభించడానికి ప్రభువు తగిన స్థలాన్ని మరియు అంకితభావంతో పరిచర్య చేయునట్లు అనేకుల బలపరచి నడిపించునట్లు. తద్వారా చాలామంది ప్రభువు సువార్త అంగీకరించునట్లు.




### పుట్టిన రోజు

శ్రీమతి మహలె యెమెన్‌బెన్ భాంగ్‌సింగ్, మున్నా మొహిందియర్, రౌత్ సుభాష్‌భాయ్ లహ్నుభాయ్

## బషోలీ

### అరుణ్ ఘంటా & రేణు ఘంటా

వ్యక్తిగత సువార్త ప్రచారం మరియు బహిరంగ పరిచర్య ద్వారా సువార్త అనేకమందికి ప్రకటించబడింది. రవీందర్ మానసిక అనారోగ్యం మరియు మూర్ఛ నుండి స్వస్థత పొందాడు. సువార్త బృందం సభ్యులు పరిచర్య చేస్తున్నప్పుడు ప్రభువు రక్షణ వారిపై ఉంది, వారిని హింసించేవారి చేతుల నుండి సురక్షితంగా ఉంచుతున్నందుకు. వసోలిలో ఉన్న వ్యతిరేకత ఆగిపోవాలని. వ్యతిరేకత కారణంగా నిలిపివేయబడిన పిలైయిల్‌లో ఆరాధన సేవ తిరిగి ప్రారంభించబడాలని. మన విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా మరియు దృఢంగా ఉండటానికి.

## ధర్

### లుంజలాల్ సాంగ్‌థాట్ & మేరీ నెంగ్నేకిమ్

ధన్సింగ్ సువార్తకు అనుకూలంగా స్పందిస్తున్నాడు మరియు ఇట్రెడీ ప్రాంతంలో ఇటీవల ప్రారంభించబడిన ఆదివారం ఆరాధన సేవలో చాలామంది ఆసక్తిగా పాల్గొంటున్నారు. పక్షవాతానికి గురైన బిమల్ ప్రకాష్ నిరంతర ప్రార్థనల ద్వారా ఇప్పుడు నడవగలుగుతున్నాడు, సువార్తను ఆసక్తిగా విన్న మక్కన్‌సింగ్ మరియు దేశ్‌రాజ్ కుటుంబాలు యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచునట్లు. బాబర్, థాట్వాన్, కాట్, మట్టి, కాడి, దునేరా మరియు రాణిపూర్ గ్రామాలలో మన మిషనరీలు ప్రవేశించి సువార్తను ప్రకటించడానికి గ్రామ పెద్దలు అనుమతి ఇచ్చునట్లు. మన విశ్వాసి రవి తన విశ్వాసం కోసం వ్యతిరేకత ఉన్నప్పటికీ ధైర్యంగా నిలబడాలని.

## వారు మరణాన్ని జయించారు

జార్ఖండ్‌లోని హాన్స్దిహా మిషన్ ఫీల్డ్‌లోని లూసియా చర్చి పెద్దయైన హాప్నా మరాండి దాదాపు ఒక సంవత్సరం నుండి నిరంతర అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత నెలలో, వైద్య చికిత్స అందించినప్పటికీ అతని పరిస్థితి మరింత దిగజారగా వైద్యులు ఆశను కోల్పోయారు. ఒక అసిస్టెంట్ డాక్టర్ అతను చనిపోతున్నట్లు కుటుంబానికి తెలియజేసి, అతన్ని ఇంటికి తీసుకెళ్లమని సలహా ఇచ్చి, రూ.10,000 డిమాండ్ చేశారు. హాప్నా గారి భార్య వద్ద రూ. 4,000 మాత్రమే ఉన్నాయి. గ్రామస్తులు అతని కుటుంబాన్ని ఎగతాళి చేశారు, అతను ఇకపై చర్చి సేవలను నిర్వహించడు అని అన్నారు. ఈ నిరాశాజనకమైన పరిస్థితిలో మా మిషనరీ రెండు రోజులు కుటుంబంతో కలిసి ఉపవాసం ఉండి ప్రార్థించాడు. దేవుడు వారి ప్రార్థనలు విని హాప్నా మరాండిని అద్భుతంగా స్వస్థపరిచాడు. ఈ రోజు, అతను మళ్ళీ మునుపటిలాగే గొప్ప ఉత్సాహంతో చర్చి సేవలను నిర్వహిస్తున్నాడు. హల్లెలూయా! "నేను మరణచ్ఛాయల గుండా నడిచినప్పటికీ, నేను ఏ కీడుకూ భయపడను, ఎందుకంటే నువ్వు నాతో ఉన్నావు."

**3 జనవరి**
**శనివారం**

# హిమాచల్ ప్రదేశ్

## థానేధర్

### జెబర్సన్ బి & గాయత్రి

40 మందికి పైగా యువకులు యువ శిబిరానికి హాజరై ఆశీర్వదించబడ్డారు. చాలామంది విశ్వాసుల శిబిరంలో ఆసక్తిగా పాల్గొన్నారు మరియు ఒక వ్యక్తి యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా బహిరంగంగా అంగీకరించాడు. పరిచర్య నుండి తిరిగి వస్తున్నప్పుడు ఎదుర్కొన్న చిరుతపులి నుండి ప్రభువు మిషనరీలను రక్షించాడు మరియు ఆయన మన విశ్వాసులను మరియు మిషనరీలను తీవ్రమైన చలి నుండి సురక్షితంగా ఉంచాడు.

ఈ మిషన్ ఫీల్డ్ నుండి 20 కి.మీ. దూరంలో ఉన్న హుట్టు కొండను సందర్శించే పర్యాటకులకు అందజేయబడుతున్న కరపత్రాల కోసం, వాటిని చదివేవారు ప్రభువును అంగీకరించునట్లు దానవెూలగట్ మరియు కనేటి గ్రామాలలో త్వరలో ఆరాధన సేవలు ఏర్పాటు చేయబడేలా. తన తల్లిని కోల్పోయిన సంజయ్ కుటుంబానికి మరియు క్యాన్సర్‌తో పోరాడుతూ మరణించిన అంజు కుటుంబానికి ఓదార్పు కొరకు.

## రెకాంగ్‌పియో

### శంకర్ ఎ & దుర్గా దేవి రూత్ మేరీ

ఒకప్పుడు మద్యపాన వ్యసనానికి బానిసైన మారి ష్మాన్ దాని నుండి విడుదల పొందాడు. నిరంతర తలనొప్పి మరియు జ్వరం నుండి నిర్మల ప్రార్థన ద్వారా స్వస్థతను అనుభవించింది. రాజ్ మరియు సీత కుటుంబాలు ఇప్పుడు ఆరాధన సేవలకు ఆనందంగా హాజరవుతూ ప్రభువు సన్నిధిలో ఆనందంగా ఉన్నారు.

కాలి మడమ బెణకడం వలన తీవ్ర నొప్పితో బాధపడుతున్న రాంప్రియ స్వస్థత కొరకు. ఐదు లక్షల రుణం తీసుకొని అనేక సంవత్సరాల నుండి తిరిగి చెల్లించలేకపోవడం వలన ఇప్పుడు ఆ మొత్తం నలభై లక్షలకు పెరిగి చట్టపరమైన కేసును ఎదుర్కొంటున్న చంద్రమోహన్ ఈ క్లిష్ట పరిస్థితిలో ప్రభువు అతని తన జ్ఞానంతో పరిష్కారం చూపాలని ప్రార్థించండి.

## అద్భుతాలు చేయు దేవుడు

మహారాష్ట్రలోని ఇగత్‌పురి మిషన్ ఫీల్డ్‌లోని తలేగావ్ గ్రామానికి చెందిన విశ్వాసి అనిత తన చిన్న కుమార్తె నిశ్చితార్థ వేడుకను ఏర్పాటు చేసింది. 250 మంది అతిథులకు ఆహారం సిద్ధం చేయబడింది, కానీ వేడుకకు దాదాపు 500 మంది వచ్చారు. గందరగోళం మరియు ఆందోళనతో అనిత వండిన బియ్యాన్ని ఒక పిడికెడు తీసుకొని, దానిని ఆకాశం వైపు ఎత్తి, “దేవా, దయచేసి ఈ ఆహారాన్ని దీవించు” అని ప్రార్థించింది. అద్భుతాల దేవుడు దయతో ఆహారాన్ని దీవించాడు, తద్వారా అందరూ తిని సంతృప్తి చెందారు. హల్లెలూయా! ఐదు రొట్టెలు మరియు రెండు చేపలతో ఐదు వేల మందికి ఆహారం పెట్టిన అదే దేవుడు నేటికీ సజీవంగా ఉన్నాడు మరియు పనిలో ఉన్నాడు!




***పుట్టిన రోజు***

శ్రీమతి ఐవి మార్గరెట్ నికోల్సన్, పాన్‌సాన్‌చిన్,
శ్రీమతి భాగ్యం కొర్నేలియు, లాల్ కిషోర్ ముర్ము

## ఝియోరి

### జాంఖోంగం హోయ్‌కిప్ ఎల్ & ఐరీన్ లెట్టెన్‌ముంగ్ హోయ్‌కిప్

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవికి వైద్య చికిత్స ద్వారా స్వస్థత లభించింది. శాంత దేవుని శక్తి ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందింది. 36 గ్రామాలలో రాత్రి సమావేశాలు ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించబడ్డాయి. ఒకరు యేసుక్రీస్తును తన రక్షకుడిగా అంగీకరించారు.

అమృత గుండె జబ్బు నుండి పూర్తిగా స్వస్థత పొందాలని. మెదడులోని రక్త నాళాలలో వాపుతో బాధపడుతున్న శాంతకు ప్రభువు నుండి అద్భుతమైన స్పర్శ లభించాలని. హీరాలాలా సోదరుడికి శస్త్రచికిత్స చేయుడానికి ఆర్థిక అవసరతల కొరకు. నిరాశతో బాధపడుతున్న మీనా కుమారి ప్రభువులో స్వస్థత, శాంతి మరి యు పునరుద్ధరణ పొందాలని.

## రోహ్రు & నెర్వా

### ఇమ్మాన్యుయేల్ ఎస్ & సంగీత జెసింత

నిషా, కల్పన మరియు ఆకాన్ష ప్రార్థన ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. డియుని ప్రాంతంలో చర్చి నిర్మాణం కోసం ఒక స్వచ్ఛంద కార్మికుడు తన సొంత భూమిని త్యాగపూర్వకంగా విరాళంగా ఇచ్చాడు. నాలుగు గ్రామాలలో సువార్త ధైర్యంగా ప్రకటించబడింది. చేతిలో పగులుతో బాధపడుతున్న మన మిషనరీ స్వస్థత పొందాడు. మన చర్చి యువత సువారర్త పరిచర్యలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

రేఖ, పూజ, పూనం మరియు కేస్ట దుష్టశక్తుల నుండి విముక్తి పొందాలని. మనోటి గ్రామంలో ఆరాధన సమూహాలను ప్రారంభించడానికి మా మిషనరీలు తీసుకున్న ప్రయత్నాలు శాశ్వత ఫలాలను ఇవ్వాలని. రోహ్రు మరియు నెర్వా ఫీల్డ్ విశ్వాసులు ఆదివారం ఆరాధనలో నమ్మకంగా మరియు ఆసక్తిగా పాల్గొనాలని. మూర్ఛ నుండి రంజు మరియు మైగ్రేన్ నుండి మనీషా స్వస్థత పొందాలని. బరాను గ్రామంలోని విశ్వాసులు హింసల మధ్య తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. మా స్థానిక సువార్తికుడు సికెందర్ కుటుంబానికి మరియు మా మిషనరీ ఇమ్మాన్యుయేల్ కుటుంబానికి ప్రభువు వారసత్వ బహుమతిని ప్రసాదించాలని ప్రార్థించండి.

**5**
**జనవరి**
సోమవారం

*పుట్టిన రోజు*

సురేష్ మాల్టో, శ్రీమతి ఇవాంజలిన్ శ్యాంరాజ్, లింగ్నైచోంగ్

## రాంపూర్

### డౌజాపావో గైట్ ఫ్లోరెన్స్ & లాంవుంగ్

విశ్వాసులు రెండు చోట్ల జరిగిన ఉపవాస ప్రార్థనలలో ఆసక్తిగా పాల్గొని ప్రార్థించారు. తీవ్రమైన కాళ్ళ నొప్పి నుండి కలర్మణి ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. ఛాతీ నొప్పి నుండి అర్జున్, రేఖ మరియు సిమ్లా ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. మా కొత్త పరిచయస్తుడైన అమృత ప్రార్థన ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందింది. చర్చి నిర్వాహకులు తమకు అప్పగించిన పనిలో సంతోషంగా మరియు నమ్మకంగా పాల్గొంటున్నారు.

గత రెండు నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్న మాయాదేవికి పూర్తి స్వస్థత లభించాలని. అమృత, రేఖ మరియు సునీత యొక్క భర్తలు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. దురాత్మ ప్రభావం కారణంగా తనను తాను గాయపరచుకుంటున్న నక్స్ అనే చిన్న పిల్లవాడికి విముక్తి మరియు స్వస్థత కోసం. అవేరా మరియు కాషాబాత్ ప్రాంతాలలో చర్చిల నిర్మాణానికి ప్రభుత్వ అనుమతి మంజూరు చేయాలని.

# పంజాబ్

## బుధ్లాడ

### ప్రతాప్ రహంగ్ & రష్మి ప్రవ

అమిర్కార్, తుండియానా పుట్కర్ మరియు సోటియాన్ గ్రామాల ప్రజలు సువార్తను ఆసక్తిగా వింటున్నారు. మన విశ్వాసి వాలిన్ హర్‌ప్రీత్ సింగ్ భారత సైన్యంలో ఉద్యోగం సంపాదించాడు. సున్నారి దేవి ప్రార్థన ద్వారా దీర్ఘకాలిక నిద్రలేమి నుండి స్వస్థత పొందింది. వారి సమస్యలు పరిష్కరించబడినందున రోహిరాం కుటుంబంలో శాంతి నెలకొంది. రమేష్ కుమార్ కుటుంబం చికున్‌గున్యా నుండి స్వస్థత పొందింది.

రాబోయే సత్సంగ్ కార్యక్రమాలు అడ్డంకులు లేకుండా జరగాలని. చీకటిలో నివసించేవారు సజీవ ప్రభువు వెలుగును కనుగొనాలని. తల్వాడి, మునక్, బరోటా మరియు బుధ్లాడ విశ్వాసులు క్రీస్తులో ఆధ్యాత్మికంగా ఎదగాలని. కలాసింగ్ రక్త వాంతుల నుండి స్వస్థత పొందాలని. దిల్‌ప్రీత్ సింగ్ ఇండియన్ ఆర్మీ ప్రవేశ పరీక్షలలో జ్ఞానం మరియు విజయంతో ఆశీర్వదించబడాలని. మన స్థానిక సువార్తికుడు రాంసింగ్, స్వచ్ఛంద సేవకుడు సుధేప్రాణి మరియు జస్పాల్ సింగ్‌లను ప్రభువు శక్తివంతంగా ఉపయోగించుకోవాలని. చల్లని శీతాకాలంలో మన మిషనరీలు మరియు విశ్వాసుల రక్షణ కోసం.

**6**
**జనవరి**
మంగళవారం

*పుట్టిన రోజు*
జె.బి. జెన్సన్

## మాన్సా

### డెబ్రతో బిస్వాస్ & మన్నా సింగ్

రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది, కొన్ని కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాయి. మాన్సా గ్రామంలో రెండు రోజుల సమావేశం ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించబడింది, పదిహేను మంది విశ్వాసులు పరిచర్యకు తమను తాము అంకితం చేసుకున్నారు. నాలుగు కుటుంబాలు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చాయి. జస్ప్రీత్ సింగ్ దేవుని దయతో ప్రభుత్వ ఉద్యోగం పొందారు. గుండెపోటుకు గురైన విద్యా దేవి మరియు ఆమె భర్త రాజేంద్ర సింగ్ స్వస్థత పొందారు. రాబోయే పరిచర్య ప్రణాళికలు సజావుగా జరగాలని. షెర్కా షెడవాలా, లక్కీ వాలా, కామి వాలా, బిమ్రా, సేన మరియు మల్సింగ్ వాలా గ్రామాలలో సువార్తను ప్రకటించడానికి తలుపులు తెరవాలని. బోహా మరియు జీనిర్‌లలో సబ్-మిషన్ ఫీల్డ్‌ల స్థాపన విజయవంతం కావాలని. రాంసింగ్ ఊపిరాడకపోవడం నుండి, మన్‌ప్రీత్ కౌర్ మరియు ప్రదీప్ సింగ్ మధుమేహం నుండి, అమృత్ సింగ్ మరియు దరియా సింగ్ ప్రమాదంలో గాయపడటం నుండి స్వస్థత పొందాలని. బల్దేవ్ సింగ్ మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి పొందాలని.

## అహ్మాద్‌ఘర్ మండి

### కృపా రక్షణ & షకేనా

ప్రీతి మరియు గంగాదీప్ కుటుంబాలను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించునట్లు. మా మిషనరీ షకేనా విషపూరిత పాము కాటు నుండి రక్షించబడింది. ఒక కొత్త గ్రామంలో సువార్తను ప్రకటించగలిగాము. అహ్మాద్‌ఘర్ చర్చి కోసం కాంపౌండ్ వాల్‌ను పూర్తి చేయగలిగాము.

మా మిషనరీ కృపా రక్షణ ప్రమాదం కారణంగా గాయాల నుండి, అతని భార్య షకేనా చికున్‌గున్యాతో మరియు వారి కుమార్తె కీర్తన ముఖంపై తెల్లటి మచ్చల నుండి పూర్తి స్వస్థత పొందాలని ప్రార్థించండి.

**7**
**జనవరి**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
రామేశ్వర్ దయాల్ నిర్మల్

## మలౌట్ & ముక్త్సార్

### స్టీఫెన్ ఆర్ &శివకామి టి

రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. మా చర్చి యువకుడు మన్వీర్ తగిన జీవిత భాగస్వామిని పొందుకోగలిగాడు. గొంతులో కణితి కారణంగా మాటను కోల్పోయిన బోలాసింగ్ ప్రార్థనకు సమాధానంగా అద్భుతమైన స్వస్థతను పొందాడు. జస్ప్రీత్ కౌర్ ప్రార్థనల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందాడు.

వ్యతిరేకతల మధ్య కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా నిలబడటానికి. బిట్టు మరియు జీరా కుటుంబాల పునరుద్ధరణ కోసం. మన విశ్వాసులైన యువకులు సందీప్, సన్నీ, జాసి మరియు మన్ప్రీత్ తగిన ఉద్యోగం పొందడానికి. ప్రభువు పూర్తికాల పరిచర్య కోసం నిబద్ధత కలిగిన యువతను లేవనెత్తడానికి. వ్యతిరేకత కారణంగా ఆగిపోయిన కిటేబాగా గ్రామంలో ఆరాధన సేవ సజావుగా పునరుద్ధరించబడటానికి.

# ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్రాబెన్

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వ్యక్తులను బట్టి. వ్యక్తిగత శత్రుత్వం వలన మన విశ్వాసి తేజసింగ్ గుడిసెకు నిప్పు పెట్టినప్పటికీ ప్రభువు తన పిల్లలలకు ఎటుంటి హాని కలుగకుండా రక్షించాడు. జ్వరం మరియు కాలేయం వాపుతో బాధపడుతున్న మోహినా ప్రార్థనల ద్వారా దైవిక స్వస్థతను పొందాడు. తీవ్రమైన ప్రమాదానికి గురైన సునీల్, దేవుని దయతో రక్షించబడ్డాడు. దురాత్మ ప్రభావం నుండి నితమ్ ప్రార్థనల ద్వారా విముక్తి పొందాడు.

పన్నకేడ గ్రామంలోని చర్చి దేవుని చిత్తం ప్రకారం త్వరలో నిర్మించబడాలని. న్యుమోనియాతో బాధపడుతున్న మూడు నెలల శిశువు నీడిక్ పూర్తిగా కోలుకోవాలని. దేవుని సమయంలో సోనాల్‌కు తగిన జీవిత భాగస్వామిని కనుగొనాలని. రమేష్ సోబెన్ కడుపులో వ్యాధి నుండి స్వస్థత పొందాలని మరియు మాయా బెహన్ మరియు రామ్మోలి దేవుని దయతో వారి కంటి వ్యాధుల నుండి స్వస్థత పొందాలని.

## 8 జనవరి
గురువారం

## మల్ధన్‌చూర్

### శిశు పాల్ & అనిత

పుష్పాడ గ్రామంలో సువార్త ప్రకటించబడింది మరియు బగ్వంద్‌పూర్ గ్రామంలో సత్సంగ్ సమావేశం నిర్వహించబడింది. చర్చి యువత ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదుగుతున్నారు ప్రార్థన ద్వారా మన విశ్వాసి స్వాతి బిడ్డతో ఆశీర్వదించబడింది. మాలతి మరియు రాణా కౌర్ వారి కంటి వ్యాధుల నుండి కోలుకున్నారు.

అజయ్, గీత, ప్రతాప్ సింగ్, రాజ్ కౌర్ మరియు శారద యేసుక్రీస్తుపై విశ్వాసముంచునట్లు. బింధేర్ సింగ్, కాళిదాస్, శేఖర్ మరియు ధరంపాల్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. అజయ్ మరియు శారత దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాలని. ప్రభువు మన స్థానిక సువార్తికుడు సింధేర్ సింగ్‌ను తన పరిచర్యలో శక్తివంతంగా మరియు ఫలవంతంగా ఉపయోగించుకోవాలని.

# హర్యానా

## బర్వాలా

### మింటు కుటుం & సుబ్రా బాగ్

అనేక మంది యువ నాయకులు ఆధ్యాత్మిక సమావేశంలో పాల్గొన్నారు మరియు గొప్పగా ఆశీర్వదించబడ్డారు. గతంలో తన తల్లిదండ్రులకు అవిధేయుడిగా మరియు హానికరమైన స్నేహాలచే ప్రభావితమైన సంజయ్ కొరకు విశ్వాసులు తీవ్రంగా ప్రార్థించగా అతను ఇప్పుడు చర్చి సేవలకు క్రమం తప్పకుండా హాజరవుతున్నాడు మరియు తన తల్లిదండ్రులకు విధేయుడిగా మారాడు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న మమతకు దేవుని దయతో సురక్షితమైన ప్రసవం జరిగింది.

తీవ్రమైన గొంతు నొప్పితో బాధపడుతున్న మన విశ్వాసి మూర్తికి పూర్తి స్వస్థత లభించాలని. నీలం గుండె జబ్బు నుండి విముక్తి పొందాలని. మన విశ్వాసి సంతోష్ నిరాశ నుండి స్వస్థత పొందాలని మరియు అతని ఇద్దరు కుమారులు తమ తల్లితో తిరిగి కలిసి శాంతియుతంగా జీవించాలని.

## తోషం

### అజయ్ బర్డే & షైతుల్ గెహ్లోద్

అనేక మంది మహిళలు మహిళా సమావేశంలో పాల్గొని గొప్పగా ఆశీర్వదించబడ్డారు. విడిపోయిన అజయ్ కుటుంబం ప్రార్థనల ద్వారా రాజీపడి ఇప్పుడు ఐక్యతతో కలిసి జీవిస్తోంది. దురాత్మ ప్రభావం నుండి పూజ విముక్తి పొందింది. దేవుని మహిమ కోసం మహిళల ప్రార్థన సహవాసం నాలుగు వేర్వేరు ప్రదేశాలలో నిర్వహించబడింది.

సునీత కిడ్నీలో రాళ్ల నుండి స్వస్థత పొందాలని. మన చర్చి యువత తమ విశ్వాసంలో స్థిరంగా ఉండాలని. ముఖేష్, పూనం, కాంధ, సుమిత్ర, లక్ష్మి మరియు అక్కిల్ క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. తీవ్రమైన చలి నుండి మన విశ్వాసులు మరియు మిషనరీలపై ప్రభువు రక్షణ కోసం.

## 9 జనవరి
శుక్రవారం

# రాజస్థాన్

## ఖేర్వాడా & తిది

### దేబాసిష్ హెంబ్రోమ్ & షెఫాలీ హన్స్‌డా

బసంతి బెన్‌కు ప్రభువు సురక్షితమైన ప్రసవంను ఇచ్చాడు. తీవ్రమైన కడుపు నొప్పి నుండి జరేష్ బాయికి, నిరాశ నుండి శంకర్‌కు, టైఫాయిడ్ నుండి దీపికా బెన్‌కు మరియు మైగ్రేన్ నుండి షాము బెన్‌కు ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. మన విశ్వాసి నారాయణ్ బాయిని రోడ్డు ప్రమాదం నుండి దేవుడు అద్భుతంగా రక్షించాడు. వ్యతిరేకత మధ్య కూడా ఆదివారం ఆరాధన సేవ ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతుంది.

కడుపులో కణితి నుండి గుర్జీ బెన్ నయం స్వస్థత కొరకు. నోటిలో పుండు నుండి షాము బెన్ స్వస్థత కొరకు. అధిక రక్తస్రావం నుండి నాను బెన్ స్వస్థత కొరకు. కోజియా చర్చిని నడిపించడానికి నారాయణన్ మరియు అతని భార్య మమత ముందుకు రావాలని. మమతా బెన్ సురక్షిత ప్రసవం కొరకు. సోహన్ లాల్, దీపక్ మరియు శంకర్ లాల్ క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. ప్రణాళిక చేయబడిన అన్ని పరిచర్యలు అడ్డంకులు లేకుండా కొనసాగాలని. కోజియా, పాటియా మరియు బదునా గ్రామాలలో చర్చిల నిర్మాణానికి గ్రామ పెద్దల నుండి అవసరమైన అనుమతుల కోసం.

# ఢిల్లీ

## పట్పర్గంజ్

### జాన్ డేవిడ్సన్ సెల్వరాజ్ & ఎస్తేర్ జి

ముగ్గురు కొత్త పరిచయస్తులు చర్చి ఆరాధన సేవలకు హాజరవుతున్నారు. సారిక మరియు ఇమ్మాన్యుయేల్ వివాహ వేడుక దేవుని మహిమ కోసం నిర్వహించబడింది. షాలు దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు. చర్చి వార్షికోత్సవం ప్రభువు నామమహిమార్థం సజావుగా జరిగింది.

ఆశా, సందీప్ మరియు నిక్కీ తమ విశ్వాసంలో దృఢంగా ఎదగాలని. అల్వార్ చిల్డ్రన్స్ హోం త్వరలో తిరిగి తెరవబడాలని మరియు మన విశ్వాసుల పిల్లలు అంతరాయం లేకుండా తమ చదువులను కొనసాగించాలని. కళ్యాణ్‌పురి మరియు సజ్వాన్ నగర్ చర్చిల విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. వెల్వేజి తన విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగంగా ప్రకటించాలని మరియు అతని కుటుంబ సభ్యుల రక్షణ కోసం ప్రార్థించండి.

10
జనవరి
శనివారం

**పుట్టిన రోజు**

జాషువా చిన్నదురై. ఎస్., సంజీబ్ ఆనంద్,
పౌలస్ బర్జో, సెల్వం తవమణి,
శ్రీమతి హోఁయ్‌జం హిజం, జె. శాంతకుమార్

# ఉత్తర ప్రదేశ్

## సికంద్రా

### వసావ పచియాబాయి & సవితా బెన్

సునీత-యోగేష్ కుటుంబం వివాహమైన మూడు సంవత్సరాల తర్వాత ఒక బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. 25 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య నిర్వహించబడింది. దేవుని సహాయంతో మూడు ప్రదేశాలలో మహిళా సమావేశాలు మరియు నాలుగు చోట్ల బైబిలు అధ్యయన సమూహాలు జరిగాయి. మన విశ్వాసులైన సర్వాన్ కుమార్తె మరియు అమర్సంధ్ కుమార్తె దేవుని దయ ద్వారా తగిన జీవిత భాగస్వాములను కనుగొంటున్నారు. పూజ, మమత మరియు కుట్టి కుటుంబాలు రక్షించబడాలని. మక్ధోలి, కోజాపుల్ మరియు నినాక్రా గ్రామాలలో రాత్రి సమావేశాలు ప్రారంభించబడాలని. ధర్మేంద్ర సింగ్ మరియు అఖిలేష్ నీలం కుటుంబాలు నమ్మకమైన సాక్షులుగా జీవించాలని. జీవీర్ మరియు ఆదర్శ్ మూర్ఛ వ్యాధి నుండి స్వస్థత పొందాలని. శిక్షణా కార్యక్రమాలు మరియు సువార్త ప్రకటన పరిచర్య ఫలభరితంగా జరుగునట్లు.

## బర్ధానా

### రాజన్ ఎస్ & జెబమలర్ ఎస్

పొలంలో నిర్వహించిన మూడు రోజుల ఉపవాస ప్రార్థన సమావేశంలో ఆనందంగా పాల్గొన్న విశ్వాసులు. పొలంలో పనిచేస్తున్నప్పుడు విషసర్పం కాటుకు గురైన రాంపాల్, దేవుని దయతో సకాలంలో చికిత్స ద్వారా స్వస్థత పొందాడు. అర్జీవ్‌కు ప్రార్థన ద్వారా సురక్షితమైన ప్రసవం జరిగింది. గర్భాశయ సమస్యతో బాధపడుతున్న సోనన్ శస్త్రచికిత్స లేకుండానే స్వస్థత పొందింది. కుడి చేతి వైకల్యం ఉన్న యోగేష్ బాబు చికిత్స మరియు ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు. దేవి దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందింది.
పైసోలి మరియు మెహనా చర్చిలు తిరిగి తెరవబడి ఆరాధన సేవలు తిరిగి ప్రారంభించబడాలని. మా స్థానిక సువార్తికుడి కుమార్తె సంధ్యకు తగిన జీవిత భాగస్వామి కొరకు. మా స్థానిక సువార్తికుడు శ్యాంసుందర్ యొక్క చట్టపరమైన కేసు త్వరగా పరిష్కరించబడాలని. మనీషా మరియు మమత కుటుంబాలు పిల్లలతో దీవించబడాలని. సునీల్ మరియు దీక్ష దురాత్మ ప్రభావం నుండి విడుదల కొరకు. తన మొదటి కొడుకును కోల్పోయిన వర్ణత్‌కు దైవిక ఓదార్పు కోసం. శారద నిరాశ నుండి మరియు ఆర్తి ఛాతీ నొప్పి నుండి స్వస్థత కోసం ప్రార్థించండి.




*పుట్టిన రోజు*
శ్రీమతి జెయ హెలెన్ రోజ్ సెల్వకుమార్

## ఖైరంగంజ్

### స్టీఫెన్ హన్స్‌డా & సుబాసిని ముర్ము

న్యాయస్థానం కస్టడీలో ఉన్న ధరంవీర్ మరియు సర్వన్ సింగ్‌లకు బెయిల్ లభించింది. పింకి మరియు మహేశ్‌వీర్ కుమారుడి వివాహం మంచిగా జరిగింది. హింసల మధ్య పరిచర్య చేస్తున్న మన విశ్వాసులకు దయ గల రక్షణను బట్టి.

మన విశ్వాసి బహదూర్ మోకాలి నొప్పి నుండి మరియు శాంతి కాలేయ వ్యాధి నుండి స్వస్థత కోసం. బబ్లి మరియు అంజలి తగిన జీవిత భాగస్వాములను కనుగొనడానికి. రాబోయే ప్రణాళికాబద్ధమైన పరిచర్య విజయవంతంగా నిర్వహించడానికి. విశ్వాసులు పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు.

## ఘటంపూర్

### జాంగ్‌ఖోలున్ టౌతాంగ్ & థియాంచింగ్ హౌజెల్

వ్యతిరేకత ఉన్నప్పటికీ మన కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉన్నారు. రామ్‌సాగి మరియు సాజన్ వారి బంధువుల మధ్య సాక్ష్య జీవితాలను గడుపుతున్నారు. ఆయుష్, సాజన్, షిను మరియు శివదేవి వారి అనారోగ్యాల నుండి స్వస్థత పొందారు. జయదేవి దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందింది. విశ్వాసుల సహాయంతో ఘటంపూర్ చర్చి ప్రస్తుతం నిర్వహణ మరియు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి.

స్థానిక సువార్తికులు అశోక్ కుమార్ మరియు సురేంద్ర కుమార్ తమను పీడిస్తున్న సమస్యల నుండి విముక్తి పొందాలని. శ్రుష్టి, రాణి, కమలేష్ కుమారి మరియు సోరబ్ కుమార్ వారి వ్యాధులకు స్వస్థత పొందాలని. ఘటంపూర్ చర్చిలో మరమ్మతు పనులు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా పూర్తి కావాలని. మన మిషనరీ కుటుంబాన్ని ప్రభువు శక్తివంతంగా ఉపయోగించుకోవాలని ప్రార్థించండి.

## బస్తీ

### శ్రీనివాసన్ & షీబా

అధిక రక్తపోటుతో బాధపడుతున్న ఇందిరావతి చికిత్స మరియు ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. మన విశ్వాసి తండ్రి రాంరాజ్ చనిపోయే ముందు క్రీస్తును రక్షకుడుగా స్వీకరించారు. ప్రభువు సహాయంతో హింసల మధ్య దేవబార్ గ్రామంలో ఆరాధన సేవలు కొనసాగుతున్నాయి. బస్తీ చర్చిలో ఆరాధన సేవలను తిరిగి ప్రారంభించడానికి అనుమతి లభించింది.

గ్రామపెద్దగా పనిచేస్తున్న మన విశ్వాసి కుమారుడు విషనాథ్ సువార్త పరిచర్యకు సానుకూలంగా స్పందించునట్లు. కొత్త గ్రామాలలో పరిచర్యకు తలుపులు తెరవాలని. ఫాలోఅప్ పరిచర్య నిర్వహించబడే గ్రామాలలోని ప్రజలు తమ విశ్వాసంలో దృఢంగా మరియు స్థిరంగా ఉండటానికి. చర్చి భవనాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు ఫలవంతం కావాలని.

## 12 జనవరి
సోమవారం

*పుట్టిన రోజు*
లౌలిన్ భునియా

## భిలోర్
### లాల్ కిషోర్ ముర్ము & మార్తా సోరెన్

మన విశ్వాసి రేఖ తన వైవాహిక జీవితంలో చాలా సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఒక బిడ్డతో ఆశీర్వదించబడింది. సోనియాకు సురక్షితమైన ప్రసవం జరిగింది. మూడు రోజుల ఉపవాస ప్రార్థన సమావేశంలో చాలామంది ఆసక్తిగా పాల్గొని దేశం కోసం ప్రార్థించారు. చలి వాతావరణం కారణంగా కాలానుగుణ వ్యాధులతో బాధపడుతున్న మన విశ్వాసులకు స్వస్థత లభించింది.

రాబోయే ప్రణాళికాబద్ధమైన పరిచర్య సజావుగా జరగాలని. అనేక సంవత్సరాలుగా ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న బినోత్ వైద్య చికిత్స పొందినప్పటికీ ఉపశమనం పొందలేకపోతున్నందుకు ప్రభువు అతనిని స్వస్థపరచునట్లు. కడుపులో కణితితో బాధపడుతున్న రాజన్ శస్త్రచికిత్స అవసరం లేకుండా స్వస్థత పొందాలని. సుభాన్ దైవభక్తి గల క్రైస్తవ జీవిత భాగస్వామిని పొందుకోగలుగునట్లు.

## పోఖ్రాయాన్
### శాంతకుమార్ & జిన్సీ

ఒకరోజు పిల్లల రిట్రీట్ విజయవంతంగా నిర్వహించబడింది మరియు చాలామంది పూర్తి రోజు ఉపవాస ప్రార్థన సమావేశంలో పాల్గొన్నారు. నిరంతర ప్రయత్నం తర్వాత పోఖ్రాయన్ చర్చి పత్రాలు చివరకు మాకు అప్పగించబడ్డాయి. డే కేర్ సెంటర్‌లో పునరుద్ధరణ పనులు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా పూర్తయ్యాయి. నాలుగు సంవత్సరాల ప్రార్థనాపూర్వక నిరీక్షణ తర్వాత వికాష్-రాను కుటుంబం ఒక బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. నిర్వహించిన వైద్య శిబిరానికి చాలామంది హాజరై ఎంతో ప్రయోజనం పొందారు.

మాన్సా చర్చి కాంపౌండ్ వాల్ నిర్మాణం సంబంధిత అధికారుల నుండి ఆమోదం పొందాలని. మా చర్చి భూమిని ప్రభుత్వ అధికారులతో విజయవంతంగా నమోదు చేయాలనీ. మీనాపూర్ చర్చిలోని విశ్వాసులు ఆరాధన సేవలలో నమ్మకంగా మరియు క్రమం తప్పకుండా పాల్గొనాలని. బాకియావతి క్షయవ్యాధి నుండి మరియు శివాని నిరాశ నుండి పూర్తిగా స్వస్థత పొందాలని. సువార్తను వ్యతిరేకించే వారి నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న మా మిషనరీలు మరియు చర్చి నిర్మాణ పనులపై ప్రభువు నిరంతర రక్షణ కోసం.




*పుట్టిన రోజు*
షైలిన్ హన్స్‌డా

# మధ్యప్రదేశ్

## ఉదయనగర్

### ఆర్ విల్సన్ & రష్మిత పరిదా

బాలాసి గ్రామంలో పన్నెండు గంటల ఉపవాస ప్రార్థన విజయవంతంగా నిర్వహించబడింది, ఇమ్లిపురా గ్రామంలో చర్చి పెద్దల శిక్షణా సమావేశం జరిగింది. మన విశ్వాసి జెగ్రాం బాబా సాక్ష్యం చాలామంది క్రీస్తును అనుసరించడానికి ప్రేరేపిస్తోంది. ప్రభువు ఈ ఫీల్డ్‌లో శాంతికరమైన పరిస్థితులను ప్రసాదించాడు.

అంజుబాయి మరియు రాధా బెన్ దుష్టశక్తుల నుండి విముక్తి పొందాలని. మాయా బెన్ తీవ్రమైన గొంతు నొప్పి నుండి స్వస్థత పొందాలని. దేవుని దయ ద్వారా నిలిపివేయబడిన ఆరాధన సమూహాలు తిరిగి ప్రారంభించబడాలని. మన మిషనరీలు క్రీస్తులో ఫలాలను ఇవ్వడానికి చేసిన ప్రయత్నాలు ఫలించాలని. మన విశ్వాసులు 10 మందిపై మోపబడిన న్యాయపరమైన కేసులు త్వరగా మరియు అనుకూలమైన ముగింపుకు రావాలని ప్రార్థించండి.

# అస్సాం

## గోగముఖ్ & ధాఖువాకన

### డెన్సింగ్ ఆర్ & కవిత

కియాన్ జ్యోతి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన తర్వాత తన కాళ్ళ వాపు, కడుపు నొప్పి నుండి స్వస్థత పొందింది. ప్రార్థన సహవాసానికి హాజరైన రేణుమోనిని ప్రభువు మూత్రపిండాలు, నాడీ మరియు మానసికరుగ్మత నుండి స్వస్థత పొందింది. కుంబాంగ్ గ్రామంలో ఒక కొత్త ఆరాధన సమూహం స్థాపించబడింది. ప్రార్థనల ద్వారా గోసోప్ మిల్లి మానసిక వ్యాధి నుండి మరియు అంతుల్ కమాన్ కామెర్లు నుండి స్వస్థత పొందాడు. యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్న వ్యక్తులను బట్టి.

మంత్రవిద్య మరియు వివిధ వ్యాధులతో బాధపడుతున్న ఓరికండో కమాన్ కుటుంబం యొక్క విముక్తి కోసం. మానసిక అసమతుల్యతతో వీధుల్లో తిరుగుతున్న మిర్సిపోలాంగ్ స్వస్థత కోసం. ఉమోకంధ మిలిని దురాత్మ ప్రభావం నుండి విముక్తి కోసం. చర్చికి హాజరుకాకుండా నిరోధించే బీనా పెగు మరియు జీన్మని పెగు కుటుంబ సభ్యుల పశ్చాత్తాపం కోసం. గుంబాంగ్, సుమోని మెడో, బాలికం మరియు రెగోం సబ్రి గ్రామాలలో ఉన్న వ్యతిరేకత ఆగిపోవడానికి. దేవుని దయతో కాలేయ వ్యాధి నుండి దేబోస్వర్, మూత్రపిండాల వ్యాధి నుండి బిమ్జెగోం, మూర్ఛ నుండి అల్పో కమాన్ మరియు నిద్రలేమి నుండి ఉమేంద్ర మిల్లి స్వస్థత కోసం.

**14**
**జనవరి**
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
ఎస్. ఐజక్ ఎబెల్

# బీహార్

## రాణిగంజ్ & అరారియా

### ధర్మేంద్ర పర్రిచ్ఛా & మధుస్మిత పాణి

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి, విశ్వాసుల సహవాసంలో చేర్చబడిన వారిని బట్టి. ఆగకుండా ఏడుస్తున్న బేబీ రాహుల్‌ను చర్చికి తీసుకువచ్చి ప్రార్థించగా అతడు అద్భుతంగా ఏడుపు ఆపాడు, ఇప్పుడు ఆ కుటుంబం క్రమం తప్పకుండా చర్చికి హాజరవుతున్నారు. ప్రార్థన ద్వారా రిషిదేవ్ టుడు కణితి నుండి పూర్తి స్వస్థతను పొందాడు. నిరక్షరాస్యురాలైన కాజోల్ కుమారి ఆయన వాక్యం ద్వారా దేవుణ్ణి మహిమపరచాలని కోరుకుంటూ చాలా పట్టుదలతో బైబిల్ చదవడం శ్రద్ధగా నేర్చుకుంటోంది.

మన విశ్వాసులను తప్పుడు మరియు మతవిశ్వాశాల బోధనల నుండి రక్షించడానికి, సంజన్ దేవిని దురాత్మ ప్రభావం నుండి పూర్తిగా విముక్తి చేయడానికి. కొచామా గ్రామంలోని విశ్వాసులు ఆరాధన కోసం క్రమంగా సమావేశమవడానికి. రక్తవాంతులు చేసుకుంటున్న బబ్లూ రిషిదేవ్‌పై స్వస్థత కొరకు. శాంతన్ రిషిదేవ్ మరియు బిందు రిషిదేవ్ వారి భూ వివాదాలను పరిష్కరించుకోవడంలో దేవుని జ్ఞానం మరియు జోక్యం కోసం. అనరిదేవిని సుఖప్రసవం కొరకు. మాధేపుర, అరుల్ మరియు రంగుడక గ్రామాలలో చర్చిల నిర్మాణంలో దేవుని ఏర్పాటు మరియు మార్గదర్శకత్వం కోసం.

## మురళీగంజ్

### జాన్ ఎం (రిటైర్డ్) & సెలీనా జాయిస్

సంజయ్ పాస్వాన్ తన బియ్యం కర్మాగారం కోసం సొంతంగా పరికరాలు కొనుగోలు చేసుకోగలిగాడు. బీర్బల్ కుమార్ ప్రార్థన ద్వారా చర్మ వ్యాధి నుండి స్వస్థత పొందాడు. కొత్త పరిచయాలైన సంతోష్ రిషిదేవ్, పిలిష్పతి రిషిదేవ్ మరియు రవిత్ కుమార్‌ను బట్టి.

గత రెండు సంవత్సరాల క్రితం శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ మెదడు వ్యాధితో బాధపడుతున్న సునీదేవికి అద్భుత స్వస్థత చేకూరాలని. పంజాబ్‌కు ఉద్యోగం కోసం వలస వెళ్లి గత ఆరు నెలలుగా తన కుటుంబాన్ని సంప్రదించని అజయ్ రిషిదేవ్ రక్షణ మరియు సురక్షితంగా తిరిగి రావాలని. పరిమళ దేవి మరియు గోకిలా దేవి చర్చి సంబంధిత కార్యకలాపాలలో ఆసక్తిగా పాల్గొనాలని. కంజన్ దేవి భర్త రక్షణ పొందాలని. తన బిడ్డ వైకల్యాల కారణంగా విరిగిన హృదయంతో బిడ్డ భవిష్యత్తు గురించి భయపడుతున్న ద్రౌబది దేవుని మార్గాలలో బలాన్ని పొందాలని మరియు బిడ్డ స్వస్థత పొందాలని,

**15 జనవరి**
గురువారం

*పుట్టిన రోజు*
శ్రీమతి సుగంధి సాలొమోన్

## చతాపూర్

### పవార్ దినేష్‌బాయి భరుడే చిలాబాయి

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన కొద్దిమంది వ్యక్తులు. పూజా దేవి సుఖప్రసవంను బట్టి. రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. చలి కాలంలో ప్రబలంగా ఉన్న సాధారణ వ్యాధుల నుండి విశ్వాసులు మరియు మిషనరీలపై ప్రభువు రక్షణను బట్టి.

శరీరమంతా కురుపులతో బాధపడుతున్న కెందుల దేవి స్వస్థత పొందాలని, ఆరు సంవత్సరాల వివాహ జీవితంలో సంతానం కోసం ఎదురుచూస్తున్న రాధాదేవికి ప్రభువు దయ చూపాలని, శారీరకంగా మరియు మానసికంగా ప్రభావితమైన సుమేర్ కుమార్ కు పూర్తి స్వస్థత పొందాలని. గత నాలుగు నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతున్న రిషిదేవి, ప్రకాష్ కు స్వస్థత కలగాలని. రేణు కుమారి, సింపుల్ కుమారి మరియు నీరజ్ కుమార్ దేవుని చిత్తానికి అనుగుణంగా తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములను కనుగొనాలని.

## కాస్పా

### అనంతన్ ఎం & నిషా ఐ

జీని గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు క్రీస్తు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా విశ్వసించారు. దేవుని కృపతో 6 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య నిర్వహించబడింది. అనుకోకుండా నదిలో పడి స్పందించని స్థితిలోకి వెళ్ళిన మూడేళ్ల కుషి కుమారి కోసం విశ్వాసులు ప్రార్థించగా ప్రభువు ఆమెను బ్రతికించాడు. ఈ అద్భుతాన్ని చూసిన ఆమె తల్లిదండ్రులు విశ్వాసంతో ఇప్పుడు చర్చికి హాజరవుతున్నారు.

రాణా, ప్రతక్, రిహీ మరియు కాజల్ దేవి అభ్యున్నతి కోసం, వారు బలమైన, సాక్షాత్కార జీవితాల్లోకి నడిపించబడాలని. గుండె చికిత్స పొందిన అహియా దేవి పూర్తి స్వస్థత పొందాలని. రాజి కుమారులు వికరం కుమార్, విశాక్ కుమార్ మరియు అంకుష్ కుమార్ మరియు ఆమె సోదరుడు ప్రేమ్‌జిత్ రిషి విశ్వాసంలో ఎదుగునట్లు. ప్రీతి దేవి-సుమన్ రిషికి సంతానం కొరకు.

**16 జనవరి**
శుక్రవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి దెబొరా డి. రోజ్లిన్ అరుల్‌రాజ్

# జార్ఖండ్
## తీన్‌పహాడ్

### నెహెమ్యా & అనామికా పెగు

తప్పిపోయిన ఒక విశ్వాసి కుమారుడు కృష్ణ సింగ్ కోసం మేము ప్రార్థించినప్పుడు, మరుసటి రోజే పోలీసులు అతన్ని కనిపెట్టి సురక్షితంగా ఇంటికి తిరిగి తీసుకువచ్చారు. విశ్వాసుల భూముల ను మంచి పంటతో ప్రభువు ఆశీర్వదించాడు. సువార్త బృందం పొరుగు రాష్ట్రాన్ని సందర్శించి జీసస్ చిత్రాన్ని ప్రదర్శించడానికి కూడా ప్రభువు సహాయం చేశాడు.

మాంగు, ముండా, దశరథ్ తిర్కా మరియు హర్పాల్ కల్కోలను మాదకద్రవ్య వ్యసనం నుండి విముక్తి కోసం. ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేస్తున్న మన విశ్వాసులైన గోపాల్ డోపో, హరిరాం దిర్కే మరియు అలోక్ లక్రా విశ్వాసపాత్రంగా మరియు సాక్ష్యంతో నిండిన జీవితాలను గడపడానికి. సువార్త పరిచర్యను వ్యతిరేకించే రాహుల్ మించ్, కాలీ మించ్ మరియు తులసి డోబో పశ్చాత్తాపం కోసం మరియు అనిల్ ముండా తన బంధువుల ఇంటికి వారి సమస్యలను పరిష్కరించడానికి వారి ఇంటికి వెళ్ళిన తర్వాత ఎదుర్కొంటున్న ఇబ్బందుల నుండి విముక్తి కోసం.

## నగర్ అంటారి

### బిపిన్ బిహారీ ప్రదాన్ & ఝురానా పరిచా

మలేరియా మరియు టైఫాయిడ్‌తో బాధపడుతున్న మా చర్చి పెద్ద పుణ్య ప్రార్థన ద్వారా దైవిక స్వస్థత పొందాడు. ప్రణాళిక చేయబడిన అన్ని పరిచర్యలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరిగాయి. ప్రమాదంలో గాయపడి అపస్మారక స్థితిలో ఉన్న సందా దేవి కోసం చర్చి ప్రార్థించినప్పుడు, ప్రభువు ఆమె జీవితాన్ని పునరుద్ధరించాడు. పని కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన తులసిదామర్ గ్రామస్తులు కీటకాల కాటుకు గురై స్వస్థత కోసం ప్రార్థించినప్పుడు, ప్రభువు వారిని స్వస్థపరిచాడు మరియు వారు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చేలా చేశాడు.

సుసిత కాశి కుటుంబం పూర్తికాల పరిచర్యలోకి వెళ్లాలనే ఆమె నిబద్ధతను గౌరవించాలని, మా హోంలోని విద్యార్థులు - ఆర్యన్, దీపక్, అలోక్, రాకేష్, రంజిత్, కార్తీక్, విరాట్, శాంథియ మరియు శివన్ కాశి బాగా చదువుకోవాలని మరియు అల్కార్ మరియు తులసీదామర్‌లలో కొనసాగుతున్న చర్చి నిర్మాణ పనులు ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని.

**17 జనవరి**
శనివారం

## బడిటోల

### సుందర్ దుర్రై & మెల్బిన్ రెజిని

ప్రతి చర్చిలో వంట పండుగ ఆనందంగా జరుపుకున్నారు. మా డే కేర్ సెంటర్‌లో రెండు రోజుల ప్రత్యేక రిట్రీట్ నిర్వహించబడింది. గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మంజు ముర్ము కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు ఆమెను స్వస్థపరిచగా ఆమె తన వ్యక్తిగత రక్షకుడిగా ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించింది. చేతిలో తీవ్రమైన కాలిన గాయాలు తగిలి చికిత్స తర్వాత కూడా స్వస్థత పొందని మంగళ్ హన్స్‌డా కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు దైవిక స్వస్థతను అనుభవించింది. ప్రమాదం నుండి దావూద్ ముర్ము కుటుంబం అద్భుతంగా రక్షించబడింది.

గ్రామ పెద్దలు మరియు ఇంద్రజాలికులు రక్షణను అనుభవించడానికి, అనేక గ్రామాలలో యేసు చలనచిత్ర పరిచర్య మరియు నాటక పరిచర్య ప్రకటించిన సువార్త ద్వారా అనేకులు రక్షింపబడటానికి. మన విశ్వాసులకు ఆటంకాలు కలిగించే మాజీ స్థానిక సువార్తికుడు సంజయ్ టుడు పశ్చాత్తాపం కోసం. సంతానం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల కొరకు. తొమ్మిది మంది స్థానిక సువార్తికుల కుటుంబాలను ప్రభువు శక్తివంతంగా ఉపయోగించుకోవాలని.

## రాంఘర్

### లెత్‌ఖోలున్ బైట్ & హత్నీకిం

రెండు రోజుల ఉపవాస ప్రార్థనలో చాలామంది పాల్గొన్నారు. కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. నరేందర్ రాయ్ మరియు సిలాపట్టి హెంబ్రోమ్ ప్రార్థన ద్వారా కామెర్లు మరియు టైఫాయిడ్ నుండి స్వస్థత పొందారు. పంకజ్ టుడు మరియు మిను ముర్ము దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. కొంతమంది వ్యక్తులు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా విశ్వసించి, విశ్వాసుల సహవాసంలో చేర్చబడ్డారు.

మల్మల, రియాల్టి మరియు కరుడి గ్రామాలలో చర్చల నిర్మాణానికి తగిన భూమి కొరకు, టిబి నుండి మంజు హన్స్‌డా మరియు శాంతన్ ముర్ము స్వస్థత కొరకు. మూర్ఛ మరియు మధుమేహం నుండి శామ్యూల్ మరియు సుశీల్ హెంబ్రోమ్ స్వస్థత కొరకు. నిరాశ నుండి ప్రేమ్లాల్ టుడు, మంత్రవిద్య నుండి సితారి టుడు మరియు దురాత్మ ప్రభావం నుండి రుప్లాల్ హన్స్‌డా, మహాపూర్ ముర్ము విడుదల కొరకు.




## మహారో

### ఇమ్మాన్యుయేల్ కార్తీ పి & జోతిలక్ష్మి

విశ్వాసి మండు పుజారి యొక్క అమ్మమ్మ తీవ్ర అనారోగ్య స్థితిలో ఆసుపత్రిలో చేరినప్పుడు, ఆమె ప్రార్థన ద్వారా స్వస్థత పొంది సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చింది. మన చర్చి పెద్ద మిరులాల్ బహదియా మరియు హరినా కుమారి విషపూరిత పాము కాటు నుండి అద్భుతమైన రక్షణను బట్టి. నాలా కుండగిత్ మరియు మసిలియా గ్రామాలలో సువార్తను ప్రకటించడానికి అనుకూలతను బట్టి. మూడు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్న బినోత్ దాస్ ఇప్పుడు ప్రార్థనకు ప్రతిస్పందనగా నడవడం ప్రారంభించాడు. దేవుని దయతో పాల్గి మరియు అసంజోర్ గ్రామాలలో మూడు రోజుల ఉపవాస ప్రార్థన నిర్వహించబడింది.

తన తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యుల పట్ల శ్రద్ధ లేకుండా జీవిస్తున్న దేవందర్ పూజార్ పశ్చాత్తాపం కోసం. తన విశ్వాసం కారణంగా గ్రామ ప్రజలు మరియు బంధువుల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటున్న వకీల్ పూజార్ పై ప్రభువు రక్షణ మరియు ధైర్యం కోసం. తన విశ్వాసాన్ని వ్యతిరేకించే విశ్వాసి తితు పూజార్ కుటుంబ సభ్యుల రక్షణ కోసం. రంజేదర్ పూజార్ మానసిక వ్యాధి నుండి స్వస్థత కోసం. సుమన్ పూజార్ మరియు మలోటి దేవికి కుష్టు వ్యాధి నుండి మరియు కేశవతి దేవికి గత ఆరు నెలలుగా వినికిడి లోపం నుండి స్వస్థత కోసం. మధుబెన్ మరియు పలియసోలి గ్రామాలలో సువార్తకు వ్యతిరేకతలు తొలగిపోవాలని.

## ఖరోని & మల్పహరియా హోం

### ఎల్ముల్వార్ స్వప్నిల్ రాములు & తాడ్వి మనీషా

టైఫాయిడ్ మరియు కామెర్లు కారణంగా తీవ్ర అనారోగ్య స్థితిలో ఉన్న రుత్ని మహారాణికి లభించిన అద్భుత స్వస్థతను బట్టి. బబ్లు డెహ్రీ మరియు ముని మహారాణి కుటుంబ వివాదాలు పరిష్కరించబడి దైవిక శాంతిని అనుభవించాయి. మనోజ్ డెహ్రీ పక్షవాతం నుండి స్వస్థత పొందారు. పూనం దేవి ప్రార్థన ద్వారా తీవ్రమైన కాళ్ళ నొప్పి నుండి స్వస్థత పొందారు.

పని వెతుక్కుంటూ ముంబైకి వెళ్లి ప్రస్తుతం జాడ కనిపించకుండపోయిన డబ్లు డెహ్రీ సురక్షితంగా తిరిగి రావాలని. సువార్తను వ్యతిరేకించే ఉదల్బానీ, పిజాయ్‌పూర్, శిలిబోనా, మట్కావ్, బులోపాని, పతంక్‌బహారీ, మజిబారా, కరుణాడి మరియు కాకర్ గ్రామ పెద్దల పశ్చాత్తాపం మరియు రక్షణ కోసం. కరుడి గ్రామంలో చర్చి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కావాలని. చిత్తశుద్ధితో పనిచేసే భవన కాంట్రాక్టర్‌ను ప్రభువు అందించాలని.




*పుట్టిన రోజు*

ఐజక్ ధనసింగ్. ఆర్.

# పశ్చిమ బెంగాల్

## మాల్దా

### ఉదీప్త కుమార్ బాగ్ & సుర్జ్యకాంతి

కామెర్లు మరియు టైఫాయిడ్ నుండి అరోతి బహారియా మరియు సోనో ముని బహారియా పొందిన స్వస్థతను బట్టి. పచు టుడు ప్రార్థన ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు. పిమోల్ మార్టి మూత్రపిండాల వ్యాధి నుండి స్వస్థత పొందాడు. జాతేగుండి చర్చికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వబడింది. మన విశ్వాసుల భూములలో మంచి పంటను ప్రభువు అందించినందుకు.

సునీల్ బహారియా, సోనిరాం బహారియా, లోలిడా బహారియా మరియు సుక్కు బహారియా రక్షణ కోసం. బీహార్ ప్రభుత్వం ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు ప్రకటించిన తర్వాత కూల్చివేత ముప్పును ఎదుర్కొంటున్న సితల్పూర్ గ్రామంలోని విశ్వాసుల ఇళ్లపై ప్రభువు రక్షణ కోసం. బిజోయ్, సావిత్రియా మరియు అభినాష్ మార్టి పోలీసు శాఖలో ఉద్యోగం పొందుకునేటట్లు. శీతాకాలంలో తీవ్ర చలి నుండి విశ్వాసులు మరియు మిషనరీల రక్షణ కోసం.

## ఇటాహార్

### సొలొమోన్ ఎ & సుగంతి

5 గ్రామాలలో జరిగిన యేసు చిత్ర ప్రదర్శనల ద్వారా చాలా మందికి ప్రభువైన యేసుక్రీస్తును తెలుసుకునే అవకాశం లభించింది. యువత సమావేశాలు మరియు ఉపవాస ప్రార్థన సమావేశాలు రెండు ప్రాంతాలలో నిర్వహించబడ్డాయి. ప్రభువు కృపతో ముండ్రి ముర్ము ను మరణశయ్య నుండి లేపాడు. పొలాలకు వెళుతుండగా ఒక గేదె అకస్మాత్తుగా మిరి ముర్ముపై దాడి చేసినప్పుడు, ఆమె "యేసు, నన్ను రక్షించు" అని కేకలు వేసింది మరియు ప్రభువు ఆమెను అద్భుతంగా రక్షించాడు.

ఇందిరాసోల్ మరియు దగర్నంగి గ్రామాలలో పరిచర్యకు ద్వారాలు తెరవబడడానికి, ధార్ దినాజ్పూర్ జిల్లాలో ప్రభువు గొప్ప పరిచర్య జరుగునట్లు. వారి గ్రామాలలో సువార్త విన్న వారు యేసుక్రీస్తుపై నిజమైన విశ్వాసంలోకి నడిపించబడటానికి. విశ్వాసంలో వెనుకకు వెళ్ళిన దిలీప్ ముర్ము, కందన్ హెంబ్రోమ్ మరియు బిహారీ ముర్ము తిరిగి వచ్చునట్లు. స్థానిక సువార్తికులు, చర్చి పెద్దలు, స్వచ్ఛంద సేవకులు మరియు ప్రార్థన సెల్ నాయకులు విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి మరియు ప్రభువుతో వారి నడకలో నిరంతరం అభివృద్ధి చెందడానికి.

**20**
**జనవరి**
మంగళవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి సెలీనా మరాండి రబీంద్ర ముర్ము

# ఛత్తీస్‌ఘర్

## తప్కారా & లుడెగ్ హోం

### అరుణ్ కుమార్ జి & సారథి

హిందువుల మధ్య 5 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. నాగవంశీ, యాదవ్ ప్రజా సమూహాల మధ్య సువార్తను పంచుకోవడానికి ప్రభువు వీలు కల్పించాడు మరియు మేము కొత్త పరిచయాలను ఏర్పరచుకోవడానికి ప్రభువు సహాయం చేసాడు. కుమాన్సియా గ్రామానికి చెందిన మొదటి విశ్వాసియైన శివనాథ్ టిబి బారిన పడి మంచానికి పరిమైన పరిస్థితుల్లో, ప్రార్థన ద్వారా అద్భుతమైన స్వస్థతను పొందాడు. దేవుని కృపతో పిల్లల పరిచర్య సమర్థవంతంగా నిర్వహించబడింది.

పంటకాలంలో కూడా పని ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, విశ్వాసులు క్రమం తప్పకుండా ఆరాధన సేవలకు హాజరు కావడం కోసం, పరిచర్యను విస్తరించడానికి తీసుకున్న ప్రయత్నాలు శాశ్వత ఫలాలను ఇవ్వడానికి మరియు సువార్త విన్న సైర్కా, హౌలారాడాన్, సుల్హాపాని, డోడిడాన్ మరియు మరోల్ గ్రామాల ప్రజలు క్రీస్తు యేసును రక్షకునిగా అంగీకరించునట్లు.

## పతల్‌గావ్

### పద్వీ సోమాలియా & మహాలా షీలాబెన్

అన్వేషకుల శిబిరంలో పాల్గొన్న కొంతమంది యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. అమవల్లి, సుక్రబారా, మదువాడల్, వసేన్ మరియు వర్లిస్థాన్ గ్రామాలలో విశ్వాసుల ఆధ్యాత్మిక సమావేశాలు నిర్వహించబడ్డాయి మరియు గొప్పగా ఆశీర్వదించబడ్డాయి. మక్కాపూర్‌లోని చర్చి నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగుతున్నాయి.

గత రెండు నెలలుగా పక్షవాతంతో బాధపడుతున్న నిర్మల లక్డా స్వస్థత కోసం, హర్జిత్ మరియు మహర్సాయి క్యాన్సర్ నుండి స్వస్థత కొరకు. పరాస్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాలని మరియు గత నెల రోజులుగా కొనసాగుతున్న జ్వరం నుండి శాంతి స్వస్థత పొందాలని.

## ఆయన రెక్కల నీడలో సురక్షితంగా

పంజాబ్‌లోని మలౌట్ మిషన్ ఫీల్డ్‌లోని సబ్బాన్ గ్రామానికి చెందిన మా విశ్వాసి లవ్‌ప్రీత్ రాత్రి తన భార్య మరియు పిల్లలతో నిద్రిస్తున్నప్పుడు అకస్మాత్తుగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వారి ఇంట్లో మంటలు చెలరేగాయి. కంప్యూటర్ మరియు టెలివిజన్‌తో సహా ఇంటి వస్తువులన్నీ నాశనమైనప్పటికీ, దేవుడు మొత్తం కుటుంబాన్ని అద్భుతంగా రక్షించాడు. అతని భార్య మరియు పిల్లలు ఎటువంటి హాని లేకుండా రక్షించబడ్డారు. మన్‌ప్రీత్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దేవుడు తన పిల్లలను తన రెక్కల నీడలో ఆశ్రయిస్తాడనడానికి ఈ కుటుంబం ఒక సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. దేవునికి మహిమ కలుగుగాక!

21
జనవరి
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

పుట్టిన రోజు
శ్రీమతి ప్రేమలత డానియేల్ థామస్, శాంతి ముర్ము

## కట్ఘోర

### వల్సీ దిన ధన & భూసారే షైల

మూడు రోజుల ఉపవాస ప్రార్థన సమావేశాలు, చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం మరియు రాత్రి సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పెద్దల శిక్షణ సమయంలో, హింసల మధ్య చర్చిని నడిపించడంపై ఆధ్యాత్మిక మార్గదర్శకాలను ప్రార్థనాపూర్వకంగా ప్రణాళిక చేసి చర్చించారు. రెండు కొత్త కుటుంబాలు చర్చికి హాజరు కావడం ప్రారంభించాయి.

ప్రకాష్ మరియు సరిత రాజ్ లకు సంతానం కలగాలని, సరిత రాజ్ మూర్ఛ వ్యాధి నుండి పూర్తి స్వస్థత పొందాలని, అనిష్ దర్శన్ మరియు దిలీప్ లు మద్య వ్యసనం నుండి విముక్తి పొందాలని, కాగ్కోరా ఫీల్డ్‌లో పెరుగుతున్న వ్యతిరేకత కొరకు. కొత్త విశ్వాసులు వ్యతిరేకతకు భయపడకుండా స్థిరంగా నిలబడాలని. విశ్వాసాన్ని వ్యతిరేకించే సంతోష్, సాహే, లక్ష్మణ్, శ్రీవాస్ మరియు రాణా ముఖర్జీల పశ్చాత్తాపం కోసం. అమాపాని గ్రామంలో చర్చి భవనాన్ని ఏర్పాటు చేసి పూర్తి చేయాలని.

## బలోడా బజార్

### రామేశ్వర్ దయాల్ & మధుకళ

కైగట్ మరియు సరోటి గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. దేవుని సహాయంతో కైండా, గుల్లుల్ మరియు ముదియాడి గ్రామాలలో యేసు చిత్రం ప్రదర్శించబడింది. శారద సాహో ఒక బిడ్డతో ఆశీర్వదించబడింది. పది గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య జరిగింది.

స్పైనల్ కార్డ్‌లో సమస్యతో బాధపడుతున్న మిషనరీ స్వస్థత కొరకు. ప్రభువు పిలుపునందుకున్న విశ్వాసి రాంచరణ్ కుటుంబానికి ఓదార్పు కొరకు. తప్పిపోయిన నందిని సురక్షితంగా ఇంటికి తిరిగి రావడానికి. అంకుస్ మరియు ఆయుష్ దురాత్మ ప్రభావం నుండి విడుదల కొరకు. తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్న సెమ్‌కిరాడి మరియు సర్కోర్ గ్రామాల విశ్వాసులు బలపడటానికి మరియు వారి విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి ప్రార్థించండి.

## స్వస్థపరిచే దేవుడు

మహారాష్ట్రలోని ఖడ్కి గ్రామానికి చెందిన ఫిలిప్, తన స్వగ్రామం నుండి దూరంగా ఉన్న ఒక కంపెనీలో పనిచేస్తున్నాడు. ఒక రోజు అతనికి అకస్మాత్తుగా తీవ్రమైన కడుపు నొప్పి వచ్చి స్పృహ కోల్పోయి పడిపోయాడు. అతని సహోద్యోగులు ఆందోళన చెందారు మరియు కంపెనీ అధికారి వెంటనే అతని తల్లిదండ్రులకు తెలియజేసి వెంటనే రమ్మని వారిని కోరారు. దూరం ఎక్కువగా ఉన్నందున, అతని తల్లిదండ్రులు అతని వద్దకు చేరుకోలేకపోయారు. దానికి బదులుగా, వారు తమ కుమారుని కోసం దేవుని ముందు కన్నీళ్లు విడుస్తూ, ప్రార్థనలో ప్రభువుకు మొరపెట్టుకున్నారు. మూడు గంటల తర్వాత, ఫిలిప్ స్పృహలోకి వచ్చి పూర్తిగా కోల ుకున్నాడు. అతని తల్లిదండ్రులు తర్వాత ప్రార్థన కూడికలో ఈ సాక్ష్యాన్ని పంచుకొని ప్రభువు నామాన్ని మహిమపరిచారు. ఆయన సమీపంలో ఉన్నవారికి మాత్రమే కాకుండా దూరంగా ఉన్న వారికి కూడా దేవుడని తెలుసుకుని, మనం దేవుని స్తుతిద్దాం.




# ఒరిస్సా

## జగన్నాథ్‌పూర్

### బసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో, సురేష్ మాల్టో

అనేక మంది వివిధ ప్రదేశాలలో నిర్వహించిన చర్చి పెద్దల శిక్షణ సమావేశాలలో పాల్గొని శిక్షణ పొందారు. ముగ్గురు వ్యక్తులు క్రీస్తు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. తరచుగా మలేరియా బారిన పడినప్పటికీ మన స్థానిక సువార్తికుడు గణషియాం సింఘు ప్రభువును ఉత్సాహంగా సేవించడం కొనసాగిస్తున్నాడు. విశ్వాసుల ప్రార్థనల ద్వారా అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్న ఇష్మాయేల్ సింఘు కోల ుకున్నాడు.

తమ విశ్వాసం కారణంగా తప్పుడు కేసులు ఎదుర్కొంటున్న మన విశ్వాసులైన బిజయ్ దిరియా, కనులహోరి, సూరం బోపోంగో, డేవిడ్ బోపోంగో మరియు సన్నీ బోపోంగోలకు ప్రభువు తన న్యాయాన్ని స్థాపించాలని. సారండా అటవీ ప్రాంతంలో నివసిస్తున్న సంతాల్, గోప్ లోహార్ మరియు ఒడియా ప్రజా సమూహాలను నక్సలైట్ బెదిరింపుల నుండి రక్షించాలని. పూర్తికాల సేవకు తనను తాను సమర్పించుకుని తీవ్ర అనారోగ్యంతో పోరాడుతున్న ఓష్నా సిద్ధూకు పూర్తి స్వస్థత కోసం. దుగుత్ సతార్, జగ్మోహన్, బింగువా మరియు దురిక్రాయ్ టిబి నుండి, జస్మత లాహూరి పక్షవాతం నుండి, బాలు సురేన్ మరియు బిర్లు సురేన్ సెరిబ్రల్ మలేరియా నుండి మరియు సుక్లాల్ లకురిని మూర్ఛవ్యాధి నుండి స్వస్థత కొరకు.

## బీజతల

### శివశంకర్ & కాంతి దేవి

అనారోగ్యం కారణంగా రెండు నెలలుగా నడవలేని స్థితిలో ఉన్న షెబా ముర్ము అద్భుతంగా స్వస్థత పొందింది, ఆమె కుటుంబం మొత్తం క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా విశ్వసించింది. ఒకప్పుడు మద్యానికి బానిసైన రఘునాథ్ బాస్కి ఉపవాస ప్రార్థన సమావేశంలో విముక్తి పొందాడు మరియు అతని కుటుంబం మొత్తం క్రీస్తును తమ రక్షకుడిగా అంగీకరించింది. సర్వ టుడు చర్చి ప్రార్థనల ద్వారా క్యాన్సర్ నుండి స్వస్థత పొందాడు. మరో ఎనిమిది మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి చర్చిలో చేరారు.

చర్చి పెద్దలు తమ సంఘాలను ఉత్సాహంతో మరియు జ్ఞానంతో నడిపించడానికి. సాంబా నాయక్ నిరాశ నుండి, సాల్కే సోరెన్ టిబి నుండి మరియు పుల్ముని టుడు కడుపులో వ్యాధి నుండి స్వస్థత కోసం. బిజతల మిషన్ ఫీల్డ్‌లోని 143 గ్రామాలలో సువార్త యొక్క అడ్డంకులు లేకుండా ప్రకటించబడటానికి. కొత్త విశ్వాసులు విశ్వాసంలో ఎదగడానికి, వారి ప్రార్థన జీవితంలో ఎదగడానికి మరియు వారి దైనందిన జీవితంలో క్రీస్తుకు ప్రభావవంతమైన సాక్ష్యమివ్వడానికి.

**23**
**జనవరి**
శుక్రవారం

*పుట్టిన రోజు*
కె. మాధ్యూ, వి. కుమార్

# గుజరాత్

## చోరంబ & కడోడ్

### పుష్పరాజ్ & జ్యోతి నిర్మల

రాగిపుర చర్చికి చెందిన అష్మిత పూర్తికాల మిషనరీగా మా సంస్థలో చేరారు. మా యువజన సమావేశానికి హాజరైన 17 మంది యువకులు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. రెండు గ్రామాలలో ప్రదర్శించబడిన జీసస్ చిత్రం ద్వారా చాలామందికి సువార్త ప్రకటించబడింది. ఆయన కృపతో అరోనా, నాన్సాడ్ మరియు సంపురా డెలాట్ గ్రామాలలో కూడా సువార్త ప్రకటించబడింది.

తరచుగా ఆస్తమాతో బాధపడే సాంబా బెన్ పూర్తి స్వస్థత పొందాలని. మద్యపాన బానిసత్వంలో ఉన్న మన విశ్వాసుల కుటుంబాలకు విముక్తి లభించాలని. సువార్త ప్రకటించబడిన గ్రామాలలో రాత్రి సమావేశాలు నిర్వహించడానికి అనుమతి కోసం. కొత్త విశ్వాసులు ఆధ్యాత్మిక పరిపక్వత మరియు స్థిరమైన విశ్వాసంలో ఎదగాలని. యువతలో పునరుజ్జీవనం కోసం, వారు దైవిక క్రైస్తవ జీవిత భాగస్వాములను పొందుకునేటట్లు.

## కప్రద

### బిదుష్ కుమార్ నాయక్ & ప్రీతిబాల, సూరజ్ ముకి & శిలా హన్స్దా

పానీ కిడ్నీలో రాళ్ల నుండి స్వస్థత పొందాడు. ప్రార్థనల ద్వారా చర్చిని విడిచిపెట్టిన సంజయ్ ఆరాధన సేవలకు తిరిగి వచ్చాడు. సికిసా కుష్టు వ్యాధి నుండి అద్భుతమైన స్వస్థతను పొందాడు. విషపూరిత పాము కాటు తర్వాత రమేష్ ప్రాణం కాపాడబడింది.

ఛాతి నొప్పి నుండి గోపికి, గుండె జబ్బు నుండి శిల్పకు, కాలు సమస్య కారణంగా మూడు సంవత్సరాలుగా నడవలేని సునీత కొరకు, తొమ్మిది నెలలుగా కడుపు నొప్పి నుండి అనితకు, నాలుగు సంవత్సరాలుగా మాట్లాడలేని జోహన్‌కు స్వస్థత కొరకు.

## దేవునికి అన్నియు సాధ్యమే!

ఛత్తీస్‌ఘర్‌లోని ఖర్గోడా మిషన్ ఫీల్డ్‌కు చెందిన మన విశ్వాసి పుష్ప, తన గత రెండు గర్భాలలో పిల్లలు చనిపోయి పుట్టడంతో తీవ్రమైన ధుఖాన్ని అనుభవించింది. అపారమైన మానసికవేదనతో బాధపడుతున్నప్పటికీ, ఆమె విశ్వాసంతో దేవునికి ప్రార్థించడం కొనసాగించింది. ఆమె మళ్ళీ గర్భం దాల్చినప్పుడు, ఈ ప్రసవం కూడా కష్టంగా ఉండవచ్చని వైద్యులు హెచ్చరించారు. సంఘం ఆమెతో కలిసి తీవ్రంగా ప్రార్థించింది. ప్రసవ సమయంలో, దేవుడు దయతో పుష్పను కాపాడి, ఆమె ఒక ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చేలా చేశాడు. దేవునికి మహిమ కలుగును గాక! నిజంగా, పిల్లలు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము; గర్భఫలము ఆయన ఇచ్చు బహుమానమే.




*పుట్టిన రోజు*

శ్రీమతి నిజాంగ్ జంగ్రై తవంగ్ ఖాన్ కాప్

## బోడేలి & దభోయ్

### యేసు బాబు & ఉషా ఎస్

ఒక ప్రమాదంలో ఆసుపత్రిలో చేరి వైద్యులు ఆశ వదులుకున్న గంజీబాయికి సువార్త ప్రకటించబడి ప్రార్థనలు చేసినప్పుడు దైవిక స్వస్థత లభించింది. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న రాకేష్ ప్రభువును తీవ్రంగా ప్రార్థించి పూర్తి స్వస్థతను పొందాడు. అంతేకాకుండా 5 సంవత్సరాల నుండి పిల్లలు లేని ఈ కుటుంబాన్ని దేవుడు బిడ్డతో ఆశీర్వదించాడు.

వైద్య చికిత్స పొందినప్పటికీ గర్భాశయ కణితితో బాధపడుతున్న మంజులకు దైవిక స్వస్థత లభించాలని. తన ప్రియమైన కొడుకును కోల్పోయిన మన విశ్వాసి అమర్‌సింగ్ బాయి కుటుంబాన్ని ప్రభువు ఓదార్చాలని. ప్రమాదంలో దవడ విరిగిన పదేళ్ల శంకర్ పూర్తిగా కోలుకోవాలని. వర్షం వల్ల పొలాలు మునిగిపోయిన విశ్వాసులకు, వారు విశ్వాసంతో దున్నిన మరియు సాగు చేసినందున ప్రభువు వారికి మంచి పంటను ప్రసాదించాలని.

## ఉమర్గావ్

### అసిర్ మోసెస్ & అమిర్థ గోల్డా

చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికుల శిక్షణ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రార్థనలకు ప్రతిస్పందనగా ప్రభువు సునీతా బెన్‌కు ఒక బిడ్డను అనుగ్రహించాడు. విశ్వాసంలో వెనక్కి తగ్గిన విశ్వాసులు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చారు. ఇరోలి మరియు మాలావ్ గ్రామాలలో తదుపరి పరిచర్య జరిగింది.

అప్లెట్, బోర్మల్ మరియు బోరావ్ గ్రామాలలో ప్రబలంగా ఉన్న వ్యతిరేకత అంతమవ్వడానికి. విశ్వాసులు విశ్వాసంలో దృఢంగా పాతుకుపోయి ఆధ్యాత్మికంగా ఎదగడానికి. ప్రభువు స్థానిక సువార్తికులు ముఖేష్ బాయి, రామన్ బాయి, దిలీప్ బాయి మరియు వారి కుటుంబాలను తన సేవలో శక్తివంతంగా ఉపయోగించుకుని వారిని ఆశీర్వదించాలని.

## మూఢనమ్మకాల నుండి విముక్తి కోసం ప్రార్థిద్దాం

మహారాష్ట్రలోని మషావాడ్ మిషన్ ఫీల్డ్‌లోని అంబాపాని గ్రామంలో అనయ అనే ఒక నెల వయస్సు గల చిన్నారికి తీవ్రమైన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగింది. భయంతో ఆమె తల్లిదండ్రులు ఆమెను ఒక స్థానిక పూజారి వద్దకు తీసుకువెళ్లారు. అతను వేడి చేసిన ఇనుప కడ్డీతో ఆ చిన్నారి ఛాతీపై వాతలు పెట్టాడు. ఈ క్రూరమైన చర్య ఆ చిన్నారి పరిస్థితిని మరింత విషమంగా మార్చింది. అప్పుడు తల్లిదండ్రులు అనయను స్థానిక చర్చికి తీసుకురాగా అక్కడ విశ్వాసులు మరియు బోధకుడు ఆమె స్వస్థత కోసం ప్రార్థించారు. దేవుడు తన దయతో ఆ చిన్నారికి సంపూర్ణ స్వస్థతను అనుగ్రహించాడు. దేవునికి మహిమ కలుగును గాక! 21వ శతాబ్దంలో కూడా మూఢనమ్మకాలకు బానిసలుగా ఉన్న మన దేశ ప్రజలు విముక్తి పొంది, సత్యమైన మరియు జీవముగల దేవుని తెలుసుకునేలా మనం ప్రార్థిస్తూ ఉందాం.

**25**
**జనవరి**
ఆదివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి అస్నథ్ దేవదాస్, శ్రీమతి మార్గరెట్ ముత్తయ్య శామ్యుల్, శ్రీమతి జయ రూబీ సాలొమోన్, శ్రీమతి కిరుబాసనం స్టెల్లా ఆండ్రూస్

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికుల కోసం నిర్వహించిన న్యాయ సలహా సెషన్‌లు సమాచారం మరియు సహాయకారిగా ఉన్నాయి. నిర్వహించిన యువజన సమావేశంలో చాలా మంది యువకులు పాల్గొన్నారు. మూడు నెలల ుగా చేయి పనిచేయకపోవడంతో బయోనా బెన్ ఉపవాస సమావేశంలో చేసిన ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. కోవాలి బెన్ మగబిడ్డకు జన్మనివ్వలేకపోవడంతో పునర్వివాహం చేసుకోవాలని తన భర్త సవాలును ఎదుర్కొన్నప్పుడు, చర్చి తీవ్రంగా ప్రార్థించింది మరియు ప్రభువు ఆమెకు ఒక కొడుకును అనుగ్రహించాడు.

క్రైస్తవులకు వ్యతిరేకంగా గుమిగూడి, కుటుంబ కార్యక్రమాల్లో పాల్గొనకుండా, క్రైస్తవులుగా గుర్తించుకునే వారిపై హింసకు పాల్పడుతూ ప్రభుత్వ పథకాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్న మథ్వత్ గ్రామ ప్రజల నుండి ప్రభువు విశ్వాసులను రక్షించునట్లు. సెలక్డా మరియు దుతావి గ్రామాలలో ప్రజలచే హింసించబడుచున్న విశ్వాసుల కోసం, దేవుడు హింసించే వారి హృదయాలలో మార్పును తీసుకుని వచ్చునట్లు. తలకు తీవ్ర గాయమైన శైలా బాయి మరియు మెదడు వ్యాధితో బాధపడుతున్న బహోలియా బాయి పూర్తి స్వస్థత పొందునట్లు.

## అహ్వా & పిపల్వాడ

### విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్ ఎం

మా విశ్వాసి కుమారుడైన 9వ తరగతి చదువుతున్న ప్రిన్స్ రాష్ట్ర హాకీ జట్టులో స్థానం సంపాదించాడు. అబెల్ బాయి పాము కాటు నుండి రక్షించబడ్డాడు. నాలుగు సంవత్సరాల వయసున్న నడవలేకపోతున్న బ్లెస్సీ ప్రార్థనలకు ప్రతిస్పందనగా నడవడం ప్రారంభించాడు. నిర్వహించిన యువజన సమావేశంలో 300 మందికి పైగా యువకులు పాల్గొని ఆశీర్వదించబడ్డారు.

దురాత్మ ప్రభావం నుండి రవీనా విముక్తి పొందాలని. మన చర్చి పెద్ద సీతారాం బాయి డెంగ్యూ జ్వరం నుండి మరియు నిషాలీ బెన్ సికిల్ సెల్ వ్యాధి నుండి స్వస్థత పొందాలని. ఐదు సంవత్సరాలుగా నడవలేని పరీత్ దైవిక స్వస్థత పొందాలని. మాంత్రికురాలైన మందుబాయి నిరాశ నుండి విముక్తి పొందాలని. ఈ అద్భుతాన్ని చూసే గ్రామస్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని ప్రార్థించండి.

**26**
**జనవరి**
సోమవారం

*పుట్టిన రోజు*
జి.ఎం. జాన్ దినేష్

# దాద్రా & నగర్ హవేలి

## సిల్వస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి పరిమళం

పిడుగుపాటు నుండి నితిన్‌ను రక్షించినందుకు. బాలు బాయి, రమిలా బెన్, సక్రు బెన్ మరియు సాయా బెన్‌లను విషపూరిత పాము కాటు నుండి రక్షించినందుకు. రోడ్డు ప్రమాదాల నుండి మహేష్ బాయి, అకిలా బెన్ మరియు తేజస్‌ను రక్షించినందుకు. ఒక మిషనరీని ఆర్థికంగా ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వాసోనా సంఘాన్ని బట్టి. దురాత్మ ప్రభావంతోనిద్రపోలేకపోయిన జంగ్రై బెన్ ప్రార్థనల ద్వారా విముక్తి పొందాడు.

శ్వాసకోశ సమస్య నుండి రమేష్ బాయి, మూత్రపిండాల వ్యాధి నుండి బిందు బాయి, గుండెలో వ్యాధి నుండి జాని బెన్, నోటి క్యాన్సర్ నుండి జాను బాయి, మకేష్ బాయి మరియు సురేష్ బాయి పక్షవాతం నుండి. గుల్బీ బెన్, రామే బెన్ మరియు పుని బెన్ స్వస్థత కొరకు. సికెల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న మన స్థానిక సువార్తికుడు యశోదవ్ పూర్తిగా స్వస్థత పొందాలని. కొత్త విశ్వాసులు క్రీస్తులో వారి ఆధ్యాత్మిక జీవితంలో స్థిరంగా ఉండటానికి, విశ్వాసం మరియు నిబద్ధతలో పెరగాలని.

# మహారాష్ట్ర

## తలోడా

### భరణిధరన్ & సెల్వరాణి

5 సంవత్సరాలుగా కాళ్ళ నొప్పితో బాధపడుతున్న పద్మా బాయి చర్చికి వచ్చి ప్రార్థన చేసినప్పుడు పూర్తిగా స్వస్థత పొందింది. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి రియా అద్భుతంగా కోలుకుంది. ఆమె తల్లిదండ్రులు విశ్వాసంతో అభిషేక తైలం పూసి ఆమెపై ప్రార్థించినప్పుడు మహేశ్వరి రాత్రిపూట ఊపిరి ఆడకపోవడం నుండి కోలుకుంది. రెండు కొత్త గ్రామాలలో జరిగిన ప్రార్థన సమావేశానికి చాలా మంది హాజరయ్యారు, మొదటిసారి సువార్త విన్నారు.

వైద్య చికిత్స పొందినప్పటికీ ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆశాబెన్ పూర్తి స్వస్థత పొందాలని. రాకేష్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. కెవ్డి గ్రామంలో సువార్తను వ్యతిరేకించే వారి కోసం మరియు తన భార్యను చర్చికి రాకుండా నిరోధించే జేసింగ్ పశ్చాత్తాపపడి ప్రభువు వైపు తిరగాలని. అంబబాని గ్రామంలోని బాటిల్‌పాడ ప్రజా సమూహం మూఢనమ్మకాల నుండి విముక్తి పొంది యేసుక్రీస్తుపై విశ్వాసం పొందాలని. పూవాని భర్త సందీప్ అర్జున్ మరియు జామ్ని బాయి బంధువుల రక్షణ కోసం.

## 27 జనవరి
మంగళవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి. బితికా బిభాబా పాణి

## సుర్గాణ

### మయిల్సామి టి & యేసుమణి టి

మన విశ్వాసి కుమారుడు ఫిలిప్ తీవ్రమైన కడుపు నొప్పితో కుప్పకూలిపోయినప్పుడు, అతని తల్లిదండ్రులు అతని కోసం తీవ్రంగా ప్రార్థించగా ప్రభువు అతన్ని బ్రతికించాడు. ఆస్తమాకు వైద్య చికిత్స పొందినప్పటికీ ఉపశమనం లభించక గత పది నెలలుగా కాళ్ళ వాపుతో బాధపడుతున్న తుల సిరాం, అంబి బెన్ నేతృత్వంలోని ప్రార్థన గదికి హాజరవగా ప్రభువు ఆమె ప్రార్థనలు విన్నాడు మరియు ఆమెకు పూర్తి స్వస్థతను అనుగ్రహించాడు. దేవుని దయతో కాత్రుండి గ్రామంలో ఒక కొత్త ఆరాధన సమూహం కూడా స్థాపించబడింది.

కాత్రుండి గ్రామంలో కొత్త ఆరాధన సమూహం యొక్క నిరంతర ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం. దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ సమాజంలో వ్యాధులతో పోరాడుతున్న వారికి స్వస్థత మరియు పునరుద్ధరణ కోసం. వారి గ్రామాల్లో వ్యతిరేకత లేదా వివక్షను ఎదుర్కొంటున్న విశ్వాసుల నుండి రక్షణ కోసం. దేవుని ఏర్పాటు మరియు శాంతిని పొందడానికి ఆర్థికంగా లేదా భావోద్వేగపరంగా భారంగా ఉన్న కుటుంబాల కోసం. ఈ ప్రాంతంలోని యువత మరియు పిల్లలు విశ్వాసం, ప్రార్థన మరియు ప్రభువుతో వ్యక్తిగత సంబంధంలో ఎదగడానికి

## ధడుగావ్

### ఎబినేజర్ శామ్యూల్ & జోస్న జయరాణి

నికిడి, దిష్మల్ మరియు కజర్కేడి గ్రామాలలోని మన విశ్వాసులలో చాలామందిపై విషపూరిత సర్ప కాటు నుండి ఆయన రక్షణ కోసం. సాతాను బానిసత్వంలో ఉండి, మధుమేహంతో బాధపడుతున్న బుగి బాయి ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. విషపూరిత సర్పం కాటుకు గురై నోటి నుండి నురుగు కారుతూ రక్తం వాంతి చేసుకుంటున్న వికార్రియా కోసం విశ్వాసులు తీవ్రంగా ప్రార్థించినప్పుడు ప్రభువు అద్భుతంగా ఆమె జీవితాన్ని పునరుద్ధరించాడు. మానసిక అనమతుల్యతతో బాధపడుతూ పది సంవత్సరాలకు పైగా బట్టలు లేకుండా తిరుగుతున్న నందా కొరకు విశ్వాసులు ప్రార్థించినప్పుడు విముక్తి పొందాడు మరియు ఇప్పుడు చర్చి సేవలకు హాజరు కావడం ప్రారంభించాడు.

నల్లవాణి మరియు సెల్వారా సంఘాలు దైవిక శాంతిని అనుభవించి, ఐక్యతతో కలిసి ప్రభువును ఆరాధించాలని. తన ఇంట్లోకి తరచుగా పాములు ప్రవేశించడం వల్ల భయంతో జీవించే అంజతపై దేవుని నిరంతర రక్షణ కోసం. తన విశ్వాసం కారణంగా తన సొంత కుటుంబం మరియు బంధువుల నుండి హింసను ఎదుర్కొంటున్న రేణుబాయికి దేవుని సహాయం మరియు బలపరచడం కోసం. తలపై వాపుతో బాధపడుతున్న శిశువు రియా స్వస్థత కోసం. మన విశ్వాసి యొక్క ఆరేళ్ల కుమారుడు దేవుని స్పర్శను పొంది మాట్లాడగలుగునట్లు.

## 28 జనవరి
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

***పుట్టిన రోజు***

జంగ్‌ఖోలున్ తౌతంగ్, శ్రీమతి స్టెఫీ బిజు లాల్, భరుడే ప్రతాప్ మంగ్యా, వసంత కుమార్

## ఇగత్‌పురి

### నాగరాజన్ ఎమ్ & తిలగవతి ఆర్

రమేష్ భార్య మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న తన భర్త స్వస్థత కోసం హృదయపూర్వకంగా ప్రార్థించినప్పుడు, ప్రభువు దయతో ఆమె ప్రార్థనలకు సమాధానం ఇచ్చి, శస్త్రచికిత్స అవసరం లేకుండానే రమేష్‌ను స్వస్థపరిచాడు. ప్రమాదం తర్వాత మూడు రోజులుగా అపస్మారక స్థితిలో ఉన్న తన మనవడి కోసం మన విశ్వాసి మీరాబాయి ప్రార్థించినప్పుడు ప్రభువు అతని జీవితాన్ని పునరుద్ధరించాడు. మంజుల బెన్‌ను ఆమె మంచం దగ్గర విషపూరిత పాము నుండి కాపాడటంలో దేవుని దైవిక రక్షణ స్పష్టంగా కనిపించింది. చర్చి ప్రార్థనల ద్వారా విమన్ బెన్ కుమారుడు దేవుని దయతో ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం పొందాడు.

అధిక రక్తస్రావం నుండి ఊర్మిళకు పూర్తి స్వస్థత లభించాలని. తమ ప్రియమైన వారిని కోల్పోయిన బాగా బెన్, కిషోన్, లక్ష్మి మరియు పుట్టిన మూడు రోజుల తర్వాత తమ శిశువును కోల్పోయిన సురేకా మరియు గురునాథ్‌లపై ప్రభువు యొక్క ఓదార్పు కొరకు. మన విశ్వాసుల పిల్లలు - సచిన్, విష్ణు మరియు మనీషాలకు దైవిక క్రైస్తవ జీవిత భాగస్వాములను ప్రభువు అందించాలని. కాలానుగుణ పని కోసం ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాలకు వలస వచ్చిన విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. మతవిశ్వాసాల బోధన ద్వారా విశ్వాసులను తప్పుదారి పట్టించి పశ్చాత్తాపపడి సువార్త సత్యానికి తిరిగి రావాలని స్థానిక పాస్టర్ల కోసం.

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & మేడెంకి రాజలక్ష్మి

స్థానిక సువార్తికుల శిక్షణ విజయవంతంగా జరిగింది. 12 సంవత్సరాల నిరంతర ప్రార్థన తర్వాత దినేష్ మరియు గీతకు ఒక కొడుకు పుట్టాడు. 8 సంవత్సరాల ప్రార్థనాపూర్వక నిరీక్షణ తర్వాత రేణుక మరియు శైలేష్‌కు ఒక బిడ్డ పుట్టాడు. దేవుని దయతో అర్చన మేఘ పోలీసు శాఖలో ఉద్యోగం సంపాదించింది.

సంజన్, జగదీశ్‌నాం, సరిత, రంజనా, గుండ దిలీప్, గోర్మాన, సుకుడ మరియు దిలీప్ కుటుంబాలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. శారీరకంగా వికలాంగులైన ఆర్యన్, ప్రేమ్ మరియు రియాన్లపై దైవిక స్వస్థత కోసం. చర్చి కమిటీ సమావేశం మరియు మహిళా నాయకుల సమావేశం ఫలప్రదంగా జరుగునట్లు. స్థానిక సువార్తికులను మరియు వారి పరిచర్యలను ప్రభువు ఆశీర్వదించి బలోపేతం చేయాలని.

**29**
**జనవరి**
**గురువారం**

## కందబారా & నవపూర్

### తిమ్మన్న ఏ తిమోతి & మమత

సికాలి గ్రామానికి చెందిన మనేష్ అనే వ్యక్తి దురాత్మ ప్రభావం వలన పీడింపబడుతూ వివిధ వైద్య చికిత్సలు చేయించుకున్నప్పటికీ నిర్ధారణ కాని అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ప్రార్థన ద్వారా అతను కోలుకున్నాడు మరియు స్వస్థత పొందాడు. ఒక నెలకు పైగా న్యుమోనియాతో పోరాడుతున్న లలితకు పూర్తి స్వస్థత లభించింది. గుండె శస్త్ర చికిత్స తర్వాత ఛాతీ నొప్పితో బాధ పడుతున్న సుగన్ కోసం విశ్వాసులు ప్రార్థించి నప్పుడు, ప్రభువు అతని బాధను తొలగించి అతనిని పునరుద్ధరించాడు.

గత సంవత్సరం నుండి అనేక అనారోగ్యాలతో పోరాడుతున్న సుమకు పూర్తి స్వస్థత లభించాలని. గత రెండు సంవత్సరాలుగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న రంజేంద్ర కొరకు, కుష్టు వ్యాధితో బాధపడుతున్న పరంజ కొరకు, మానసిక వ్యాధితో బాధపడుతున్న మధు, సికెల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న రోపేష్, పక్షవాతంతో బాధపడుతున్న ఇందిరా బాయికి దైవిక స్వస్థత లభించాలని. అమిత్-రింకు కుటుంబానికి సంతానం కొరకు.

## మోల్గి

### రూబెన్ టుడు & రుక్మణి హెంబ్రోమ్

మన విశ్వాసి జల్సింగ్‌కు మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న ఏడాది వయసున్న కుమారుడు ప్రార్థనల ద్వారా స్వస్థత పొందాడు. లాంగా బాయికి సురక్షితమైన ప్రసవంలో కవల పిల్లలతో ప్రభువు దీవించాడు. బుతల్‌పాడ గ్రామానికి చెందిన గౌరీ బాయి వివాహమైన ఆరు నెలల్లోనే ప్రభువు కృపతో గర్భం దాల్చగల్గింది. పక్షవాతం కారణంగా మంచం పట్టిన నవరి స్వస్థతను పొందుకుంది.

నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న మా కొత్త పరిచయస్తుడైన బాగ్యా అంతియకు మరియు నోటి క్యాన్సర్‌కు వైద్య చికిత్స పొందుతున్న బేసకాత్రియ బాత్విక్‌కు అద్భుతమైన స్వస్థత కోసం. సిక్కిలి ప్రాంతంలో సువార్తకు ప్రభువు తలుపులు తెరవడం కోసం. నాడీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మా స్థానిక సువార్తికుడు కలుసింగ్ వసావ స్వస్థత కోసం. విశ్వాసి ఊర్మిళా బాయికి సంతానం కొరకు.




# కర్ణాటక

## నిడగుండి

### మంజ్య నాయక్ & లమని రత్న

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వారిని బట్టి. మా విశ్వాసి యొక్క కుమారుడు అజిత్ చేరిన వైద్య కోర్సుకు వార్షిక రుసుము రూ. 4 లక్షలు చెల్లించడంలో ఇబ్బంది పడినప్పుడు, వారు ప్రభువును ప్రార్థించినప్పుడు అధికారుల అనుగ్రహాన్ని వారికి ప్రసాదించాడు, వారు రుసుమును సంవత్సరానికి రూ. 2 లక్షలకు తగ్గించారు. ప్రార్థనల ద్వారా సురేఖ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందింది. మా విశ్వాసి మీనా ప్రభుత్వ సహాయంతో కొత్త ఇల్లు నిర్మించుకోగలిగింది.

పక్షవాతంతో చికిత్స పొందుతున్న సురేష్ పూర్తి స్వస్థత పొందాలని. గత పదేళ్లుగా మద్యానికి బానిసై తన కుటుంబ శాంతికి భంగం కలిగించిన సింధు పశ్చాత్తాపం చెంది ఈ బంధనం నుండి విముక్తి పొందాలని. ఎడమ చేయి మరియు కాలు నొప్పితో బాధపడుతున్న తుకారముక్కు పూర్తి స్వస్థత పొందాలని.

## షిరాహట్టి

### ఆశాప్రాప్త & దీనా కుమారి

వైరల్ జ్వరంతో బాధపడుతున్న ప్రకాష్‌కు స్వస్థత లభించింది. గత మూడు నెలలుగా తన నగలను దాచిపెట్టిన తన పొరుగువారి కోసం జ్యోతి ప్రార్థించినప్పుడు, దేవుడు పొరుగువారి హృదయాన్ని తాకగా వారు నగలు తిరిగి ఇచ్చివేశారు. ప్రార్థనలకు ప్రతిస్పందనగా పకిరేష్‌కు మంచి ఉద్యోగం లభించింది. గొంతులో కణితితో బాధపడుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్న హన్మంథకు శస్త్రచికిత్స అవసరం లేకుండానే వైద్యం లభించింది. సుధమ్మ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందింది.

గర్భ ఫలం కోసం ఎదురుచూస్తున్న జ్యోతి, అనిత, ఆయుష్, విజయలక్ష్మి మరియు సల్మాల ను ప్రభువు ఆశీర్వదించాలని. పక్షవాతం నుండి రమేష్ మరియు హేమలత స్వస్థత కోసం. నందిని భర్త ఛాతీ నొప్పి నుండి మరియు ప్రమాదంలో నుదిటి గాయం నుండి చంద్రు శేఖర్ స్వస్థత కోసం. మూడు సంవత్సరాల క్రితం మన విశ్వాసి చంద్రు ఒక ప్రమాదానికి గురయ్యాడు, దానిలో అతని కాలు విరిగింది మరియు ఇనుప రాడ్ అమర్చడం ద్వారా శస్త్రచికిత్స ద్వారా చికిత్స చేశారు. ఆ రాడ్ ఇప్పుడు తీవ్రమైన ఇన్ఫెక్షన్‌కు కారణమైనందున వైద్యులు అతని సెప్టిక్ కాల ను తొలగించే అవకాశం ఉందని సూచించారు. దైవిక స్వస్థత మరియు పూర్తి పునరుద్ధరణ కోసం ప్రార్థించండి. మంజు మద్య వ్యసనం నుండి విముక్తి పొందడానికి.




*పుట్టిన రోజు*

శ్రీమతి శ్రీలత స్టీఫెన్ జయశీలన్, ప్రతాప్ రహంగ్

# ఆంధ్రప్రదేశ్

## సదుం

### అనిల్ మహలి & ప్రశాంతి

మన విశ్వాసి సరితకు గొంతు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయినందుకు. మన చర్చి యువకులలో ఒకరైన గిరిబాబు ప్రార్థనల ద్వారా మంచి ఉద్యోగం సంపాదించాడు. నిర్వహించిన ఆన్‌లైన్ ప్రార్థన సమావేశాలలో చాలామంది పాల్గొన్నారు. ప్రణాళిక చేయబడిన అన్ని సమావేశాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగాయి.

స్వరూప రాణి, క్రిస్టస్ జెబా, జెయా సన్నీ మరియు హారికలకు సంతానం కలగాలని. శ్రీకాంత్ తన మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని ప్రార్థించండి.

# తమిళనాడు

## కురుక్స్ అనువాదం

### ఆర్ థామస్ & రెజిని ఇడా

డెహ్రాడూన్‌లో జరిగిన సామెతల అనువాద శిక్షణ సమావేశంలో అనువాదకులు పాల్గొనేందుకు వీలు కల్పించినందుకు. ప్రస్తుతం సామెతలు మరియు కీర్తన పుస్తకాలు దిద్దుబాటు సమీక్ష కోసం షెడ్యూల్ చేయబడ్డాయి. ఒడంబడిక అనే చిత్రం కోసం సంభాషణలలో కొంత భాగాన్ని అనువదించడంలో కూడా ప్రభువు సహాయం చేశాడు.

మన స్థానిక అనువాదకులు పాలోస్ మరియు మగర్సాయిలకు ప్రభువు దైవిక జ్ఞానం, బలం మరియు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని. పాలోస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న భూ వివాదంలో ప్రభువు న్యాయం చేయాలని. తన అనువాద పరిచర్యకు ఆటంకం కలిగించే తోక ఎముక నొప్పితో బాధపడుతున్న మన మిషనరీ థామస్ యొక్క పూర్తి స్వస్థత కోసం. రాబోయే 12 సంవత్సరాలలో మొత్తం కొత్త నిబంధనను కురుక్స్ భాషలోకి అనువదించాలనే మా దార్శనికతను ప్రభువు నెరవేర్చాలని.

## శక్తివంతమైన నామం

జార్ఖండ్‌లోని మహోరా మిషన్ ఫీల్డ్‌లో అసిన్ జోర్ గ్రామానికి చెందిన కొత్త విశ్వాసులైన గీతా కుమారి మరియు ఆమె తల్లి ఒక సాయంత్రం పని నుండి ఇంటికి తిరిగి వస్తుండగా, ఇద్దరు దొంగలు అకస్మాత్తుగా వారిపై దాడి చేసి వారి మొబైల్ ఫోన్‌ను లాక్కున్నారు. భయంతో వారు "యేసు! యేసు!" అని కేకలు వేశారు. వెంటనే, దొంగలు ఫోన్‌ను కింద పడేసి పారిపోయారు. గీత మరియు ఆమె తల్లి సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చి, దేవుడు తమను ఎలా రక్షించాడో గ్రామస్తుల ముందు సాక్ష్యమిచ్చి, దేవుని నామానికి మహిమ తెచ్చారు.

**414** **మిషనరీ ఆల్బం**



**సహో. రామకృష్ణ అగ్గిబడ - అంజలి బంటుమిల్లి కుటుంబం**

సహో. అగ్గిబడ రామకృష్ణ (ఏలియా) గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో 1982 ఏప్రిల్ 5వ తాలీఖున హైందవ దంపతులైన శ్రీ వెంకటేశ్వరరావు- శ్రీమతి రంగమ్మ గార్లకు జన్మించారు. రామకృష్ణకు మూడు సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడే వీరి తండ్రి గారు మరణించారు. దానితో వీరి తల్లిగారు పునః వివాహం చేసుకున్నారు. అందువల్ల, వీరు తమ తాతగారి ఇంట పెరగవలసి వచ్చింది. వీరి అమ్మమ్మ గారు, స్వస్థతకై అడపాదడపా ప్రార్థిస్తూ ఉండేవారు. వీరిని పాస్టర్ ఐ. జయరాజు గారు ఆత్మీయంగా నడిపిస్తూ ఉండేవారు. ఆ తర్వాత రామకృష్ణను దత్తత తీసుకున్నారు.

సహో. రామకృష్ణ,1995 నుండి క్రమం తప్పకుండా ప్రార్థనలకు హాజరవుతూ యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించి 1996 జనవరి 24 తాలీఖున బాప్తిస్మం తీసుకుని ఏలియాగా పేరు మార్చుకున్నారు. పాస్టర్ జయరాజు గారు వీరిని బైబిల్ జ్ఞానంలో పెంచి పెద్ద చేశారు. ఎంఏ, బిఇడిని పూర్తి చేసిన వీరు ఉపాధ్యాయ వృత్తి స్వీకరిద్దామనుకున్నారు, అయితే దేవునికి వీరి పట్ల మరొక ప్రణాళిక ఉంది. చిన్ననాటి నుండే ఎంతోమంది హతసాక్షుల గాధలను వింటూ పెరుగుతూ వచ్చిన ఆయన, క్రీస్తు కొరకు అంతటి బాధను అనుభవిస్తూ వారు ఏవిధంగా చనిపోయారు, అనే విస్మయం ఆయన మదిలో ఎన్నడూ నిలిచి ఉండేది. 2010వ సంవత్సరంలో ఏలూరు నందు ఐఈఎం రాష్ట్ర మిషన్ సదస్సుకు రామకృష్ణ గారు వెళ్లడం జరిగింది. అక్కడ యెషయా 41:9,10 వచనాల ద్వారా దేవుడు ఆయనతో మాట్లాడగా, ఆయన తన జీవితాన్ని దైవ పరిచర్యకై సమర్పించుకున్నారు. ప్రభువు నందు నిద్రించిన శ్రీమతి సమాధానమ్మ గారు, శ్రీ కె ఇశ్రాయేలు గార్ల నడిపింపుతో, సహో. రామకృష్ణ గారు 2010 జూన్ 17వ తాలీఖున ఎఫ్ఎంపిబిలో చేరారు. 2010-11 మధ్య ఒక సంవత్సరం పాటు ఎన్ఐఎం నందు మిషనరీ శిక్షణ తీసుకుని జార్ఖండ్ రాష్ట్ర, హన్స్‌దిహ మిషన్ ఫీల్డ్‌లోని సంతాళ్ ప్రజాసమూహం మధ్య పరిచర్యకై పంపబడ్డారు. ఆ తరువాత 2024 డిసెంబర్ 11 వ తాలీఖున దైవ పరిచర్యకై ప్రతిష్టించబడ్డారు.

2012 ఆగస్టు 2వ తాలీఖున వీరు కుమారి అంజలి బంటుమిల్లి గారిని వివాహం చేసుకోవడం జరిగింది. అంజలి బంటుమిల్లి గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశ్చిమగోదావరి జిల్లా, గుడిపాడు గ్రామంలో నివసించే శ్రీ రంగారావు - శ్రీమతి కమల అనే రోమన్ క్యాథలిక్ దంపతులకు 1985 మే 30 వ తాలీఖున జన్మించారు. ఎంసిఏ డిగ్రీని పూర్తి చేసుకుని నామకార్థ క్రైస్తవురాలిగా జీవిస్తూ హైదరాబాదులో పని చేస్తూ ఉన్న అంజలితో దేవుడు, యోహాను 3:16 వచనం ద్వారా మాట్లాడారు. అప్పుడు ఆమె, దేవుడు మన పాపాల కోసం తన ఏకైక కుమారుడ్ని ఇచ్చివేయడం ద్వారా ఆయనకు తన పట్ల ఉన్న లోతైన ప్రేమను గ్రహించారు. అప్పుడు అంజలికి దేవుడు తన కుమారుడిని నాకోసం ఇచ్చారు మరి అందుకు నేనేం చేయాలి అనే ప్రముఖప్రశ్న తలెత్తింది. దానితో ఆమె భారతదేశంలో సువార్త అందని వారికోసం ప్రత్యేకంగా పనిచేయాలనే తలంపుతో తన జీవితాన్ని దైవ పరిచర్యకు సమర్పించుకున్నారు. ఎఫ్ఎంపిబి వారి మాసపత్రికను చదువుతూ ఉన్నప్పుడు ఆమెకు గిరిజన సమూహాల ప్రజల పట్ల ఎంతో భారం కలిగింది. దాంతో ఆమె బలమైన మిషనరీ దర్శనం, క్రమశిక్షణ కలిగిన ప్రార్థనా జీవితాన్ని జీవిస్తూ మన సంస్థలో చేరారు. వివాహానంతరం ఎఫ్ఎంపిబిలో చేరిన ఈమె ఒక సంవత్సరం పాటు ఝాన్సీలోని ఎన్ఐఎం నందు శిక్షణ తీసుకున్నారు దంపతులుగా వీరిని పశ్చిమ బెంగాల్లోని సంపి మిషను ఫీల్డ్‌కు పరిచర్యకై పంపడం జరిగింది. 2014 నుండి 2020 వరకు వీరు ఇతహార్ మిషన్ ఫీల్డ్ పథనిర్దేశక మిషనరీలుగా పరిచర్య చేశారు. 2020 నుండి పశ్చిమ బెంగాల్ రాష్ట్ర పపువాహత్ ఫీల్డ్‌లో పరిచర్య చేస్తూ ఉన్నారు.

దేవుడు సహో రామకృష్ణ - అంజలీ లను ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2013 ఆగస్టు 10వ తాలీఖున జన్మించిన వీరి కుమారుడు జీవన్ ప్రిన్స్ ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్నాడు. 2016 జనవరి 22వ తాలీకున జన్మించిన వీరి కుమార్తె జీవన ఆరాధ్య ప్రస్తుతం 4వ తరగతి చదువుతోంది. ఈ బిడ్డలు ఇద్దరూ సంతోష విద్యాలయంలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోగలరు.

**415** మిషనరీ ఆల్బం



**శ్రీమతి అనీయ డానియల్ వెంకటేశన్ & కుటుంబం**

శ్రీమతి అనీయా జోసఫిన్, తమిళనాడు రాష్ట్ర తిరుచిరాపల్లి జిల్లాలో నివసించే రోమన్ క్యాథలిక్కు కుటుంబంలో 1988 ఏప్రిల్ 8వ తారీఖున జన్మించారు. 8వ తరగతి చదువుతున్నప్పుడే రక్షణానుభవాన్ని పొందిన అనీయ, అప్పుడే జీవితాన్ని దైవ పరిచర్యకు సమర్పించుకున్నారు. 2007 జూన్ 13వ తారీఖున, ఆమె స్నేహితుల సావారిక ప్రార్థన బృందంలో చేరి సిల్వస్సా మరియు గుజరాత్ రాష్ట్ర కాన్వెల్ లలో తన పరిచర్యను ప్రారంభించారు. ఆమె, 2009 మే 29న శ్రీ డానియల్ వెంకటేశన్ గారిని వివాహం చేసుకున్నారు. దంపతులుగా వీరు జాతీయ మిషను కేంద్రం (ఎన్ఐఎం,ఝూన్సి) లో శిక్షణ పొందిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ఆసిఫాబాద్, మహారాష్ట్రలోని పందర్ కోడ, నాగపూర్ మిషన్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాంతిపురం లలో పరిచర్య చేసి అనేక ఆత్మలను క్రీస్తు చెంతకు నడిపించారు. శాంతిపురం మిషన్ ఫీల్డ్‌లో పరిచర్య చేస్తున్నప్పుడు వీరి కుటుంబంలో ఒక దుర్ఘటన సంభవించింది. 2013 మార్చి 2వ తారీఖున జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో వీరి భర్త శ్రీ వెంకటేశన్ గారు మృతి చెందారు. ఆ సమయంలో సహోదరి అనియాకు 24 సంవత్సరాలు మరియు ఆమె మూడు నెలల గర్భవతి. అంత విచారకరమైన పరిస్థితుల్లో సైతం ఆమె దేవుణ్ణి గట్టిగా హత్తుకునే జీవించింది మరియు తన ఇద్దరు పిల్లలను ఆ ధుఖసాగరం గుండానే వెళ్తూ పెంచి పెద్ద చేశారు. ఈమె గత 9 సంవత్సరాలుగా మన సంస్థ యొక్క యువజన విభాగంలోనూ, యువజన విభాగ మాసపత్రిక "కేరిత్" పట్ల అకుంఠిత దీక్ష తో పరిచర్య చేశారు. ఆ తరువాత మొబిలైజేషన్ పరిచర్యలోను 3 సంవత్సరాలు కొనసాగారు. ప్రస్తుతం వీరు, చెన్నైలో ఉన్న మన అతిథుల గృహ బాధ్యతలను నిర్వహిస్తూ అక్కడికి వస్తున్న మిషనరీలకు పరిచర్య చేస్తున్నారు.

2013 ఆగస్టు 3వ తారీకు జన్మించిన వీరి కుమారుడు బ్రెన్డెన్ డేనియల్ పుట్టుకతోనే హైడ్రో సేఫాలస్ (మెదడులో నీరు చేరడం) బారిన పడ్డాడు. 8 సంవత్సరాల వయస్సులో అతనికి తీవ్రమైన పక్షవాతం సోకగా అతను మాట్లాడే శక్తిని, తినే శక్తిని కోల్పోయాడు, అతనికి 8 శస్త్ర చికిత్సలు చేయవలసి వచ్చింది. ఆ సమయంలో అతనికి 2 అదనపు స్టంటులు వేయవలసి వచ్చింది మరియు డాక్టర్లు అతనిపై ఆశలు వదిలేసుకోమని చెప్పారు. అయితే దేవుడు మన ప్రార్థనలను ఆలకించి, అత్యద్భుతంగా అతన్ని స్వస్థపరిచారు. అయితే అతనికున్న డైస్లెక్సియ (అభ్యాస వైకల్యం) కారణంగా అతను ఏమీ నేర్చుకోలేకపోతున్నాడు. అయినప్పటికీ అతను దేవుని కృపలో ఎదుగుతూ ఉన్నాడు.

2017 ఏప్రిల్ 24న జన్మించిన వీరి కుమార్తె, క్రాస్బి ఎబినిషా ప్రస్తుతం 10వ తరగతి చదువుతోంది. ఈమె ఆ తల్లికి ప్రోత్సాహక వనరుగా నిలుస్తూ ఉంది.

ఈ మధ్యనే సహోదరి ఆనియ తీవ్రమైన వెన్నునొప్పి, మెడ కీళ్లవాతానికి సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నారు. భౌతికంగా ఎంతో బలహీనంగా ఉన్న ఆ పరిస్థితిలో సైతం ఆమె ఎంతో సంతోషంగా ప్రభు పరిచర్య చేస్తూ జీవిస్తున్నారు. వీరికి వీరి కుటుంబ సభ్యులు ఎవ్వరి నుండి సహాయ సహకారాలు అందడం లేదు. "నేను ఈరోజుకీ జీవిస్తున్నానంటే అది కేవలం దేవుని కృప వలన మాత్రమే. ఆయన నన్ను ఎన్నడూ విడువడు ఎడబాయడు" అని అంటూ ఆమె బలమైన సాక్ష్యమిస్తున్నారు.

ప్రపంచమంతా మనల్ని వదిలివేసినా యేసు ఎన్నడూ మనల్ని విడువడు అనడానికి శక్తివంతమైన సాక్ష్యంగా అనియా జీవితం మనకు కనబడుతుంది. సహోదరి ఆనియ, ఆమె పిల్లల కొరకు నిరంతరం ప్రార్థించగలరు.

# friends missionary prayer band

Whom shall I send? Who will go for us?

**ARE YOU WILLING TO INVEST YOUR YOUTHFUL DAYS FOR CHRIST?**

## Come & join the family of FMPB



# MISSIONARIES WANTED

**A time to explore God's call!**

### Eligibility Criteria:

- Have you completed higher secondary (+2) or are you a graduate?
- Are you a bachelor or spinster who has completed 18 years of age and are below 30 years?
- Are you a married person aged 35 years or below?




*If yes, you are eligible!* **The opportunity before you:**

- Pioneer missionary
- Church Planter
- Medical Missionary
- Bible Translator
- Missionary Teacher
- Media Missionary


**Friends Missionary Prayer Band (FMPB)**
*Human Resource Department (HRD)*
29, High School Road, Ambattur, Chennai - 53
Email: hrd@fmpb.org / www.fmpb.co.in
044 2657 0404 / 2657 4343



***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***